## 3. ఆలి ఇమ్రాన్ సూరా

**ఆయత్‌లు : 200** **అవతరణ : మదీనాలో**

*పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో*

(1) అలిఫ్ లామ్ మీమ్. (2) అల్లాహ్ – ఆయన తప్ప ఆరాధ్యుడు ఎవరూ లేరు. ఆయన సజీవుడు. ప్రతి వస్తువుకు ఆధారభూతుడు. (3) సత్యంతో కూడిన గ్రంథాన్ని ఆయనే మీపై అవతరింపజేశాడు. అది తనకు పూర్వం వచ్చిన గ్రంథాలను ధృవీకరిస్తోంది. ఇంకా అల్లాహ్ తౌరాత్, ఇంజీల్‌ను అవతరింపజేశాడు. (4) అంతకు పూర్వపు ప్రజల కోసం మరియు (వారి తర్వాత) గీటురాయి (దివ్య ఖుర్‌ఆన్)ని అవతరింపజేశాడు. నిస్సందేహంగా ఇక అల్లాహ్ ఆయతులను తిరస్కరించేవారికి కఠిన శిక్ష లభిస్తుంది. అల్లాహ్ గట్టి ప్రతీకారాన్ని తీసుకోనున్నాడు. (5) నిస్సందేహంగా అల్లాహ్ నుండి ఏ వస్తువూ గోప్యంగా లేదు. అది భూమిలో ఉన్నా లేక ఆకాశంలో ఉన్నా. (6) అతడే తాను కోరిన వారిని మీ మాతల గర్భాలలో మీ రూపాన్ని తయారు చేస్తాడు. ఆయన తప్ప ఆరాధ్యుడు ఎవరూ లేరు. ఆయన గొప్ప వివేకి. (7) ఆయనే మీపై గ్రంథాన్ని అవతరింపజేశాడు. అందులోని కొన్ని ఆయతులు ముహ్‌కమాత్ (స్పష్టమయినవి), ఇవే గ్రంథానికి అసలు మూలం. రెండోవి ముతషాబిహాత్ (అస్పష్టమయినవి) ఉన్నాయి. ఇక మనస్సులలో కీడు ఉన్నవారు కల్లోల వ్యాప్తికోసం ముతషాబిహాత్ వెంటపడతారు. వాటికి తమ కోరిక ప్రకారం అర్థాలు కల్పిస్తారు. వాస్తవానికి వాటి అసలు భావం అల్లాహ్ తప్ప ఎవ్వరూ ఎరుగరు. జ్ఞానంలో పరిపూర్ణులయిన వారు "మేము ఆ ముతషాబిహాత్‌లను విశ్వసిస్తున్నాము, అన్ని ఆయత్‌లూ మా ప్రభువు తరఫు నుండే ఉన్నాయి" అంటారు. వివేకవంతులే దేనినుండయినా గుణపాఠం గ్రహిస్తారు.

رُكُوعَاتُهَا 20 — 3 سُوْرَةُ آلِ عِمْرَانَ مَدَنِيَّةٌ — آيَاتُهَا 200

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

الٓمّٓ ﴿1﴾ اللّٰهُ لَاۤ اِلٰهَ اِلَّا هُوَ ۙ الۡحَیُّ الۡقَیُّوۡمُ ؕ﴿2﴾
نَزَّلَ عَلَیۡكَ الۡكِتٰبَ بِالۡحَقِّ مُصَدِّقًا لِّمَا بَیۡنَ
یَدَیۡهِ وَاَنۡزَلَ التَّوۡرٰىةَ وَالۡاِنۡجِیۡلَ ۙ﴿3﴾ مِنۡ قَبۡلُ
هُدًى لِّلنَّاسِ وَاَنۡزَلَ الۡفُرۡقَانَ ؕ اِنَّ الَّذِیۡنَ
كَفَرُوۡا بِاٰیٰتِ اللّٰهِ لَهُمۡ عَذَابٌ شَدِیۡدٌ ؕ وَاللّٰهُ
عَزِیۡزٌ ذُو انۡتِقَامٍ ﴿4﴾ اِنَّ اللّٰهَ لَا یَخۡفٰى عَلَیۡهِ شَیۡءٌ
فِی الۡاَرۡضِ وَلَا فِی السَّمَآءِ ﴿5﴾ هُوَ الَّذِیۡ
یُصَوِّرُكُمۡ فِی الۡاَرۡحَامِ كَیۡفَ یَشَآءُ ؕ لَاۤ اِلٰهَ اِلَّا
هُوَ الۡعَزِیۡزُ الۡحَكِیۡمُ ﴿6﴾ هُوَ الَّذِیۡۤ اَنۡزَلَ عَلَیۡكَ
الۡكِتٰبَ مِنۡهُ اٰیٰتٌ مُّحۡكَمٰتٌ هُنَّ اُمُّ الۡكِتٰبِ
وَاُخَرُ مُتَشٰبِهٰتٌ ؕ فَاَمَّا الَّذِیۡنَ فِیۡ قُلُوۡبِهِمۡ زَیۡغٌ
فَیَتَّبِعُوۡنَ مَا تَشَابَهَ مِنۡهُ ابۡتِغَآءَ الۡفِتۡنَةِ
وَابۡتِغَآءَ تَاۡوِیۡلِهٖ ۚ وَمَا یَعۡلَمُ تَاۡوِیۡلَهٗۤ اِلَّا اللّٰهُ ۘ
وَالرّٰسِخُوۡنَ فِی الۡعِلۡمِ یَقُوۡلُوۡنَ اٰمَنَّا بِهٖ ۙ كُلٌّ مِّنۡ
عِنۡدِ رَبِّنَا ۚ وَمَا یَذَّكَّرُ اِلَّاۤ اُولُوا الۡاَلۡبَابِ ﴿7﴾

رَبَّنَا لَا تُزِغْ قُلُوبَنَا بَعْدَ إِذْ هَدَيْتَنَا وَهَبْ لَنَا
مِن لَّدُنكَ رَحْمَةً ۚ إِنَّكَ أَنتَ الْوَهَّابُ ﴿8﴾
رَبَّنَا إِنَّكَ جَامِعُ النَّاسِ لِيَوْمٍ لَّا رَيْبَ فِيهِ ۚ
ع 1 9 9 إِنَّ اللَّهَ لَا يُخْلِفُ الْمِيعَادَ ﴿9﴾
إِنَّ الَّذِينَ كَفَرُوا لَن تُغْنِيَ عَنْهُمْ أَمْوَالُهُمْ وَلَا
أَوْلَادُهُم مِّنَ اللَّهِ شَيْئًا ۖ وَأُولَٰئِكَ هُمْ وَقُودُ
النَّارِ ﴿10﴾

(8) (వారు ప్రార్థిస్తారు) ఓ ప్రభూ! హితబోధ గ్రహించిన తరువాత మా హృదయాలకు వక్రగతి పట్టించకు. నీ తరఫు నుండి కారుణ్యం ప్రసాదించు. సమస్తాన్ని ప్రసాదించేవాడవు నీవే. (9) ఓ ప్రభూ! నిస్సందేహంగా నీవే ఒకరోజు అందర్నీ సమీకరించేవాడవు. అందులో ఏమీ అనుమానం లేదు. నిస్సందేహంగా అల్లాహ్ వాగ్దానభంగం చెయ్యడు. (10) నిస్సందేహంగా తిరస్కారులకు, అల్లాహ్‌కు వ్యతిరేకంగా వారి సంపదా ఉపయోగపడదు. వారి సంతానమూ ఉపయోగపడదు. నరకానికి ఇంధనం అయ్యేవారు వీరే.

ఆలి ఇమ్రాన్ 1 – 10 ఆయత్‌ల వివరణ :

అలిఫ్ లామ్ మీమ్. వీటిని హురూఫ్ ముఖత్తిఆత్ అంటారు. వీటికి భావాన్ని నిర్ణయించడం కష్టం. కేవలం వీటిని విశ్వసించడం అవసరం. ఇది మదనీ సూరా. ఈ ఆయతులన్నీ వివిధ సందర్భాలలో హిజ్రత్ తర్వాత అవతరించబడ్డాయి. సూరా ప్రథమ భాగం అంటే ఆయత్ 83 వరకు నజ్రాన్ నుండి వచ్చిన క్రైస్తవుల బృందం నేపథ్యంలో అవతరించబడింది. ఆ బృందం హిజ్రీ 9వ సంవత్సరంలో దైవప్రవక్త (స) సమక్షంలో హాజరయ్యింది. క్రైస్తవులు వచ్చి దైవప్రవక్త (స) తో క్రైస్తవుల విశ్వాసాలు మరియు ఇస్లాం గురించి చర్చలు జరిపారు. వాదోపవాదాలు చేశారు. వాటిని ఖండిస్తూ వారికి దావతె ముబాహల కూడ ఇవ్వబడింది.

ఇది అల్లాహ్ తరఫున అవతరింప చేయబడిందనడంలో సందేహం లేదు. గ్రంథం అంటే దివ్య ఖుర్ఆన్, దీని విశిష్ఠతను గురించి ఎన్నో హదీసులు ఉన్నాయి. ఇమామ్ అహ్మద్, బరీదా (రజి) నుండి ఒక హదీసు ఉల్లేఖించారు. అందులో ఇలా ఉంది : "సూరయె బఖరా, ఆలి ఇమ్రాన్ నేర్చుకోండి, ఈ రెండూ సుందరమైన మొక్కలు, అంతిమ దినాన ఇవి తమ పాఠకులపై మేఘాలవలె నీడ కల్పిస్తాయి."

దైవప్రవక్త (స) నుండి విన్నానని నవాస్ బిన్ సమ్ఆన్ (రజి) తెలియచేస్తున్నారు : "ప్రళయ దినంనాడు ఖుర్ఆన్‌ను, ఖుర్ఆన్ వారినీ తీసుకురావడం జరుగుతుంది. దాని ప్రకారం వారు అమలుచేస్తూ ఉండేవారు. సూరయె బఖరా, సూరయె ఆలి ఇమ్రాన్ వారి ముందు ఉంటాయి. తరువాత దైవప్రవక్త (స) ఆ రెండు సూరాల ఉదాహరణ పేర్కొన్నారు. రెండు మేఘాలు లేదా బారులు తీరిన రెండు పక్షుల సమూహాలు వాటిని పఠించే వారి తరఫున రక్షిస్తూ ఉంటాయి. (ముస్లిం – హ.నెం.1338)

ఇంతకు మునుపు వచ్చిన ప్రవక్తలపై అవతరింపబడిన గ్రంథాలను, ఈ గ్రంథం ధృవీకరిస్తుంది. అంటే వాటిలోని విషయాల సత్యతను, వాటిలో పేర్కొనబడిన భవిష్యవాణులను అంగీకరిస్తుంది. దీని అర్థం సుస్పష్టమే. ఈ ఖుర్ఆన్ కూడా ఇంతకు పూర్వం అనేక గ్రంథాలను అవతరింపజేసిన వాని చేతనే అవతరింప చేయబడింది. ఇదే గనక మరెవరి తరఫుననో లేదా మానవ ప్రయత్నం ఫలితంగా అవతరింపబడినదయితే వాటిల్లో సారూప్యతకు బదులు వైరుధ్యం ఉండేదే. ఆయా కాలాలలో తౌరాత్ మరియు ఇంజీల్ కూడా తప్పకుండా ప్రజలకు హితబోధ లభించే ఆధారాలే. వాటిని అవతరింప చేయడంలోని ఉద్దేశ్యమూ ఇదే. కనుక ఆ తర్వాత మరోసారి చెప్పబడింది,

كَدَاْبِ اٰلِ فِرْعَوْنَ ۙ وَالَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ؕ
كَذَّبُوْا بِاٰيٰتِنَا ۚ فَاَخَذَهُمُ اللّٰهُ بِذُنُوْبِهِمْ ؕ وَاللّٰهُ
شَدِيْدُ الْعِقَابِ ﴿11﴾
قُلْ لِّلَّذِيْنَ كَفَرُوْا سَتُغْلَبُوْنَ وَتُحْشَرُوْنَ اِلٰى
جَهَنَّمَ ؕ وَبِئْسَ الْمِهَادُ ﴿12﴾
قَدْ كَانَ لَكُمْ اٰيَةٌ فِىْ فِئَتَيْنِ الْتَقَتَا ؕ فِئَةٌ
تُقَاتِلُ فِىْ سَبِيْلِ اللّٰهِ وَاُخْرٰى كَافِرَةٌ يَّرَوْنَهُمْ
مِّثْلَيْهِمْ رَاْىَ الْعَيْنِ ؕ وَاللّٰهُ يُؤَيِّدُ بِنَصْرِهٖ مَنْ
يَّشَآءُ ؕ اِنَّ فِىْ ذٰلِكَ لَعِبْرَةً لِّاُولِى الْاَبْصَارِ ﴿13﴾

(11) వారి పరిణామం కూడ ఫిర్‌ఔన్, అతని అనుచరుల మాదిరిదే. ఇంకా వారికి పూర్వం గతించిన వారి వంటిదే. వారు మా ఆయత్‌లను ధిక్కరించారు. అల్లాహ్ వారిని వారి పాపాలకు బదులుగా పట్టుకున్నాడు. అల్లాహ్ శిక్ష విధించడంలో బహు కఠినుడు. (12) అతి త్వరలోనే మీరు ఓటమి పాలవుతారని, నరకం వైపునకు తోలబడతారని, అది బహుచెడ్డ నివాసం అని ఆ అవిశ్వాసులతో మీరు చెప్పేయండి. (13) నిస్సందేహంగా బదరు యుద్ధంలో తలపడ్డ వర్గాల వ్యవహారంలో మీకు గుణపాఠం ఉంది. వారిలో ఒక వర్గం అల్లాహ్ మార్గంలో పోరాడుతోంది. రెండవది అవిశ్వాసుల వర్గం. వారు ముక్తసరి దృక్కోణంలో ముసల్మానులు తమకన్నా రెండింతలు ఉండటం చూస్తున్నారు. కాని అల్లాహ్ తన కారుణ్యంతో తాను కోరిన వారిని బలపరుస్తాడు. ఈ సంఘటనలో కళ్ళున్న వారికి గొప్ప గుణపాఠం ఉంది.

ఇప్పుడు తౌరాత్ ఇంజీల్‌ల యుగం పూర్తి అయిపోయింది. ఇప్పుడు దివ్య ఖుర్‌ఆన్ అవతరించబడింది. ఇది గీటురాయి. ధర్మాధర్మాలను గుర్తించేది ఇదే. దాన్ని గుర్తించకుండా అల్లాహ్ దృష్టిలో ఎవరూ ముసల్మాన్ (విశ్వాసి) కాలేరు.

**మహ్‌కుమ్ మరియు ముతషాబిహాత్ :**

మహ్‌కుమ్ అంటే దాని అర్థం స్పష్టంగా ఉండి దాని రుజువు వ్యక్తం అవ్వాలి. ముతషాబ అంటే దాని అర్థం స్పష్టంగా ఉండదు. దాని రుజువు కనబడదు. ముహ్‌కమాత్ అంటే ఆదేశాలు, నిషేధాలు, ఆజ్ఞలు, సమస్యలు, గాథలు, వృత్తాంతాలు గల ఆయత్‌లు. వాటి భావం స్పష్టమయింది. అచంచలమయినది. వాటిని అర్థం చేసుకోవడంలో ఎవరికీ ఇబ్బంది ఎదురవ్వదు. అందుకు భిన్నంగా ముతషాబిహాత్ ఆయత్‌లు అంటే వాటిలో అల్లాహ్ ఉనికి, విధివ్రాత, అదృష్ట దురదృష్టాలు, సమస్యలు, స్వర్గం, నరకం, దూతలు వగైరా. వాటి వాస్తవికతను అర్థం చేసుకోవడానికి మానవుడికి గల బుద్ధీ జ్ఞానాల పరిధి చాలా తక్కువ. వాటిల్లో ఊహాగానాలకు ఆస్కారం ఉంది. లేదా కనీసం మానవుల్ని దారి తప్పించడం సాధ్యం కాగల ఇబ్‌హామ్ (సంశయాలు, సందిగ్ధాలు) ఉంటాయి. కనుక హృదయాలలో వక్రత గలవారు ముతషాబిహాత్‌ల వెంటబడి ఉంటారు. వాటి ద్వారా కల్లోలం వ్యాప్తి చేస్తారు. క్రైస్తవుల వలె, ఇదే పరిస్థితి బిద్‌అతీలదీ. షిర్క్ బిద్‌అత్‌ల ప్రచురణ కోసం ముతషాబిహాత్‌లను ఉపయోగించుకుంటారు.

దైవప్రవక్త (స) సెలవిచ్చారని హజ్రత్ ఆయిషా (రజి) తెలియచేస్తున్నారు : ముతషాబిహాత్ వెంటబడిన వారిని చూసినప్పుడు అల్లాహ్ దివ్య ఖుర్‌ఆన్‌లో ఇటువంటి వారి ప్రస్తావనే చేశాడని గ్రహించండి. కనుక వాటికి దూరంగా ఉండండి. (బుఖారీ – హ.నెం. 4183, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్).

| | |
|---|---|
| زُيِّنَ لِلنَّاسِ حُبُّ الشَّهَوٰتِ مِنَ النِّسَآءِ وَالْبَنِيْنَ وَالْقَنَاطِيْرِ الْمُقَنْطَرَةِ مِنَ الذَّهَبِ وَالْفِضَّةِ وَالْخَيْلِ الْمُسَوَّمَةِ وَالْاَنْعَامِ وَالْحَرْثِ ؕ ذٰلِكَ مَتَاعُ الْحَيٰوةِ الدُّنْيَا ۚ وَاللّٰهُ عِنْدَهٗ حُسْنُ الْمَاٰبِ ﴿14﴾ قُلْ اَؤُنَبِّئُكُمْ بِخَيْرٍ مِّنْ ذٰلِكُمْ ؕ لِلَّذِيْنَ اتَّقَوْا عِنْدَ رَبِّهِمْ جَنّٰتٌ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَا وَاَزْوَاجٌ مُّطَهَّرَةٌ وَّرِضْوَانٌ مِّنَ اللّٰهِ ؕ وَاللّٰهُ بَصِيْرٌۢ بِالْعِبَادِ ۚ ﴿15﴾ اَلَّذِيْنَ يَقُوْلُوْنَ رَبَّنَآ اِنَّنَآ اٰمَنَّا فَاغْفِرْ لَنَا ذُنُوْبَنَا وَقِنَا عَذَابَ النَّارِ ۚ ﴿16﴾ اَلصّٰبِرِيْنَ وَالصّٰدِقِيْنَ وَالْقٰنِتِيْنَ وَالْمُنْفِقِيْنَ وَالْمُسْتَغْفِرِيْنَ بِالْاَسْحَارِ ﴿17﴾ | (14) ఆకర్షణీయమయిన వస్తువుల పట్ల ఆపేక్ష, జనుల కోసం తీర్చిదిద్దబడింది. స్త్రీలు, కుమారులు, వెండీ బంగారాలు, ప్రోగు చేయబడిన ఖజానాలు, మేలు జాతి గుర్రాలు, పశువులు ఇంకా పంట పొలాల పట్ల ప్రేమ ఇవన్నీ ప్రాపంచిక జీవిత సామగ్రి మాత్రమే. ఉత్తమ ఠికానా అల్లాహ్ వద్దనే ఉంది. (15) ప్రాపంచిక సామగ్రి కంటే ఉత్తమ వస్తువులను మీకు తెలుపమంటారా? భయభక్తుల వైఖరి (తఖ్వా) అవలంబించిన వారికి వారి ప్రభువు వద్ద కాలువలు ప్రవహించే తోటలు ఉన్నాయి. వాటిల్లో వారు శాశ్వతంగా ఉంటారు. అక్కడ వారికి పరిశుద్ధులయిన భార్యలు లభిస్తారు. దైవ ప్రసన్నత కూడా. అల్లాహ్ తన దాసులను చూస్తూ ఉన్నాడు. (16) "ఓ ప్రభూ! మేము విశ్వసించాము, కనుక మా పాపాలను మన్నించు. నరక బాధ నుండి మమ్మల్ని కాపాడు" అని వారు చెప్పేవారు. (17) వీరు సహనం పాటించేవారు. సత్యం పలికేవారు, విధేయులు (దైవమార్గంలో) ఖర్చుచేసేవారు. ఇంకా రాత్రి చివరి ఘడియల్లో ఇస్తగ్ఫార్ (మన్నింపు దుఆ) చేసేవారు. |

11 నుండి 17 ఆయత్‌ల వివరణ :

మునుపటి వాక్యాలలో ఇలా చెప్పబడింది. విశ్వాసులయిన దాసులు అల్లాహ్‌ను తమ కార్య సాధకునిగా సహాయకునిగా చేసుకున్నారు. ఓ అల్లాహ్! మమ్మల్ని విశ్వాసంపై స్థిరంగా ఉంచు అని ప్రార్థించేవారు. ఈ ఆయత్‌లలో చెప్పబడుతున్న విషయం ఇలా ఉంది. తిరస్కారులు, బహు దైవారాధకులు అల్లాహ్‌ను వదలి తమ సంపదని, తమ సంతానాన్ని తమ సహాయకులు, కార్యసాధకులుగా చేసుకున్నారు. బదరు యుద్ధంలో జరిగినట్లుగా దైవశిక్ష నుండి వారి సిరిసంపదలు గానీ, వారి సంతానం గానీ కాపాడలేదని తిరస్కారులు, బహుదైవారాధకులు తెలుసుకున్నారు. బదరు యుద్ధంలో తిరస్కారుల వద్ద సంపదా ఉంది. యువకులయిన సంతానం కూడా. బదరు యుద్ధంలో తిరస్కారులకు అపజయం ఎదురయింది. వారు పరాభవం పాలయ్యారు. ముసల్మానుల వద్ద సంపదా తక్కువే. వారి సంఖ్యా తక్కువే. తిరస్కారులు వెయ్యిమంది, ముసల్మానులు 313 మంది ఉన్నారు. అయినాసరే, ముసల్మానులు దైవ సహాయం వల్ల విజయులు అయ్యారు.

ఆయత్ నెం. 12 వివరణ : హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) ఉల్లేఖనంలో ఉంది : దైవప్రవక్త (స) బదరు యుద్ధం నుండి తిరిగి వచ్చాక యూదులను బనూ ఖైనఖా బజారులో సమావేశపరచి ఇలా అన్నారు, "యూదులారా! ఖురైష్‌లకు అల్లాహ్ తరఫున తగిలిన దెబ్బలలాగే మీరు దెబ్బతినక ముందే ఇస్లాంను అంగీకరించండి." వారు

شَهِدَ اللّٰهُ اَنَّهٗ لَاۤ اِلٰهَ اِلَّا هُوَ ۙ وَالْمَلٰٓئِكَةُ وَاُولُوا
الْعِلْمِ قَآئِمًۢا بِالْقِسْطِ ؕ لَاۤ اِلٰهَ اِلَّا هُوَ الْعَزِيْزُ
الْحَكِيْمُ ؕ ﴿18﴾
اِنَّ الدِّيْنَ عِنْدَ اللّٰهِ الْاِسْلَامُ ۣ وَمَا اخْتَلَفَ
الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ اِلَّا مِنْۢ بَعْدِ مَا جَآءَهُمُ
الْعِلْمُ بَغْيًۢا بَيْنَهُمْ ؕ وَمَنْ يَّكْفُرْ بِاٰيٰتِ اللّٰهِ
فَاِنَّ اللّٰهَ سَرِيْعُ الْحِسَابِ ﴿19﴾
فَاِنْ حَآجُّوْكَ فَقُلْ اَسْلَمْتُ وَجْهِىَ لِلّٰهِ وَمَنِ
اتَّبَعَنِ ؕ وَقُلْ لِّلَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ وَالْاُمِّيّٖنَ
ءَاَسْلَمْتُمْ ؕ فَاِنْ اَسْلَمُوْا فَقَدِ اهْتَدَوْا ۚ وَاِنْ
تَوَلَّوْا فَاِنَّمَا عَلَيْكَ الْبَلٰغُ ؕ وَاللّٰهُ بَصِيْرٌۢ
بِالْعِبَادِ ﴿20﴾ ع 2 11 10
اِنَّ الَّذِيْنَ يَكْفُرُوْنَ بِاٰيٰتِ اللّٰهِ وَيَقْتُلُوْنَ
النَّبِيّٖنَ بِغَيْرِ حَقٍّ ۙ وَّيَقْتُلُوْنَ الَّذِيْنَ يَاْمُرُوْنَ
بِالْقِسْطِ مِنَ النَّاسِ ۙ فَبَشِّرْهُمْ بِعَذَابٍ
اَلِيْمٍ ﴿21﴾

(18) తాను తప్ప ఆరాధ్యుడు ఎవరూ లేరని అల్లాహ్‌యే సాక్ష్యమిచ్చాడు. ఆయన న్యాయంగా పాలిస్తున్నాడని దైవదూతలు జ్ఞానులు కూడా సాక్ష్యమిచ్చారు. ఆయన తప్ప ఆరాధ్యుడు ఎవరూ లేరు. ఆయన గొప్ప వివేకి. (19) అల్లాహ్ దృష్టిలో ధర్మం కేవలం ఇస్లాం మాత్రమే. గ్రంథం కలవారు జ్ఞానం (వహీ) వచ్చిన తరువాత విభేదించడానికి కారణం కేవలం వారి మంకుపట్టు, తలబిరుసుతనం మాత్రమే. అల్లాహ్ ఆయత్‌లను తిరస్కరించేవాని లెఖ్ఖ తేల్చడంలో అల్లాహ్‌కు ఆలస్యం పట్టదు. (20) ఇంకా వీరు మీతో జగడం చేస్తే మీరు చెప్పండి, "నేను అల్లాహ్ ఎదుట తలవంచుతున్నాను. నా అనుచరులూ తలవంచుతున్నారు. ఇంకా ఆ గ్రంథం కలవారిని, గ్రంథం లేని వారిని అడగండి, "మీరు అల్లాహ్‌కు విధేయులవుతారా?" అని. వారు గనక విధేయులయితే వారు హితబోధ (సన్మార్గం) పొందినట్లే. వారు (తిరస్కారులతో) ముఖం త్రిప్పుకుంటే కేవలం సందేశాన్ని అందించే బాధ్యత మాత్రమే మీపై ఉంది. అల్లాహ్ తన దాసుల్ని కనిపెట్టి చూస్తున్నాడు. (21) నిస్సందేహంగా అల్లాహ్ ఆయత్‌లను తిరస్కరిస్తున్న వారికి, ప్రవక్తలను అన్యాయంగా హత్య చేస్తున్నవారికి, ప్రజలలో న్యాయం చేయమని ఆజ్ఞాపించేవారిని కూడా బాధలు పెట్టేవారికీ, శిక్ష లభించనున్నదనే శుభవార్తను వినిపించండి.

పలికారు, "ఓ ముహమ్మద్! ఖురైష్‌లను దెబ్బతీశానన్న భ్రమలో పడకు, వారు అజ్ఞానులు, నాశనం అయినవారు. వారికి యుద్ధం చేయడం చేతకాదు. మాతో తలపడవలసి వచ్చినపుడు మీకు తెలిసివస్తుంది." ఆ సందర్భంగా ఈ ఆయత్ అవతరించింది. (అబూదావూద్).

అల్లాహ్ చెప్పినది అక్షరాలా నెరవేరింది. బనూ ఖైనఖా, బనూ నజీర్ తెగలను ఖైబర్ వైపు బహిష్కరించడం జరిగింది. ఖురైజా వారి వంతు వచ్చినపుడు వారిని వధించడం, యుద్ధ ఖైదీలుగా పట్టుకోవడమూ జరిగింది. (తైసీరుల్ ఖుర్ఆన్)

أُولَٰٓئِكَ الَّذِينَ حَبِطَتْ أَعْمَالُهُمْ فِي الدُّنْيَا
وَالْآخِرَةِ وَمَا لَهُم مِّن نَّاصِرِينَ ﴿22﴾
أَلَمْ تَرَ إِلَى الَّذِينَ أُوتُوا نَصِيبًا مِّنَ الْكِتَابِ
يُدْعَوْنَ إِلَىٰ كِتَابِ اللَّهِ لِيَحْكُمَ بَيْنَهُمْ ثُمَّ
يَتَوَلَّىٰ فَرِيقٌ مِّنْهُمْ وَهُم مُّعْرِضُونَ ﴿23﴾
ذَٰلِكَ بِأَنَّهُمْ قَالُوا لَن تَمَسَّنَا النَّارُ إِلَّا أَيَّامًا
مَّعْدُودَاتٍ ۖ وَغَرَّهُمْ فِي دِينِهِم مَّا كَانُوا
يَفْتَرُونَ ﴿24﴾
فَكَيْفَ إِذَا جَمَعْنَاهُمْ لِيَوْمٍ لَّا رَيْبَ فِيهِ
وَوُفِّيَتْ كُلُّ نَفْسٍ مَّا كَسَبَتْ وَهُمْ لَا
يُظْلَمُونَ ﴿25﴾
قُلِ اللَّهُمَّ مَالِكَ الْمُلْكِ تُؤْتِي الْمُلْكَ مَن تَشَاءُ
وَتَنزِعُ الْمُلْكَ مِمَّن تَشَاءُ وَتُعِزُّ مَن تَشَاءُ
وَتُذِلُّ مَن تَشَاءُ ۖ بِيَدِكَ الْخَيْرُ ۖ إِنَّكَ عَلَىٰ كُلِّ
شَيْءٍ قَدِيرٌ ﴿26﴾

(22) ఇటువంటి వారి కర్మలు ఇహపరాలలో
వ్యర్థమయిపోతాయి. వారికి సహాయకులు ఎవరూ
ఉండరు. (23) ఈ విషయం గమనించారా? గ్రంథం
(తౌరాత్) నుండి కొంత జ్ఞానం లభించిన వారినే
వీరి మధ్య తీర్పు చెయ్యమని దైవగ్రంథం వైపు
పిలువబడుతున్నప్పుడు వారిలోని ఒక వర్గం వారు
ముఖం త్రిప్పుకొని న్యాయం చెయ్యడానికి
అభ్యంతరం తెలుపుతారు. (24) అందుకు కారణం
"కొన్ని దినాలు తప్ప అగ్ని మమ్మల్ని ఏమాత్రం
తాకదు" అని వారు చెప్పడమే. తమ ధర్మంలో వారు
స్వయంగా కల్పించుకున్న విషయాలు వారిని
మోసంలో పడవేశాయి (25) మరి మేము వారిని
ఏమాత్రం సందేహం లేని ఆ రోజున సమావేశ
పరిచినప్పుడు వారి గతి ఏమిటి? ఎవరు ఎటువంటి
కర్మను చేస్తారో వారికి దాని పూర్తి ప్రతిఫలం
ఇవ్వబడుతుంది, వారిపై అన్యాయం జరగదు. (26)
మీరు చెప్పండి! ఓ అల్లాహ్! ఓ సృష్టి యజమానీ!
నీవు కోరిన వారికి పాలనాధికారం ఇస్తావు. నీవు
కోరిన వారి నుండి దాన్ని లాక్కుంటావు. నీవు కోరిన
వారికి గౌరవం ప్రసాదిస్తావు. నీవు కోరిన వారిని
పరాభవంపాలు చేస్తావు. సకల మేళ్లూ నీ చేతిలోనే
ఉన్నాయి. నిస్సందేహంగా నీవు ప్రతి దానిపై
అధికారం కలిగి ఉన్నావు.

18 – 25 వివరణ :

మునుపటి ఆయత్‌లలో విశ్వాసులు అల్లాహ్‌ను విశ్వసించే విషయం వివరించబడింది. ఈ ఆయత్‌లలో విశ్వాసానికి రుజువులు, తార్కాణాలు ఇవ్వబడుతున్నాయి. తౌహీద్‌కు గల పెద్ద రుజువు అల్లాహ్ స్వయంగా సాక్ష్యమిస్తున్నాడు. నిజమైన ఆరాధ్యుడు ఆయన ఒక్కడే అని, ఇంకా ఇస్లాం ధర్మమే సత్యధర్మమని, అల్లాహ్ దగ్గర పసందైన ధర్మం ఇస్లాం మాత్రమే అని. ఇంకా గ్రంథం కలవారి మార్గభ్రష్టత్వం, వారి విభేదాలు వివరించబడ్డాయి. పైగా విభేదాలకు అసలు కారణం ప్రయోజనాల పరిరక్షణ, వారి పెద్దరికాన్ని కాపాడుకోవటమే. కనుక ఈనాడు ముసల్మానులలో కూడ ఎన్నో విభేదాలు ఈ కారణాల చేతనే జనించాయి. అవి ఎప్పటి నుంచో ధార్మిక విభేదాలకు మూల కారణాలుగా ఉన్నాయి. అల్లాహ్ సన్మార్గం అవలంబించే సద్బుద్ధినివ్వుగాక! ఆమీన్.

(27) నీవు పగలును రాత్రిలోకి, రాత్రిని పగలులోనికి ప్రవేశపెడతావు. ఇంకా నిర్జీవాన్నుండి జీవం కలదానినీ, ప్రాణం కలదాని నుండి ప్రాణం లేనిదానినీ బయటకు తీస్తావు. నీవు కోరిన వారికి లెక్కలేనంత ఉపాధినిస్తావు. (28) విశ్వాసులు విశ్వాసం కలవారిని విడిచి అవిశ్వాసులను ఎంతమాత్రం మిత్రులుగా చేసుకోరాదు. ఇలా చేసేవారితో అల్లాహ్‌కు ఏమీ సంబంధం లేదు. మీకు ఆ అవిశ్వాసుల వలన ఏదయినా ప్రమాదం ఉంటే తప్ప. మరియు అల్లాహ్ తనకు మాత్రమే భయపడండి అని మిమ్మల్ని హెచ్చరిస్తున్నాడు. చివరకు ఆయన వైపునకే మరలవలసి ఉంది. (29) మీరు చెప్పండి : మీ హృదయాల్లో ఉన్నదంతా దాన్ని మీరు దాచిపెట్టినా బయటపెట్టినా అల్లాహ్ దాన్ని బాగా ఎరుగును. ఇంకా భూమి, ఆకాశాలలో ఉన్న దాన్నంతా కూడా ఎరుగును. అల్లాహ్ ప్రతిదానిపై అధికారం కలవాడు. (30) ఆ దినం రానున్నది, అప్పుడు ప్రతి వ్యక్తి తన సత్కర్మలను తన ముందు చూసుకుంటాడు. తన దుష్కర్మలను కూడా. తనకూ తన కర్మలకూ మధ్య సుదీర్ఘమయిన దూరం ఉంటే బాగుండునని కోరుకుంటాడు. అల్లాహ్ తన గురించి మిమ్మల్ని భయపెడుతున్నాడు. అల్లాహ్ దాసుల పట్ల జాలి గుణం గలవాడు.

(31) చెప్పండి, మీరు గనక అల్లాహ్‌ను ప్రేమిస్తున్నట్లయితే నన్ను అనుసరించండి. అల్లాహ్ మిమ్మల్ని ప్రేమిస్తాడు. మీ పాపాలను మన్నిస్తాడు. అల్లాహ్ అమితంగా క్షమించేవాడు, కృపాశీలుడు.

(32) చెప్పండి, అల్లాహ్‌కు ప్రవక్తకూ విధేయత చూపండి. వారు గనక ఈ ఆహ్వానాన్ని అంగీకరించకపోతే అల్లాహ్ ఇటువంటి అవిశ్వాసులను ఇష్టపడడు.

تُوْلِجُ الَّيْلَ فِي النَّهَارِ وَتُوْلِجُ النَّهَارَ فِي
الَّيْلِ ز وَتُخْرِجُ الْحَيَّ مِنَ الْمَيِّتِ وَتُخْرِجُ
الْمَيِّتَ مِنَ الْحَيِّ ز وَتَرْزُقُ مَنْ تَشَآءُ بِغَيْرِ
حِسَابٍ ﴿27﴾
لَا يَتَّخِذِ الْمُؤْمِنُوْنَ الْكٰفِرِيْنَ اَوْلِيَآءَ مِنْ دُوْنِ
الْمُؤْمِنِيْنَ ج وَمَنْ يَّفْعَلْ ذٰلِكَ فَلَيْسَ مِنَ اللّٰهِ
فِيْ شَيْءٍ اِلَّآ اَنْ تَتَّقُوْا مِنْهُمْ تُقٰىةً ط وَيُحَذِّرُكُمُ
اللّٰهُ نَفْسَهٗ ط وَاِلَى اللّٰهِ الْمَصِيْرُ ﴿28﴾
قُلْ اِنْ تُخْفُوْا مَا فِيْ صُدُوْرِكُمْ اَوْ تُبْدُوْهُ يَعْلَمْهُ
اللّٰهُ ط وَيَعْلَمُ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ط
وَاللّٰهُ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ﴿29﴾
يَوْمَ تَجِدُ كُلُّ نَفْسٍ مَّا عَمِلَتْ مِنْ خَيْرٍ مُّحْضَرًا صلے
وَّمَا عَمِلَتْ مِنْ سُوْٓءٍ ج تَوَدُّ لَوْ اَنَّ بَيْنَهَا وَبَيْنَهٗٓ
اَمَدًا بَعِيْدًا ط وَيُحَذِّرُكُمُ اللّٰهُ نَفْسَهٗ ط وَاللّٰهُ
رَءُوْفٌ بِالْعِبَادِ ع ﴿30﴾ ع 3 10 11
قُلْ اِنْ كُنْتُمْ تُحِبُّوْنَ اللّٰهَ فَاتَّبِعُوْنِيْ يُحْبِبْكُمُ
اللّٰهُ وَيَغْفِرْ لَكُمْ ذُنُوْبَكُمْ ط وَاللّٰهُ غَفُوْرٌ
رَّحِيْمٌ ﴿31﴾
قُلْ اَطِيْعُوا اللّٰهَ وَالرَّسُوْلَ ج فَاِنْ تَوَلَّوْا فَاِنَّ اللّٰهَ
لَا يُحِبُّ الْكٰفِرِيْنَ ﴿32﴾

اِنَّ اللّٰهَ اصْطَفٰٓى اٰدَمَ وَنُوْحًا وَّاٰلَ اِبْرٰهِيْمَ وَاٰلَ
عِمْرٰنَ عَلَى الْعٰلَمِيْنَ ۙ﴿33﴾
ذُرِّيَّةً ۢ بَعْضُهَا مِنْۢ بَعْضٍ ؕ وَاللّٰهُ سَمِيْعٌ
عَلِيْمٌ ۚ﴿34﴾
اِذْ قَالَتِ امْرَاَتُ عِمْرٰنَ رَبِّ اِنِّىْ نَذَرْتُ لَكَ مَا
فِىْ بَطْنِىْ مُحَرَّرًا فَتَقَبَّلْ مِنِّىْ ۚ اِنَّكَ اَنْتَ السَّمِيْعُ
الْعَلِيْمُ ﴿35﴾
فَلَمَّا وَضَعَتْهَا قَالَتْ رَبِّ اِنِّىْ وَضَعْتُهَاۤ اُنْثٰى ؕ
وَاللّٰهُ اَعْلَمُ بِمَا وَضَعَتْ ؕ وَلَيْسَ الذَّكَرُ
كَالْاُنْثٰى ۚ وَاِنِّىْ سَمَّيْتُهَا مَرْيَمَ وَاِنِّىْۤ اُعِيْذُهَا بِكَ
وَذُرِّيَّتَهَا مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ﴿36﴾
فَتَقَبَّلَهَا رَبُّهَا بِقَبُوْلٍ حَسَنٍ وَّاَنْۢبَتَهَا نَبَاتًا
حَسَنًا ۙ وَّكَفَّلَهَا زَكَرِيَّا ؕ كُلَّمَا دَخَلَ عَلَيْهَا
زَكَرِيَّا الْمِحْرَابَ ۙ وَجَدَ عِنْدَهَا رِزْقًا ۚ قَالَ
يٰمَرْيَمُ اَنّٰى لَكِ هٰذَا ؕ قَالَتْ هُوَ مِنْ عِنْدِ اللّٰهِ ؕ
اِنَّ اللّٰهَ يَرْزُقُ مَنْ يَّشَآءُ بِغَيْرِ حِسَابٍ ﴿37﴾

(33) అల్లాహ్ ఆదమ్ (అ)ను, నూహ్ (అ)ను, ఇబ్రాహీం (అ) సంతానాన్ని, ఇమ్రాన్ సంతానాన్ని ప్రపంచ ప్రజలందరి నుండి (దైవదౌత్యం కోసం) ఎన్నుకున్నాడు. (34) వారు ఒకే పరంపరకు చెందినవారు. అల్లాహ్ సమస్తమూ వినేవాడు. చూసేవాడూను. (35) ఇమ్రాన్ భార్య ప్రార్థించింది : “ఓ అల్లాహ్! నా గర్భంలో ఉన్న సంతానాన్ని నీ కోసం అంకితం చేస్తానని నేను మొక్కుకున్నాను. కనుక నా మొక్కుబడిని అంగీకరించు. నిస్సందేహంగా నీవు వినేవాడవు. ఎరిగేవాడవు. (36) తరువాత ఆడపిల్ల పుట్టినప్పుడు చెప్పసాగింది – “ప్రభూ! నాకు కుమార్తె పుట్టింది.” వాస్తవానికి ఆమె ఏమి కన్నదో అల్లాహ్ దానిని బాగా ఎరుగు. ఒకవేళ మగపిల్లవాడు పుట్టివుంటే, ఈ ఆడపిల్లలాగా ఉండేవాడు కాదు. ఈ పిల్లకు మర్యమ్ అని పేరు పెడుతున్నాను. దీన్నీ, దీని సంతానాన్ని దుష్ట షైతాను బారి నుండి నీ రక్షణలోకి ఇస్తున్నాను. (37) కనుక ఆమె ప్రభువు ఆమె మొక్కుబడిని సంతోషంతో స్వీకరించాడు. ఎంతో చక్కని రీతిలో ఆమెను పోషించాడు. హజ్రత్ జకరియ్యాను ఆమెకు సంరక్షకునిగా చేశాడు. జకరియ్యా మర్యమ్ గదిలో ప్రవేశించినప్పుడల్లా అక్కడ ఏదైనా ఆహార పదార్థాన్ని చూసేవారు. “మర్యమ్! ఇది నీకెక్కడి నుండి వచ్చింది” అని అడిగేవారు. “అల్లాహ్ వద్ద నుండి” అని ఆమె బదులిచ్చేది. నిస్సందేహంగా ఆయన తాను కోరిన వారికి అపారమయిన ఉపాధినిస్తాడు.

26 – 32 ఆయత్‌ల వివరణ :

మునుపటి ఆయత్‌లలో అల్లాహ్ తౌహీద్ రుజువులను వివరించాడు. ఇస్లాం ధర్మమే సత్యధర్మమని అన్నాడు. ఈ ఆయత్‌లలో ఇస్లాం మరియు ముసల్మానులు సత్యంపై ఉన్నారనీ, ఇప్పుడు అల్లాహ్ సమర్థింపు, సహాయం ఇస్లాం మరియు ముస్లింల వెంట ఉంది అని చెప్పబడుతుంది.

هُنَالِكَ دَعَا زَكَرِيَّا رَبَّهٗ ۚ قَالَ رَبِّ هَبْ لِيْ مِنْ
لَّدُنْكَ ذُرِّيَّةً طَيِّبَةً ۚ اِنَّكَ سَمِيْعُ الدُّعَآءِ ﴿38﴾
فَنَادَتْهُ الْمَلٰٓئِكَةُ وَهُوَ قَآئِمٌ يُّصَلِّيْ فِي
الْمِحْرَابِ ۙ اَنَّ اللّٰهَ يُبَشِّرُكَ بِيَحْيٰى مُصَدِّقًۢا
بِكَلِمَةٍ مِّنَ اللّٰهِ وَسَيِّدًا وَّحَصُوْرًا وَّنَبِيًّا مِّنَ
الصّٰلِحِيْنَ ﴿39﴾
قَالَ رَبِّ اَنّٰى يَكُوْنُ لِيْ غُلٰمٌ وَّقَدْ بَلَغَنِيَ الْكِبَرُ
وَامْرَاَتِيْ عَاقِرٌ ؕ قَالَ كَذٰلِكَ اللّٰهُ يَفْعَلُ مَا
يَشَآءُ ﴿40﴾
قَالَ رَبِّ اجْعَلْ لِّيْۤ اٰيَةً ؕ قَالَ اٰيَتُكَ اَلَّا تُكَلِّمَ
النَّاسَ ثَلٰثَةَ اَيَّامٍ اِلَّا رَمْزًا ؕ وَاذْكُرْ رَّبَّكَ
كَثِيْرًا وَّسَبِّحْ بِالْعَشِيِّ وَالْاِبْكَارِ ۧ ﴿41﴾ ع 4 11 12

(38) జకరియ్యా తన ప్రభువును ప్రార్థించాడు, "నా ప్రభూ! నీ తరఫు నుండి నాకు పవిత్ర శీలం కల సంతానాన్ని అనుగ్రహించు. నిస్సందేహంగా మొర ఆలకించేవాడవు నీవే. (39) జకరియ్యా మెహ్రాబ్ (గది)లో నిలబడి నమాజ్ చేస్తుండగా ఆయన్ని దైవదూతలు పిలిచారు, "అల్లాహ్ మీకు యహ్యా గురించిన శుభవార్తనిస్తున్నాడు. ఆయన అల్లాహ్ వాక్యాన్ని (ఈసా) ధృవీకరిస్తాడు. అతడు నాయకుడు కాగలడు. తన మనస్సును నిగ్రహించుకునేవాడు. సచ్ఛీలుడయిన ప్రవక్త అవుతాడు." (40) జకరియ్యా చెప్పసాగాడు, "నా ప్రభూ! నాకు కుమారుడు ఎలా పుడతాడు? నేనా వృద్ధుడ్ని అయిపోయాను. నా భార్య చూస్తే గొడ్రాలు." అల్లాహ్ పలికాడు : "అలాగే జరుగుతుంది." అల్లాహ్ తాను కోరిన దానిని చేస్తాడు. (41) జకరియ్యా అన్నాడు, "నా ప్రభూ! నాకేదయినా చిహ్నాన్ని నిర్ణయించు." అల్లాహ్ పలికాడు, "ఆ చిహ్నం ఇది, మీరు మూడు రోజుల వరకూ సైగలు చెయ్యడమే తప్ప మాట్లాడలేక పోతారు. మీ ప్రభువును బాగా ధ్యానించండి. ఉదయమూ సాయంత్రమూ ఆయన తస్బీహ్ (నామజపం) చేస్తూ ఉండండి."

33 – 41 వివరణ :

మునుపటి ఆయత్‌లలో అల్లాహ్‌ను ప్రేమిస్తున్నట్లు ప్రకటించుకునే వారు, హజ్రత్ ముహమ్మద్ (స) విధేయత, అనుసరణ తప్పనిసరిగా చేయాలని, దైవప్రవక్త (సల్లం) విధానాన్ని వీడి ఉన్నవారికి అల్లాహ్‌తో ప్రేమ, ఎటువంటి సంబంధమూ లేదని ప్రస్తావించబడింది. ఈ ఆయత్‌లలో ప్రవక్తల ప్రస్తావన ఉంది. ముందుగా హజ్రత్ ఆదమ్ (అ) ప్రస్తావన, తరువాత హజ్రత్ నూహ్ (అ), ఆ తర్వాత హజ్రత్ ఇబ్రాహీం (అ) సంతానం ప్రసక్తి వచ్చింది. ఇబ్రాహీం (అ) సంతానంలో అంతిమ దైవ ప్రవక్త (స) ప్రస్తావన కూడా ఉంది. ఆయన (స) హజ్రత్ ఇస్మాయీల్ (అ) సంతానంలోని వారు. హజ్రత్ ఇస్మాయీల్ (అ), హజ్రత్ ఇబ్రాహీం (అ) కుమారులు. తర్వాత అల్లాహ్ ఇమ్రాన్ సంతతి గురించి ప్రస్తావించాడు. అందులో హజ్రత్ ఈసా (అ) ప్రస్తావన ఉంది. హజ్రత్ ఇమ్రాన్ (అ), హజ్రత్ మర్యమ్ (అ) తండ్రి గారు. మరియు హజ్రత్ ఈసా (అ)కు తాతయ్య, తర్వాత మర్యమ్ జననం, యహ్యా (అ) జననం మరియు హజ్రత్ ఈసా (అ) జననం గురించిన ప్రస్తావన ఈ సూక్తులలో ఉంది. ఈ సంఘటలన్నీ ఒక అద్భుతం.

## హజ్రత్ మర్యమ్

హజ్రత్ మర్యమ్ (అ) హజ్రత్ ఈసా (అ) మాతృమూర్తి, బైబిల్ ఆంగ్ల అనువాదంలో మేరీ పేరుతో పిలువడం జరిగింది. ఉర్దూలో దివ్య ఖుర్ఆన్ ప్రభావం వల్ల మర్యమ్ అనే పదమే ఉపయోగించబడింది. ఆమె జననం, ఆరంభ పరిస్థితులు ప్రత్యేకించి హజ్రత్ ఈసా (అ) జననం గురించి సవివరమైన ప్రస్తావన సూరయె మర్యమ్‌లో వచ్చింది. ఆ సూరాకు ఈమె పేరే పెట్టబడింది.

హజ్రత్ మర్యమ్ తండ్రి ఇమ్రాన్‌కు సంతానం లేదు. ఆయన భార్య హన్న గొడ్రాలు. ఒకరోజు హన్న ఒక పక్షిని చూసింది. అది తన పిల్ల నోటికి ఆహారం అందిస్తోంది. ఆమె హృదయం కలుక్కుమంది. సంతానం కోసం తపించింది. అసంకల్పితంగా ప్రభువు సమక్షంలో ప్రార్థించడానికి చేతులు ఎత్తింది. అల్లాహ్ ఆమె ప్రార్థన ఆలకించాడు. కొద్ది కాలానికే గర్భం దాల్చింది. గర్భవతిగా ఉన్నప్పుడు మొక్కుకుంది. పుట్టబోయే పిల్లవాడ్ని బైతుల్ మఖ్దిస్ సేవకోసం అంకితం చేస్తానని. కాని అమ్మాయి పుట్టినప్పుడు, మర్యమ్ తల్లి ఆడపిల్ల పుట్టినందుకు విచారం వ్యక్తం చేసింది. కారణం, ఆ కాలంలో యూదులు బైతుల్ మఖ్దిస్ సేవ కోసం తమ మగ సంతానాన్నే అంకితం చేసేవారు. హన్న తన కుమార్తెకు మర్యమ్ అని పేరు పెట్టింది. దాని అర్థం ఆరాధన, సేవ చేసేది. హన్న తన మొక్కుబడి సంకల్పాన్ని మార్చుకోలేదు. అయితే మర్యమ్ హస్తసాముద్రికుల బాధ్యత నెరవేర్చజాలదు. కాబట్టి ఆమెను ఆరాధన కోసం అంకితం చేసింది. ఈ అమ్మాయి కోసం, తన రాబోయే సంతానం కోసం పరమ ప్రభువు వారిని శాపగ్రస్తుడైన షైతాన్ ఉపద్రవాల నుండి సురక్షితంగా ఉంచమని ప్రార్థించింది. అల్లాహ్ మర్యమ్ హృదయాంతరాళం నుండి వెలువడిన ఈ దుఆను కూడా అంగీకరించాడు. అందువల్ల దయాళువు అయిన ప్రభువు ఈ బాలికను ఆప్యాయంగా స్వీకరించాడు. ఆమెకు చక్కని సుగుణాలు ప్రసాదించాడు. హజ్రత్ జకరియ్యా (అ)ను ఆమెకు సంరక్షకునిగా నియమించాడు. మర్యమ్ తండ్రి పరమపదించారు. ఆమె అనాథ అయ్యారు. ఆమె పోషణ సమస్య ఎదురయ్యింది. ఆమె తల్లి ఆమెను తన పూర్తి జీవితం దైవారాధనలో గడపాలని ఆరాధనాలయానికి అప్పగించింది.

ఆమె బాలిక కాబట్టి దేవాలయానికి సంబంధించిన వివిధ సాముద్రికులలో ఎవరు ఆమెకు సంరక్షకుడు కావాలి అన్న సున్నిత సమస్య ఎదురయ్యింది. ప్రతివాడు ఆమెను తన సంరక్షణలోకి తీసుకోగోరుతున్నారు. మర్యమ్ పోషణ సమస్యపై అనేక తర్జన భర్జనలు జరిగాయి. చివరకు లాటరీ ద్వారా సమస్య పరిష్కరించబడాలని తీర్మానించడమైనది. హజ్రత్ జకరియ్యా (అ) మర్యమ్ సంరక్షణకు తాను ఎక్కువ హక్కుదారుడనని, ఆమె పిన్ని, తన భార్య అని తెలియజేశారు. కనుక తీర్పు లాటరీపై జరిగింది. ప్రతి వ్యక్తి తన కలాన్ని ప్రవహిస్తున్న నీటిలో వేయాలన్న షరతు విధించబడింది. ఎవరి కలం అయితే ప్రవహించే నీటిలో కొట్టుకుపోకుండా ఆగిపోతుందో అతడే సంరక్షకుడు కాగలడు.

ఈ విధంగా మర్యమ్ (అ) తన బాబాయి హజ్రత్ జకరియ్యా (అ) సంరక్షణలోకి వచ్చారు.

మర్యమ్ (అ) యుక్త వయస్కురాలు అయి బైతుల్ మఖ్దిస్‌లోని ఆరాధనాలయంలోని ఒక గదిలో యూదుని దగ్గర, మెహరాబ్‌లో ఉంటూ, రాత్రింబవళ్ళు ఆరాధనలో నిమగ్నమయి ఉండసాగారు. హజ్రత్ జకరియ్యా (అ) ఆమె యోగక్షేమాలు విచారించడానికి అక్కడకు వచ్చినప్పుడల్లా ఆమె దగ్గర ఏదో ఒక ఆహార పదార్థం ఉండటాన్ని చూసేవారు. "మర్యమ్ ఇది నీ కెక్కడిది?" అని ప్రశ్నించేవారు. "అల్లాహ్ వద్ద నుండి వచ్చింది" అని ఆమె జవాబు చెప్పేవారు. అల్లాహ్ తాను కోరిన వారికి లెక్కలేనంత ఉపాధినిస్తాడు. దివ్య ఖుర్ఆన్ హజ్రత్ మర్యమ్ (అ)ను అఫీఫా, శీలవతి, తన కాలంలోని ప్రపంచ మహిళలందరికీ నాయకురాలుగా పేర్కొంటూ ఉంది. ఆమె భక్తితత్పరత, ఆమె ఔన్నత్యం విషయంలో దైవదూతలు ఆమె వద్దకు వచ్చేవారని తెలుపబడింది. దివ్య ఖుర్ఆన్‌లో ఈ క్షణాలు కూడ

ప్రస్తావించబడ్డాయి. అవివాహిత అయిన మర్యమ్‌కు దైవదూతలు కుమారుడి శుభవార్తను వినిపించినప్పుడు ఆమె ఆశ్చర్యచకితురాలయింది. “దేవా! నాకు పిల్లవాడు ఎలా పుడతాడు? నన్ను ఏ మానవుడూ తాకనైనా తాకలేదే?” అని అన్నది. దైవం సెలవిచ్చాడు, “అలాగే జరుగుతుంది. అల్లాహ్ తాను కోరిన దానిని సృష్టిస్తాడు. ఆయన ఏదయినా పని జరగాలని నిర్ణయించినప్పుడు ‘అయిపో’ అంటాడు. అది అయిపోతుంది.”

హజ్రత్ మసీహ్ (అ) క్రీస్తు మహిమాన్వితంగా జన్మించిన ప్రస్తావన సవివరంగా సూరయె మర్యమ్‌లో ఉంది. (ఓ ప్రవక్తా! –స– ఈ గ్రంథంలో మర్యమ్ (అ) తన వారితో వేరుగా ఉండి తూర్పు వైపున ఏకాంతంగా ఉండిపోయింది. పరదా చాటున వారికి కనబడకుండా కూర్చుండిపోయింది. అటువంటి పరిస్థితిలో మేము ఒక ప్రత్యేక దూతను ఆమె వద్దకు పంపాము. అతడు ఆమె ఎదుట పూర్తిగా ఒక మానవుడిలా ప్రత్యక్షమయ్యాడు. మర్యమ్ (అ) ఒక్కసారిగా చెప్పింది, “నీవు గనక దైవభక్తిపరుడివి అయితే నీ నుండి దయామయుడయిన అల్లాహ్ శరణు కోరుతున్నాను.” అతడు పలికాడు, “నేను నీ ప్రభువు తరఫున వచ్చిన దూతను. నీకు ఒక పవిత్రవంతుడయిన బాలుడ్ని ఇవ్వడానికి పంపబడ్డాను.”

మర్యమ్ (అ) పలికింది, “నాకు పిల్లవాడు ఎలా పుడతాడు? ఏ మానవుడూ నన్ను తాకనైనా లేదే. నేను గుణహీనురాల్ని కూడ కానే!” దైవదూత అన్నాడు, “ఇలా చేయడం నాకు ఎంతో సులభం. ఈ బాలుడ్ని ప్రజల కోసం ఒక చిహ్నంగా చేయాలని మేము ఇలా చేస్తున్నాము. మా తరఫున ఒక కారుణ్యం. ఒక నిర్ణయించబడిన విషయం అని నీ ప్రభువు తెలియజేస్తున్నాడు. మర్యమ్ గర్భం దాల్చింది. ఆ స్థితిలో ఒక దూర ప్రాంతానికి వెళ్ళిపోయింది. తరువాత పురిటి నొప్పులు ఆమెను ఒక చెట్టుక్రిందకు చేర్చాయి. ఆమె విలపించసాగింది. ఇంతకంటే ముందే నేను మరణించివుంటే బాగుండేది. నా పేరు ప్రసక్తే ఏమీ లేకపోయేవి. దైవదూత చెట్టుక్రింద నుండి పలికాడు, “విచారించకు. నీ ప్రభువు నీ కోసం ఒక ఏరును పారించాడు. ఇంకా నీవు ఈ చెట్టు మానును కదిలించు. నీపై తాజా ఖర్జూర పళ్ళు పడతాయి. వాటిని తిను, త్రాగు నీ కళ్ళను చల్లబర్చుకో. ఇంకా ఎవరైనా కనబడితే నేను దైవం కోసం ఉపవాసం పాటిస్తానని మొక్కుకున్నాను. కాబట్టి ఇవాళ ఎవరితోనూ మాట్లాడను అని చెప్పు.” ఆమె పిల్లవాడ్ని తీసుకుని తన జాతి వారి వద్దకు వచ్చింది. ప్రజలు చెప్పాసాగారు, “మర్యమ్! నీవు పెద్ద పాపం చేశావు. ఓ హారూన్ సోదరీ! నీ తండ్రి చెడ్డమనిషి కాడు. నీ తల్లి దుర్నడతగల స్త్రీ కాదు.” మర్యమ్ పిల్లవాడి వైపు సైగ చేసింది, ప్రజలు అన్నారు, “ఉయ్యాలలోనున్న ఆ పిల్లవాడితో మేమేమి మాట్లాడాలి?” పిల్లవాడు చెప్పసాగాడు, “నేను అల్లాహ్ దాసుడను. ఆయన నాకు గ్రంథాన్ని వొసగాడు. నన్ను తన ప్రవక్తగా ఎన్నుకున్నాడు. నేను ఎక్కడవున్నా యావజ్జీవితం నమాజ్, జకాత్ పాటింపు గురించి ఆజ్ఞాపించాడు. నా తల్లి హక్కును చెల్లించే వానిగా చేశాడు, నన్ను కర్కశునిగానూ, దౌర్భాగ్యునిగానూ పుట్టించలేదు. నేను పుట్టినప్పుడు, నేను చనిపోయేటప్పుడు, నేను బ్రతికించబడి లేపబడినప్పుడు నాపై శాంతి ఉంది.”

ఈయన మర్యమ్ కుమారుడైన ఈసా (అ) ఆయన గురించిన నిజ విషయం ఇది. ఈ విషయంలో ప్రజలు అనుమానిస్తున్నారు.

సూరయె మర్యమ్ 12 – 34 వివరణ :

ఇక్కడ హజ్రత్ మర్యమ్ (అ) గురించి యూదులు, క్రైస్తవుల భావాలను గురించి ముక్తసరి పరిశీలన భావ్యంగా ఉంటుంది. సూరయె నిసాలో యూదుల ఘోరమయిన ప్రవర్తనను ప్రస్తావిస్తూ, దివ్య ఖుర్‌ఆన్ తెలుపుతోంది, “వారు ఇతర ఘోరమైన నేరాలకు పాల్పడటంతో పాటు హజ్రత్ మర్యమ్ (అ) పై అభాండాలను మోపిన నేరం కూడా చేశారు.”

| | |
|---|---|
| (42) మరియు (ఆ సమయాన్ని కూడ గుర్తు చేసుకోండి) దైవదూతలు మర్యమ్‌తో అన్నారు, "ఓ మర్యమ్! అల్లాహ్ నిన్ను ఎన్నుకున్నాడు. పవిత్రతను ప్రసాదించాడు. నిన్ను పూర్తి ప్రపంచ స్త్రీల నుండి ఎన్నుకున్నాడు. (43) ఓ మర్యమ్! నీ ప్రభువుకు విధేయురాలవై ఉండు. రుకూ చేసే వారితో రుకూ మరియు సజ్దాలు చెయ్యి. (44) ఈ అగోచర విషయాలను (ఓ ముహమ్మద్) మేము నీ వైపునకు వహీ ద్వారా తెలుపుతున్నాము. తమలో నుండి ఎవరు మర్యమ్‌కు సంరక్షకులు కావాలో తేల్చుకు నేందుకు తమ కలములను విసరినప్పుడు అక్కడ మీరు వారి వెంట ఉండి ఉండలేదు. వారు పరస్పరం జగడమాడుతున్నప్పుడూ మీరు వారి వెంట ఉండి ఉండలేదు. | وَاِذۡ قَالَتِ الۡمَلٰٓـئِكَةُ يٰمَرۡيَمُ اِنَّ اللّٰهَ اصۡطَفٰكِ وَطَهَّرَكِ وَاصۡطَفٰكِ عَلٰى نِسَآءِ الۡعٰلَمِيۡنَ ﴿42﴾ يٰمَرۡيَمُ اقۡنُتِىۡ لِرَبِّكِ وَاسۡجُدِىۡ وَارۡكَعِىۡ مَعَ الرّٰكِعِيۡنَ ﴿43﴾ ذٰلِكَ مِنۡ اَنۡۢبَآءِ الۡغَيۡبِ نُوۡحِيۡهِ اِلَيۡكَ‌ؕ وَمَا كُنۡتَ لَدَيۡهِمۡ اِذۡ يُلۡقُوۡنَ اَقۡلَامَهُمۡ اَيُّهُمۡ يَكۡفُلُ مَرۡيَمَ ۖ وَمَا كُنۡتَ لَدَيۡهِمۡ اِذۡ يَخۡتَصِمُوۡنَ ﴿44﴾ |

సూరయె మర్యమ్‌లో చెప్పబడినట్లు యూదులకు మొదట హజ్రత్ మర్యమ్ (అ)పై అనుమానం కలిగింది. కాని హజ్రత్ ఈసా (అ) మహిమాన్విత జననానికి రుజువు, ఆయన ఉయ్యాలలో నుండి మహిమాన్వితంగా సంభాషించినప్పుడు లభించింది. ఒక వివేక సంపన్నుడయిన మహావ్యక్తి విషయంలో యూదులకు ఎటువంటి అనుమానమూ మిగిలి ఉండలేదు. అందుచేత శీలవతి అయిన మర్యమ్ (అ) పై 30 సంవత్సరాల వరకూ అపనిందలూ వెయ్యలేదు. ఈసా (అ) ను అక్రమ సంతానం అని హేళనా చెయ్యలేదు. హజ్రత్ ఈసా (అ) వయస్సు 30 ఏళ్ళు అయినప్పుడు ఆయన ప్రవక్తగా తన సందేశం ఆరంభించారు. నైతిక సూత్రాలు పునాదిగా బోధనలు చేసినప్పుడు మసీహ్ రానున్నాడని ఎదురుచూసిన యూదులు, ఆయన నుండి సైనిక నాయకత్వం .... ఆశించినటువంటివారు, ఆయనకు వ్యతిరేకులయిపోయారు. వారు హజ్రత్ ఈసా (అ)ను అవహేళన చేయడమే కాకుండా శీలవతి అయిన ఆయన తల్లిపై అభాండాలు మోపారు. అప్పటి నుండి యూదుల సాహిత్యంలో హజ్రత్ మర్యమ్ (అ)కు మహిమాన్వితంగా (తండ్రి లేకుండా) పుట్టడాన్ని తిరస్కరించబడింది. ఇక క్రైస్తవులకు సంబంధించినంత వరకు, వారు హజ్రత్ మర్యమ్ (అ) ను అతిశయోక్తికరంగా గౌరవించేవారు. వారి ఆర్ట్, మ్యూజిక్ మరియు సాహిత్యంలో హజ్రత్ మర్యమ్ (అ)కు ఒక ప్రముఖ స్థానం ఉంది. క్రైస్తవులలో హజ్రత్ మర్యమ్ (అ) వ్యక్తిత్వం క్రమంగా పెరగడాన్ని వారు ఇచ్చిన బిరుదులను బట్టి అర్థం చేసుకోవచ్చు. అప్పుడప్పుడు ఆమెకు ఇవ్వబడుతున్న బిరుదులు అనగా కన్యామాత, రెండవ హవ్వా, దైవమాత, నిత్యకన్య వగైరా. ఈ సందర్భంగా ఒక ప్రత్యేక విషయం చెప్పుకోదగ్గది. స్వయంగా ఇంజీల్‌లో హజ్రత్ మర్యమ్ (అ) విషయంలో ఈ గౌరవం, వినయ విధేయతలు ఉద్దేశ్యంగా కనిపిస్తోంది. దివ్య ఖుర్ఆన్ యూదుల ధోరణిని, క్రైస్తవుల పోకడల్ని స్పష్టంగా ఖండిస్తోంది. యూదులు క్రైస్తవులు ఇద్దరు ఎక్కడ తప్పటడుగు వేశారో కూడా ఎత్తి చూపుతోంది. ఇంకా హజ్రత్ మర్యమ్ (అ) ను ఒక సద్గుణవతి, ఆరాధకురాలు, శీలవతి, మహిళా లోకనాయకురాలు, దైవదూతలతో సంభాషించే స్త్రీగా దైవ సమక్షంలో మొరపెట్టుకునే ఆధ్యాత్మిక వ్యక్తిగా పేర్కొన్నది.

https://teluguislam.net/quran/

إِذۡ قَالَتِ ٱلۡمَلَٰٓئِكَةُ يَٰمَرۡيَمُ إِنَّ ٱللَّهَ يُبَشِّرُكِ
بِكَلِمَةٖ مِّنۡهُ ٱسۡمُهُ ٱلۡمَسِيحُ عِيسَى ٱبۡنُ مَرۡيَمَ
وَجِيهٗا فِي ٱلدُّنۡيَا وَٱلۡأٓخِرَةِ وَمِنَ ٱلۡمُقَرَّبِينَ ﴿45﴾
وَيُكَلِّمُ ٱلنَّاسَ فِي ٱلۡمَهۡدِ وَكَهۡلٗا وَمِنَ
ٱلصَّٰلِحِينَ ﴿46﴾
قَالَتۡ رَبِّ أَنَّىٰ يَكُونُ لِي وَلَدٞ وَلَمۡ يَمۡسَسۡنِي
بَشَرٞۖ قَالَ كَذَٰلِكِ ٱللَّهُ يَخۡلُقُ مَا يَشَآءُۚ إِذَا
قَضَىٰٓ أَمۡرٗا فَإِنَّمَا يَقُولُ لَهُۥ كُن فَيَكُونُ ﴿47﴾
وَيُعَلِّمُهُ ٱلۡكِتَٰبَ وَٱلۡحِكۡمَةَ وَٱلتَّوۡرَىٰةَ
وَٱلۡإِنجِيلَ ﴿48﴾
وَرَسُولًا إِلَىٰ بَنِيٓ إِسۡرَٰٓءِيلَ أَنِّي قَدۡ جِئۡتُكُم
بِـَٔايَةٖ مِّن رَّبِّكُمۡ أَنِّيٓ أَخۡلُقُ لَكُم مِّنَ ٱلطِّينِ
كَهَيۡـَٔةِ ٱلطَّيۡرِ فَأَنفُخُ فِيهِ فَيَكُونُ طَيۡرَۢا بِإِذۡنِ
ٱللَّهِۖ وَأُبۡرِئُ ٱلۡأَكۡمَهَ وَٱلۡأَبۡرَصَ وَأُحۡيِ ٱلۡمَوۡتَىٰ
بِإِذۡنِ ٱللَّهِۖ وَأُنَبِّئُكُم بِمَا تَأۡكُلُونَ وَمَا
تَدَّخِرُونَ فِي بُيُوتِكُمۡۚ إِنَّ فِي ذَٰلِكَ لَأٓيَةٗ لَّكُمۡ
إِن كُنتُم مُّؤۡمِنِينَ ﴿49﴾

(45) దైవదూతలు మర్యమ్‌తో ఇలా అన్నప్పుడు, "మర్యమ్! నిస్సందేహంగా అల్లాహ్ నీకు కలిమా శుభవార్తనిస్తున్నాడు. అతడి పేరు మసీహ్ ఈసా బిన్ మర్యమ్ కాగలదు. అతను ఇహపర లోకాలలో అల్లాహ్ యొక్క సమీపదాసులలోని వాడు కాగలడు. (46) అతడు ప్రజలతో ఉయ్యాలలో నుండి సంభాషిస్తాడు. పెద్ద వయస్సుకు చేరిన తర్వాత కూడా సద్గుణవంతుడుగా ఉంటాడు." (47) మర్యమ్ చెప్పసాగింది, "నా ప్రభూ! నాకు సంతానం ఎలా కలుగుతుంది? నన్ను ఏ పురుషుడూ తాకనైనా లేదు కదా." అల్లాహ్ జవాబిచ్చాడు, "అలాగే అవుతుంది, అల్లాహ్ తాను కోరినదాన్ని పుట్టిస్తాడు. ఏదయినా పని జరగాలని నిర్ణయించినప్పుడు, 'అయిపో' అంటాడు. అది అయిపోతుంది. (48) ఇంకా అల్లాహ్ ఆయనకు గ్రంథం మరియు వివేచన మరియు తౌరాత్, ఇంజీల్‌ల శిక్షణనిస్తాడు. (49) ఇంకా ఆయన్ని బనీ ఇస్రాయీల్ వారి వైపు ప్రవక్తగా పంపిస్తాడు. (వారిని ఉద్దేశించి అతను ఇలా అంటాడు) : "నేను మీ ప్రభువు తరపు నుండి మీ దగ్గరకు నిదర్శనాన్ని తెచ్చాను. నేను మీ ఎదుట మట్టితో ఒక పక్షి ఆకారాన్ని తయారుచేస్తాను. తిరిగి దానిలో ఊదుతాను. అల్లాహ్ ఆజ్ఞతో అది నిజమయిన పక్షిగా మారిపోతుంది. ఇంకా అల్లాహ్ ఆజ్ఞతో పుట్టుగ్రుడ్డివాడినీ, కుష్ఠురోగిని బాగు చేస్తాను. ఆయన అనుజ్ఞతో చనిపోయిన వారిని తిరిగి బ్రతికిస్తాను. మీరు తినే దానినీ, మీరు ఇంటిలో నిల్వ చేసే దానినీ అంతా మీకు చూపించివేస్తాను. మీరు విశ్వసించేవారే అయితే మీ కోసం ఇందులో సూచన ఉంది.

42 - 51 వివరణ :

అల్లాహ్, హజ్రత్ యహ్యా జన్మ వృత్తాంతాన్ని ప్రస్తావించాడు. ఒక ముసలి తండ్రికి, ఒక గొడ్రాలు అయిన

https://teluguislam.net/quran/

وَمُصَدِّقًا لِّمَا بَيْنَ يَدَيَّ مِنَ التَّوْرٰىةِ وَلِاُحِلَّ
لَكُمْ بَعْضَ الَّذِيْ حُرِّمَ عَلَيْكُمْ وَجِئْتُكُمْ
بِاٰيَةٍ مِّنْ رَّبِّكُمْ ۣ فَاتَّقُوا اللّٰهَ وَاَطِيْعُوْنِ ﴿50﴾
اِنَّ اللّٰهَ رَبِّيْ وَرَبُّكُمْ فَاعْبُدُوْهُ ۭ ھٰذَا صِرَاطٌ
مُّسْتَقِيْمٌ ﴿51﴾

(50) నా కాలంలో ఉన్న తౌరాత్‌ను ధృవీకరిస్తున్నాను. ఇంకా మీపై హరామ్ చేయబడిన కొన్ని విషయాలను మీ కోసం హలాల్ చేస్తాను. మీ వద్దకు మీ ప్రభువు సూచనను తెచ్చాను. కాబట్టి అల్లాహ్‌కు భయపడండి. నన్ను అనుసరించండి. (51) అల్లాహ్ నాకూ, మీకూ ప్రభువు, కనుక ఆయన్నే ఆరాధించండి. ఇదే సన్మార్గం."

స్త్రీకి ఆయన జన్మించారు. మరల హజ్రత్ ఈసా (అ) గురించి ప్రస్తావించాడు. ఆయన తండ్రి లేకుండా, హజ్రత్ మర్యమ్‌కు జన్మించారు. ఈ ఆయత్‌లలో క్రైస్తవులు ఈసా (అ) ను దేవుని కుమారుడు అంటారని తెలిపాడు. వారి ఈ మాట తప్పు. హజ్రత్ ఈసా (అ), హజ్రత్ మర్యమ్ (అ) కుమారులు. దైవప్రవక్త. ఇంకా ఆయన మహిమల ప్రస్తావన ఇలా ఉంది, "ఆయన మట్టితో పక్షిని తయారుచేసి దానిలో ఊదితే అల్లాహ్ ఆజ్ఞతో అది పక్షిగా అయి ఎగిరిపోతుంది. పుట్టుగ్రుడ్డిని, కుష్ఠురోగినీ అల్లాహ్ ఆజ్ఞతో బాగుచేస్తారు. అల్లాహ్ ఆజ్ఞతో చనిపోయిన వారిని తిరిగి బ్రతికిస్తారు. కనుక ఈసా (అ) మానవుడే. ఆయన ఒక మనిషి సంతానం, ఆయన మర్యమ్ కుమారుడు.

హజ్రత్ ఈసా ఉదాహరణ హజ్రత్ ఆదమ్ లాంటిదే. హజ్రత్ ఈసా తండ్రి లేకుండా జన్మిస్తే హజ్రత్ ఆదమ్ (అ) తల్లీ, తండ్రీ లేకుండా జన్మించారు. కాని అందరూ హజ్రత్ ఆదమ్‌ను మానవుడు అంటే, అదేవిధంగా హజ్రత్ ఈసా తండ్రి లేకుండా జన్మించారు. ఆయన కూడా మానవుడే. ఆయన హజ్రత్ మర్యమ్ కుమారుడు గనుక ఆయన మనుష్య సంతానమే.

ఇప్పుడు వాస్తవానికి సూరయె ఆలి ఇమ్రాన్ మూలమూ కేంద్రబిందువు అయిన అంశం వస్తోంది. ఈ సూరా క్రైస్తవులను సంబోధిస్తోంది. వారికి హజ్రత్ ఈసా (అ) విషయంలో వాస్తవ విషయాన్ని వెల్లడించడం ఇందులోని ఉద్దేశ్యం.

**హజ్రత్ ఈసా (అ)**

ఈసా (అ) జనన కాలంలో ప్రపంచంలో ఎటు చూసినా జులుం, అజ్ఞానం తాండవిస్తోంది. స్వయంగా గ్రంథం కలవారు అంటే యూదులు ఎన్నో చెడుగులకు ఆలవాలం అయ్యారు. శతాబ్దాల మనో విజ్ఞానాలు, చిత్త చాపల్యానికి గురిఅయిన కారణంగా వారు విజ్ఞాన పరంగా తమ చుట్టు గిరిగీసుకున్నారు. హజ్రత్ ఈసా (అ) జన్మించిన కాలంలో ఈ క్రింది యూదు వర్గాలు ఉండేవి.

1. సదూఖీలు : మానవుడి పాప, పుణ్యకార్యాల ప్రతిఫలం ఈ ప్రపంచంలోనే లభిస్తుంది. పరలోకంలో కాదు అని వీరంటారు.

2. ఫరైసీలు : వీరు ప్రాపంచిక సుఖాలకు దూరంగా ఉండటమే మోక్షానికి సాధనం అంటారు. కాని సన్యాస జీవితంలో కూడ చెడు నడతలకు పాల్పడేవారు.

3. హస్త సాముద్రికులు : వీరు మత సంబంధ ఆరాధనలు చేయడంలో చిత్తశుద్ధిని దైవభక్తినీ అంతంచేసి దాని బదులుగా ప్రాపంచిక వ్యామోహాన్ని రివాజుగా చేసుకున్నారు.

4. అహ్‌బార్ లేక మతాచార్యులు : వీరు మతానికి గుత్తాధిపతులు అయ్యారు. వీరు తాము కోరిన దానిని

హలాల్ గాను తాము కోరిన దానిని హరామ్ గాను చేసుకునేవారు. అంతేకాక ధార్మికంగా, విద్యావిషయకంగా వెనుకబడినతనం కారణంగా హైకలె సులైమానీ (ఆరాధనాలయం) వారి వ్యాపార కేంద్రంగా మారిపోయింది. అలాగే మతం కూడా ఒక వ్యాపారం అయిపోయింది. పేదలను పట్టించుకునేవారు లేకపోయారు. హజ్రత్ ఈసా (అ) వచ్చి ఈ రుగ్మతలన్నింటికి వ్యతిరేకంగా పిలుపునిచ్చారు. జాతిలో మతం, ధర్మం గురించి ఆసక్తిని ఉత్సాహాన్ని రేకెత్తించారు. ఆయన ముక్తసరి కాలం వరకే ప్రచారం చేసినప్పటికీ (ఆయన ప్రవక్తగా ఉన్నది రెండున్నర లేక మూడు సంవత్సరాలే). ఈ ముక్తసరి కాలంలోనే ఆయనకు చిత్తశుద్ధిగల అనుచరులు లభించారు. ఆయన వాణి ఇంటింటికీ, గ్రామగ్రామానికి ప్రాకిపోయింది. ఆయన ప్రచారం కారణంగా అక్కడి, మత రాజకీయ నాయకులకు తమ ప్రాబల్యం ప్రమాదంలో పడిపోతుందన్న భయం పట్టుకుంది. ఈవిధంగా వారు ఈసా (అ) కు ప్రాణశత్రువులయ్యారు. ఆయన్ని ప్రపంచం నుండి పైకి తీసుకోవడం జరిగింది. కాని ఆయన నడిపిన స్వల్పకాల ఉద్యమ ప్రభావం చరిత్రలో శాశ్వత ముద్రవేసుకుంది. హజ్రత్ ఈసా (అ) బనీ ఇస్రాయీల్ ప్రవక్తల పరంపరలో చివరి ప్రవక్త. ఆయన తల్లి హజ్రత్ మర్యమ్ (అ), ఆయన తాత హజ్రత్ ఇమ్రాన్, ఆయన అమ్మమ్మ (హన్న బిన్తె ఫాఖూజ్)ల గురించి దివ్య ఖురాన్‌లో చక్కని పదజాలంతో ప్రస్తావించబడింది. హజ్రత్ మర్యమ్ (అ) తన తండ్రి ఇమ్రాన్‌కు ఏకైక పుత్రిక. హజ్రత్ ఈసా జననం అసాధారణ పద్ధతిలో జరిగింది. ఆదమ్ (అ) తల్లీ తండ్రీ ఇద్దరూ లేకుండా జన్మించారు. హజ్రత్ ఈసా (అ) తండ్రి లేకుండానే జన్మించారు. జన్మించిన తర్వాత నుండి ప్రవక్త పదవి లభించే వరకూ హజ్రత్ ఈసా (అ) ఎక్కడ నివసించారు అన్న విషయంలో భేదాభిప్రాయాలున్నాయి. ఖుర్‌ఆన్ హదీసులలో ఈ విషయం గురించి మౌనం వహించబడింది. ఇస్రాయీలీ ఉల్లేఖనాల ద్వారా ఇలా తెలుస్తోంది – హజ్రత్ మర్యమ్ (అ) అప్పటి రాజు హేరోదు (Heradiac) కు భయపడి ఈజిప్టులోని ఒక ప్రాంతానికి వెళ్ళిపోయారు. దాదాపు 12 ఏళ్ళ వయస్సుకు చేరేవరకూ అక్కడే ఉన్నారు. దివ్య ఖుర్‌ఆన్ సూరయె మోమిన్, ఆయత్ 5 ద్వారా ఆ బాల్య దశలోనే అల్లాహ్ హజ్రత్ ఈసా మరియు ఆయన తల్లికి చల్లని నీరు పరిశుభ్రమయిన గాలి లభించే నివాస యోగ్యమయిన ఒక ఎత్తయిన ప్రదేశంలో ప్రశాంతత లభింపజేశాడు అని తెలుస్తోంది. దానిని బట్టి కొందరు వ్యాఖ్యాతలు హజ్రత్ ఈసా (అ) జన్మస్థలం అంటే బైతుల్ మఖ్దిస్ సమీపంలోని గుబురైన చెట్లు గల ప్రాంతం అనీ, కొందరు వ్యాఖ్యాతలు డెమాస్కస్ సమీపంలోని ఒక ప్రాంతం అనీ, మరికొందరు ఈజిప్టు అని, మరికొందరు రోము అని భావించారు. ఇక్కడ హజ్రత్ ఈసా (అ) 12 ఏళ్ళు నివసించారు. ఆ తర్వాత బైతుల్ మఖ్దిస్ రాజు మరణించిన తర్వాత హజ్రత్ జకరియ్యా (అ), హజ్రత్ మర్యమ్ (అ)ను పిలిపించుకున్నారు. ఇక హజ్రత్ మర్యమ్ (అ) పిల్లవానితో బైతుల్ మఖ్దిస్‌కు తిరిగి వచ్చారు. తిరిగి వచ్చిన తర్వాత హజ్రత్ ఈసా బైతుల్ మఖ్దిస్‌కు సమీపంలో నాసిరా అనే చోట నివసించారు. ఆ కారణంచేత ఆయన్ను అనుసరించేవారు నసారా (నస్రానీ)లు అనబడుతున్నారు.

హజ్రత్ ఈసా (అ) వయస్సు 30 ఏళ్ళు అయిన తర్వాత ఆయనపై వహీ (దైవసందేశం) అవతరించడం ఆరంభమయ్యింది. ఇక అప్పటి నుండి ఆయన సందేశ ప్రచారాన్ని ఉధృతం చేశారు. ఆయన తన ప్రసంగాలలో మత పెద్దలను, ప్రత్యేకించి మతం పేరుతో వ్యాపారాన్ని నెలకొల్పుకున్నవారిని విమర్శించారు. ఆయన ప్రవక్తగా ప్రకటించుకున్న కొన్ని రోజుల తర్వాత ఒక పర్వతంపై నుండి ప్రసంగించారు. అది "పర్వత ప్రసంగం" అనబడుతోంది. ఆ ప్రసంగంలో ఆయన బోధనలన్నింటి సారాంశం ఉంది. తర్వాత ప్రజలు ఆయన బోధనలకు ప్రభావితులు అయ్యేకొద్దీ ప్రముఖులు అంటే మత పెద్దలు, హస్త సాముద్రికులు, పరిసీలు ఆయనకు వ్యతిరేకులు కాసాగారు.

కొన్ని దినాలలోనే హజ్రత్ ఈసాకు వ్యతిరేకంగా పెను తీవ్రత నానాటికీ ఉధృతం అయింది. ఆయన ఏ నగరానికి, ఏ పల్లెకు వెళ్ళినా అక్కడి నుండి తొలగింపబడే పరిస్థితి ఎదురయ్యింది. అందువల్ల అడవుల్లో నిర్జన ప్రదేశాల్లో చాలా కాలం గడిపారు. ఆ కాలంలోనే ఆయన తన దూతల్ని ప్రతినిధుల్ని ఏర్పాటు చేసుకుని వివిధ

గ్రామాలకూ, నగరాలకు ప్రచారం నిమిత్తం పంపారు. బైబిల్ ప్రకారం వారి సంఖ్య 12. వారు తర్వాతి కాలంలో 12 గురు హవారీలుగా ప్రసిద్ధులయ్యారు. రోజు రోజుకు వ్యతిరేకత పెరిగిపోవడాన్ని గమనించిన ఈసా (అ) అల్లాహ్ మార్గంలో నాకు తోడ్పడే వారెవరు? అని పిలుపునిచ్చారు. అప్పుడు హవారీలు ఏకైక దేవుని మార్గంలో మేము మీకు సహాయకులం అన్నారు. ఈ హవారీలు హజ్రత్ ఈసా (అ) వెంట ఉండేవారు. ఆయన బోధనలు వినేవారు. వాటిని ఇతరులకు వినిపించేవారు. వారిలో అధిక భాగం అట్టడుగు వర్గాలవారే, కాని ధార్మిక ఔన్నత్యం కారణంగా వారి స్థాయి ఉన్నతమయింది.

హజ్రత్ ఈసా (అ) కు వ్యతిరేకంగా ఆయన శత్రువులు తమ కార్యకలాపాలు తీవ్రతరం చేశారు. శత్రువులు రోమన్ గవర్నర్ అయిన పిలాతును హజ్రత్ ఈసా (అ)కు వ్యతిరేకంగా రెచ్చగొట్టారు. అతని సిపాయిలతో కలిసి హజ్రత్ ఈసా (అ)ను బంధించడానికి పథకం సిద్ధం చేశారు. ఇంజీల్ ప్రకారం హజ్రత్ ఈసా (అ) శిష్యుడయిన యహూదా అస్కరియోతికి 30 దినార్లు ముట్టజెప్పి గూఢచర్యానికి సన్నద్ధుడ్ని చేశారు. హజ్రత్ ఈసా (అ) మత సంబంధ పండుగ సందర్భంగా బైతుల్ మఖ్దిస్ వచ్చి ఉన్నారు. ఇక్కడ ఆయన పండుగ ఆఖరి భోజనం చేశారు. తర్వాత హజ్రత్ ఈసా తన పదకొండు మంది హవారీల నుండి వేరయి అల్లాహ్‌ను ప్రార్థించారు. హజ్రత్ ఈసా శిష్యులలో ఒకడైన యహూదా అస్కరియోతి నాయకత్వంలో శత్రువులు, ఆయన అక్కడికి చేరుకున్నప్పుడు ఆయన్ని చుట్టుముట్టారు. సరిగ్గా అప్పుడే హజ్రత్ ఈసాను అల్లాహ్ ఆకాశంలోకి ఎత్తుకున్నాడు. ఆయన్ని బంధించవచ్చిన వాడికి హజ్రత్ ఈసా రూపురేఖలు కల్పించాడు. అందువల్ల ప్రభుత్వ సేవకులే కాక హవారీలు కూడా అతడ్ని హజ్రత్ ఈసాగా భావించారు. అతడ్నే తీసుకుపోయి ఉరికంబం ఎక్కించారు. ఈ పనిలో వారికి గల ఆతృత వలన ఇతడు ఈసా అవునా కాదా అన్న విచారణ జరగలేదు. అయితే ఒక్క విషయం గట్టిగా చెప్పగలం. ఆ యహూదా అస్కరియోతి అనేవాడు హజ్రత్ ఈసా (అ) ను ఆకాశంలోకి ఎత్తుకున్న తర్వాత పత్తాలేకుండా పోయాడు. ఆ తర్వాత వాడు ఎక్కడా కనబడలేదు. ఇస్లామీ విశ్వాసం ప్రకారం హజ్రత్ ఈసా (అ) హత్య చేయబడనూ లేదు, సహజ మరణానికీ గురికాలేదు. శిలువపైకి ఎక్కించబడనూ లేదు. పైగా ఆయన ఆకాశంపైకి ఎత్తుకోబడ్డారు. అందుచేత ఆఖరి కాలంలో ఆయన్ని మరోసారి అవతరింప చేయడం జరుగుతుంది. సహీహ్ బుఖారీ గ్రంథంలోని ఒక హదీసులో నకలు చేయబడిన దాని ప్రకారం, దైవప్రవక్త (స) సెలవిచ్చారు : "ఎవరి అధీనంలోనైతే నా ప్రాణాలు ఉన్నాయో ఆయన సాక్షి! ఆ సమయం రానున్నది. అప్పుడు మర్యమ్ కుమారుడు ఈసా న్యాయశీలుడయిన బాదుషాగా అవతరింపచేయబడతారు. ఆయన శిలువను విరిచేస్తారు. పందిని వధిస్తారు. యుద్ధాన్ని రద్దు చేస్తారు. సిరిసంపదలు ఎంత అధికమయిపోతాయంటే దానం స్వీకరించేవారే ఉండరు." (సహీహ్ బుఖారీ – హ.నెం. 2070)

ముస్లిం గ్రంథంలో మరో హదీసును నవాస్ బిన్ సమ్ ఆన్ (రజి) నకలు చేశారు. అందులో వివరించబడింది. దైవప్రవక్త (స) అంతిమ దిన సమీప కాలానికి సంబంధించిన వార్తను వినిపిస్తూ సెలవిచ్చారు, "దజ్జాల్ బయటపడతాడు. వాడ్ని వధించడానికి అల్లాహ్ హజ్రత్ ఈసా (అ)ను అవతరింపజేస్తాడు. ఆయన డెమాస్కస్‌కు తూర్పున తెల్లని మీనారుపై అవతరిస్తారు. ఆయన శరీరంపై రెండు దుప్పట్లు ఉంటాయి." (సహీహ్ ముస్లిం – హ.నెం. 5228) ఈసా (అ) అవతరిస్తారన్న విశ్వాసం కలిగి ఉండటం ప్రతి ముస్లింకు తప్పనిసరి.

హజ్రత్ ఈసా గౌరవనీయులయిన ప్రవక్తలలోని వారు. ఆయనకు ఒక శాశ్వత ఆకాశ గ్రంథం లభించింది. హజ్రత్ ఈసా (అ)కు ఇంజీల్ (బైబిల్) ప్రసాదించబడింది. అది విజ్ఞానం, వివేచనల సారం. కాని క్రైస్తవులు తమ అలవాటు ప్రకారం బైబిల్‌లో ఎన్నో ప్రక్షిప్తాలు చేసి దాని రూపురేఖలనే మార్చివేశారు.

فَلَمَّآ اَحَسَّ عِيْسٰى مِنْهُمُ الْكُفْرَ قَالَ مَنْ
اَنْصَارِيْٓ اِلَى اللّٰهِ ؕ قَالَ الْحَوَارِيُّوْنَ نَحْنُ اَنْصَارُ
اللّٰهِ ۚ اٰمَنَّا بِاللّٰهِ ۚ وَاشْهَدْ بِاَنَّا مُسْلِمُوْنَ ﴿52﴾
رَبَّنَآ اٰمَنَّا بِمَآ اَنْزَلْتَ وَاتَّبَعْنَا الرَّسُوْلَ
فَاكْتُبْنَا مَعَ الشّٰهِدِيْنَ ﴿53﴾
وَمَكَرُوْا وَمَكَرَ اللّٰهُ ؕ وَاللّٰهُ خَيْرُ الْمٰكِرِيْنَ ﴿54﴾ ع 5 13 13
اِذْ قَالَ اللّٰهُ يٰعِيْسٰٓى اِنِّىْ مُتَوَفِّيْكَ وَرَافِعُكَ اِلَىَّ
وَمُطَهِّرُكَ مِنَ الَّذِيْنَ كَفَرُوْا وَجَاعِلُ الَّذِيْنَ
اتَّبَعُوْكَ فَوْقَ الَّذِيْنَ كَفَرُوْٓا اِلٰى يَوْمِ الْقِيٰمَةِ ۚ
ثُمَّ اِلَىَّ مَرْجِعُكُمْ فَاَحْكُمُ بَيْنَكُمْ فِيْمَا كُنْتُمْ
فِيْهِ تَخْتَلِفُوْنَ ﴿55﴾
فَاَمَّا الَّذِيْنَ كَفَرُوْا فَاُعَذِّبُهُمْ عَذَابًا شَدِيْدًا فِى
الدُّنْيَا وَالْاٰخِرَةِ ۡ وَمَا لَهُمْ مِّنْ نّٰصِرِيْنَ ﴿56﴾
وَاَمَّا الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ فَيُوَفِّيْهِمْ
اُجُوْرَهُمْ ؕ وَاللّٰهُ لَا يُحِبُّ الظّٰلِمِيْنَ ﴿57﴾
ذٰلِكَ نَتْلُوْهُ عَلَيْكَ مِنَ الْاٰيٰتِ وَالذِّكْرِ
الْحَكِيْمِ ﴿58﴾
اِنَّ مَثَلَ عِيْسٰى عِنْدَ اللّٰهِ كَمَثَلِ اٰدَمَ ؕ خَلَقَهٗ
مِنْ تُرَابٍ ثُمَّ قَالَ لَهٗ كُنْ فَيَكُوْنُ ﴿59﴾

(52) ఇక ఈసాకు వారి కుఫ్ర్ మరియు తిరస్కారం గురించి తెలిసిపోయినప్పుడు, “అల్లాహ్ ధర్మం కోసం నాకు సహాయం చేసే వారున్నారా?” అన్నాడు. హవారీ (అనుచరు)లు అన్నారు, “మేము అల్లాహ్‌కు సహాయకులం, మేము అల్లాహ్‌ను విశ్వసించాం. మేము ముస్లింలము. దీనికి మీరు సాక్షులుగా ఉండండి. (53) ఓ ప్రభూ! నీవు అవతరింపచేసిన దానిని మేము అంగీకరించాం. మేము నీ ప్రవక్తను అనుసరించాం. కనుక మా పేర్లు సాక్ష్యమిచ్చే వారిలో వ్రాసుకో.” (54) వారు రహస్య ఉపాయాలు పన్నసాగారు. అల్లాహ్ వారి ఉపాయాలను వారి పైనే త్రిప్పికొట్టాడు. అల్లాహ్ ఉత్తమ ఉపాయశాలి. (55) అల్లాహ్ అన్నాడు, ఓ ఈసా! నీ (ప్రాపంచిక) జీవితాన్ని పూర్తి చేసి నిన్ను నా వైపునకు ఎత్తుకుంటాను. ఆ అవిశ్వాసుల నుండి నిన్ను పవిత్రవంతం చేస్తాను. నిన్ను అనుసరించేవారిని, అవిశ్వాసులపై అంతిమదినం వరకూ ఉన్నతంగా ఉంచుతాను. చివరకు నీవు నా వద్దకు రావలసి ఉంది. నేను మీరు విభేదించుకుంటున్న విషయాలపై తీర్పు చేస్తాను. (56) తిరస్కార వైఖరి అవలంబించిన వారికి ఇహపరాలలో కఠిన శిక్ష విధిస్తాను. వారికి సహాయం చేసేవాడు ఎవడూ ఉండడు. (57) అయితే విశ్వసించి సదాచరణ చేసిన వారికి వాటి పూర్తి ప్రతిఫలాన్ని ఇవ్వడం జరుగుతుంది. అల్లాహ్ దుర్మార్గులను ఇష్టపడడు. (58) మేము మీకు చదివి వినిపిస్తున్న ఈ ఆయత్‌లు వివేకంతో నిండిన ప్రస్తావనలు.

(59) నిస్సందేహంగా ఈసా ఉదాహరణ ఆదం వంటిది. మేము అతడ్ని మట్టితో సృజించాము. ‘అయిపో’ అని ఆజ్ఞాపించాము. అతడు (ప్రాణం పోసుకున్న మనిషిగా) అయిపోయాడు.

اَلْحَقُّ مِنْ رَّبِّكَ فَلَا تَكُنْ مِّنَ الْمُمْتَرِيْنَ ﴿60﴾
فَمَنْ حَآجَّكَ فِيْهِ مِنْۢ بَعْدِ مَا جَآءَكَ مِنَ الْعِلْمِ
فَقُلْ تَعَالَوْا نَدْعُ اَبْنَآءَنَا وَاَبْنَآءَكُمْ وَنِسَآءَنَا
وَنِسَآءَكُمْ وَاَنْفُسَنَا وَاَنْفُسَكُمْ ۟ ثُمَّ نَبْتَهِلْ
فَنَجْعَلْ لَّعْنَتَ اللّٰهِ عَلَى الْكٰذِبِيْنَ ﴿61﴾
اِنَّ هٰذَا لَهُوَ الْقَصَصُ الْحَقُّ ۚ وَمَا مِنْ اِلٰهٍ اِلَّا
اللّٰهُ ؕ وَاِنَّ اللّٰهَ لَهُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ ﴿62﴾
فَاِنْ تَوَلَّوْا فَاِنَّ اللّٰهَ عَلِيْمٌۢ بِالْمُفْسِدِيْنَ ﴿63﴾ ع 6 9 14
قُلْ يٰۤاَهْلَ الْكِتٰبِ تَعَالَوْا اِلٰى كَلِمَةٍ سَوَآءٍۢ بَيْنَنَا
وَبَيْنَكُمْ اَلَّا نَعْبُدَ اِلَّا اللّٰهَ وَلَا نُشْرِكَ بِهٖ شَيْـًٔا
وَّلَا يَتَّخِذَ بَعْضُنَا بَعْضًا اَرْبَابًا مِّنْ دُوْنِ اللّٰهِ ؕ
فَاِنْ تَوَلَّوْا فَقُوْلُوا اشْهَدُوْا بِاَنَّا مُسْلِمُوْنَ ﴿64﴾
يٰۤاَهْلَ الْكِتٰبِ لِمَ تُحَآجُّوْنَ فِيْۤ اِبْرٰهِيْمَ وَمَآ
اُنْزِلَتِ التَّوْرٰىةُ وَالْاِنْجِيْلُ اِلَّا مِنْۢ بَعْدِهٖ ؕ اَفَلَا
تَعْقِلُوْنَ ﴿65﴾

(60) నీ ప్రభువు తరఫు నుండి సత్యం వచ్చేసింది. కనుక (ఓ ముహమ్మద్!) అనుమానించే వారిలో చేరిపోకు. (61) ఒక వహీ జ్ఞానం వచ్చేసిన తరువాత ఎవరయినా ఆ విషయంలో మీతో జగడమాడితే వారితో ఇలా చెప్పండి, "రండి, మేము – మీరు తమ తమ పిల్లల్ని, భార్యల్ని పిలుచుకొని, స్వయంగా కూడ హాజరయ్యి అబద్ధాలు చెప్పేవారిపై అల్లాహ్ శాపం పడుగాక! అని ప్రార్థిద్దాం. (62) ఇవి యదార్థ సంఘటనలు, వాస్తవం కూడా ఇదే. అల్లాహ్ తప్ప ఆరాధ్యుడు ఎవరూ లేరు. అల్లాహ్‌యే అగ్రగణ్యుడు మరియు వివేకి. (63) ఇక వారు గనక ముఖం త్రిప్పుకుని పోయినట్లయితే అల్లాహ్ అటువంటి కల్లోలపరులను బాగా ఎరుగును.

(64) (ఓ ప్రవక్తా!) మీరు వారితో చెప్పండి : "గ్రంథం కల ప్రజలారా! అల్లాహ్‌కు తప్ప ఇతరుల్ని ఆరాధించరాదనీ, ఎవరూ ఆయనకు సహవర్తులుగా ఎవరినీ చేయరాదనీ, ఎవ్వరూ ఆయన్ని వదలి ఇతరులను ప్రభువుగా చేసుకోరాదని మీకూ – మాకూ సమానంగా ఉన్న విషయం వైపునకు రండి." వారు గనక విముఖులు అయితే వారితో అనండి, "మేము ఆయనకు ఆజ్ఞాబద్ధులం అని సాక్షులుగా ఉండండి." (65) గ్రంథం కలవారలారా! ఇబ్రాహీం యూదుడా! క్రైస్తవుడా అని మీరు ఎందుకు తగవులాడుతున్నారు? వాస్తవానికి తౌరాత్ ఇంజీల్‌లు ఆయన తర్వాతే అవతరించబడ్డాయి. మీరు ఈ మాత్రం అర్థం చేసుకోరా?

వివరణ 52 – 63

మునుపటి ఆయత్‌లలో హజ్రత్ ఈసా, ఆయన మహిమల ప్రస్తావన ఉంది. ఇప్పుడు ఈ ఆయత్‌లలో యూదులలో అధికులు ఆ మహిమలను కళ్ళారా చూసి కూడా హజ్రత్ ఈసాను విశ్వసించలేదనీ, పైగా హజ్రత్

هٰٓاَنْتُمْ هٰٓؤُلَآءِ حَاجَجْتُمْ فِيْمَا لَكُمْ بِهٖ عِلْمٌ فَلِمَ تُحَآجُّوْنَ فِيْمَا لَيْسَ لَكُمْ بِهٖ عِلْمٌ ؕ وَاللّٰهُ يَعْلَمُ وَاَنْتُمْ لَا تَعْلَمُوْنَ ﴿66﴾

(66) మీకు కొద్దిగా తెలిసిన విషయాలపై జగడమాడే మీరు, అసలే మీకు తెలియని విషయాలపై జగడమాడతారెందుకని? వాటిని ఎరిగినవాడు అల్లాహ్‌యే. మీరు ఎరుగరు.

مَا كَانَ اِبْرٰهِيْمُ يَهُوْدِيًّا وَّلَا نَصْرَانِيًّا وَّلٰكِنْ كَانَ حَنِيْفًا مُّسْلِمًا ؕ وَمَا كَانَ مِنَ الْمُشْرِكِيْنَ ﴿67﴾

(67) హజ్రత్ ఇబ్రాహీం యూదుడూ కారు, క్రైస్తవుడూ కారు. పైగా అన్నింటినీ వదలి అల్లాహ్ ఆజ్ఞని పాటించే ముస్లిం. దేవునికి సాటి కల్పించేవారు (ముష్రిక్) కారు.

اِنَّ اَوْلَى النَّاسِ بِاِبْرٰهِيْمَ لَلَّذِيْنَ اتَّبَعُوْهُ وَهٰذَا النَّبِيُّ وَالَّذِيْنَ اٰمَنُوْا ؕ وَاللّٰهُ وَلِيُّ الْمُؤْمِنِيْنَ ﴿68﴾

(68) నిస్సందేహంగా ఇబ్రాహీంను అనుసరించేవారే ఆయనకు ఆప్తులు (ఇంకా ఆయన తరువాత) వీరు ప్రవక్తనూ, దైవాన్ని విశ్వసిస్తారు, అల్లాహ్ విశ్వాసులకు మిత్రుడు.

وَدَّتْ طَّآئِفَةٌ مِّنْ اَهْلِ الْكِتٰبِ لَوْ يُضِلُّوْنَكُمْ ؕ وَمَا يُضِلُّوْنَ اِلَّآ اَنْفُسَهُمْ وَمَا يَشْعُرُوْنَ ﴿69﴾

(69) గ్రంథం కలవారిలో కొందరు ప్రజలను దారి తప్పించాలని కోరుకుంటున్నారు. వాస్తవానికి వారు తమకు తామే దారి తప్పేలా చేసుకుంటున్నారు. వారికి ఈ విషయం అర్థం కావడం లేదు.

يٰٓاَهْلَ الْكِتٰبِ لِمَ تَكْفُرُوْنَ بِاٰيٰتِ اللّٰهِ وَاَنْتُمْ تَشْهَدُوْنَ ﴿70﴾

(70) గ్రంథం కలవారలారా! మీరు స్వయంగా సాక్ష్యం ఇస్తున్న అల్లాహ్ ఆయత్‌లను ఎందుకు తిరస్కరిస్తున్నారు?

يٰٓاَهْلَ الْكِتٰبِ لِمَ تَلْبِسُوْنَ الْحَقَّ بِالْبَاطِلِ وَتَكْتُمُوْنَ الْحَقَّ وَاَنْتُمْ تَعْلَمُوْنَ ﴿71﴾ ع 7/8/15

(71) గ్రంథం కలవారలారా! మీరు ధర్మాన్ని అధర్మాన్ని ఎందుకు కలగలుపుతున్నారు? తెలిసివుండీ సత్యమైన విషయాన్ని ఎందుకు దాచిపెడుతున్నారా?

وَقَالَتْ طَّآئِفَةٌ مِّنْ اَهْلِ الْكِتٰبِ اٰمِنُوْا بِالَّذِيْٓ اُنْزِلَ عَلَى الَّذِيْنَ اٰمَنُوْا وَجْهَ النَّهَارِ وَاكْفُرُوْٓا اٰخِرَهٗ لَعَلَّهُمْ يَرْجِعُوْنَ ۚۖ ﴿72﴾

(72) గ్రంథం కలవారిలో కొందరు అన్నారు, (పరస్పరం కుట్రపన్నారు) ఈ ముసల్మానులపై అవతరించిన దానిని ఉదయం మీరు విశ్వసించి, సాయంత్రం దాన్ని తిరస్కరించండి. బహుశా (ఈ ఉపాయం వల్ల) వారు తమ విశ్వాసాన్నుండి మరలిపోవచ్చు.

وَلَا تُؤْمِنُوْٓا اِلَّا لِمَنْ تَبِعَ دِيْنَكُمْ ۭ قُلْ اِنَّ
الْهُدٰى هُدَى اللّٰهِ ۙ اَنْ يُّؤْتٰٓى اَحَدٌ مِّثْلَ مَآ
اُوْتِيْتُمْ اَوْ يُحَاۗجُّوْكُمْ عِنْدَ رَبِّكُمْ ۭ قُلْ اِنَّ
الْفَضْلَ بِيَدِ اللّٰهِ ۚ يُؤْتِيْهِ مَنْ يَّشَاۗءُ ۭ وَاللّٰهُ
وَاسِعٌ عَلِيْمٌ ۚۙ ﴿73﴾
يَّخْتَصُّ بِرَحْمَتِهٖ مَنْ يَّشَاۗءُ ۭ وَاللّٰهُ ذُو الْفَضْلِ
الْعَظِيْمِ ﴿74﴾

(73) తమ మతం వారిని తప్ప ఇతరులు ఎవ్వరినీ అనుసరించవద్దు అని వారు పరస్పరం చెప్పుకుంటారు. సన్మార్గం అంటే అల్లాహ్ చూపినదే సన్మార్గం అని మీరు వారికి చెప్పండి. మీకు ఇచ్చిన దానినే ఇతరులకు ఇవ్వబడి ఉండవచ్చని లేక వారు మీ ప్రభువు సమక్షంలో మీకు వ్యతిరేకంగా వాదిస్తారని (మీరు ఎంతమాత్రం అనుకోకండి), అనుగ్రహం, గౌరవం అల్లాహ్ చేతిలో ఉన్నాయి, ఆయన తాను కోరిన వారికి వాటిని ప్రసాదిస్తాడు. ఆయన గొప్ప విశాల దృష్టి కలవాడు. అంతా తెలిసినవాడు.
(74) ఆయన తాను కోరిన వారిని తన కారుణ్యానికి ప్రత్యేకించుకుంటాడు. అల్లాహ్ గొప్ప అనుగ్రహం కలవాడు.

وَمِنْ اَھْلِ الْكِتٰبِ مَنْ اِنْ تَاْمَنْهُ بِقِنْطَارٍ يُّؤَدِّهٖٓ
اِلَيْكَ ۚ وَمِنْھُمْ مَّنْ اِنْ تَاْمَنْهُ بِدِيْنَارٍ لَّا يُؤَدِّهٖٓ
اِلَيْكَ اِلَّا مَا دُمْتَ عَلَيْهِ قَاۗىِٕمًا ۭ ذٰلِكَ بِاَنَّھُمْ
قَالُوْا لَيْسَ عَلَيْنَا فِي الْاُمِّيّٖنَ سَبِيْلٌ ۚ
وَيَقُوْلُوْنَ عَلَي اللّٰهِ الْكَذِبَ وَھُمْ يَعْلَمُوْنَ ﴿75﴾

(75) గ్రంథం కలవారిలో కొందరున్నారు. వారిపై మీరు నమ్మకం ఉంచి ఒక ఖజానా నిండుగా సొమ్మును అమానతుగా ఇచ్చినా వారు మీకు తిరిగి ఇచ్చేస్తారు. మరికొందరున్నారు – వారికి మీరు ఒక్క దీనారు ఇచ్చినా వారు తిరిగి ఇవ్వరు. వారి వెంటపడితే తప్ప. నిరక్షరాస్యుల (యూదులు కానివారి) విషయంలో మమ్మల్ని లెక్క అడగటం జరగదు అని వారంటారు. వీరు తెలిసివుండీ అల్లాహ్‌కు అసత్య విషయాలు ఆపాదిస్తున్నారు.

ఈసాను హత్య చేయడానికి రాగా ఆయనను అల్లాహ్ సజీవంగా పైకి ఎత్తుకున్నాడనీ, హజ్రత్ ఈసా ఆకాశంలో సజీవంగా ఉన్నారని, ప్రళయ దినానికి సమీపకాలంలో ప్రపంచానికి తిరిగి వస్తారని వివరించబడింది.

64 – 74 వివరణ :

మునుపటి ఆయత్‌లలో హజ్రత్ ఈసా దేవుని కుమారుడు అన్న క్రైస్తవుల విశ్వాసాన్ని ఖండించడం జరిగింది. ఇప్పుడు ఈ ఆయత్‌లలో యూదులను, క్రైస్తవులను తౌహీద్ (దేవుని ఏకత్వం) వైపునకు ఆహ్వానించబడుతోంది. గ్రంథం కలవారలారా! ఒక్క వచనాన్ని అంగీకరించండి – అల్లాహ్‌ను తప్ప ఇతరులను ఆరాధించకూడదు. అల్లాహ్‌ను తప్ప ఇతరులను ప్రభువుగా అంగీకరించరాదు. అల్లాహ్‌కు ఎవరినీ సాటి కల్పించరాదు. అందరూ కలిసి హజ్రత్ ఇబ్రాహీంను అనుసరించండి. హజ్రత్ ఇబ్రాహీం అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించేవారు. ఆయనతో పాటు ఎవరినీ సాటి కల్పించేవారు కాదు అన్న విషయంపై ఆహ్వానించబడుతోంది. హజ్రత్ ఇబ్రాహీం ముస్లింయే కాని యూదుడు,

بَلٰى مَنْ اَوْفٰى بِعَهْدِهٖ وَاتَّقٰى فَاِنَّ اللّٰهَ يُحِبُّ
الْمُتَّقِيْنَ ﴿76﴾

(76) వారు ఎందుకు ప్రశ్నించబడరు!? అల్లాహ్‌తో చేసిన ప్రమాణాన్ని పూర్తిచేసి, భయభక్తుల వైఖరిని అవలంబిస్తే అల్లాహ్ ఇటువంటి ముత్తఖీలనే ప్రేమిస్తాడు.

اِنَّ الَّذِيْنَ يَشْتَرُوْنَ بِعَهْدِ اللّٰهِ وَاَيْمَانِهِمْ ثَمَنًا
قَلِيْلًا اُولٰٓئِكَ لَا خَلَاقَ لَهُمْ فِى الْاٰخِرَةِ وَلَا
يُكَلِّمُهُمُ اللّٰهُ وَلَا يَنْظُرُ اِلَيْهِمْ يَوْمَ الْقِيٰمَةِ وَلَا
يُزَكِّيْهِمْ ۪ وَلَهُمْ عَذَابٌ اَلِيْمٌ ﴿77﴾

(77) కాని అల్లాహ్‌తో చేసిన వాగ్దానాన్ని, తమ ప్రమాణాల్ని కొద్ది మూల్యానికే అమ్ముకుంటే అటువంటి వారికి పరలోకంలో ఎటువంటి భాగమూ లేదు. ప్రళయదినాన అల్లాహ్ ఇటువంటి వారితో మాట్లాడటం గానీ, వారి వంక చూడటం కానీ చేయడు. వారిని పాపాల నుండి ప్రక్షాళన చేయడు. వారికి బాధాకరమైన శిక్ష లభిస్తుంది.

وَاِنَّ مِنْهُمْ لَفَرِيْقًا يَّلْوٗنَ اَلْسِنَتَهُمْ بِالْكِتٰبِ
لِتَحْسَبُوْهُ مِنَ الْكِتٰبِ وَمَا هُوَ مِنَ الْكِتٰبِ ۚ
وَيَقُوْلُوْنَ هُوَ مِنْ عِنْدِ اللّٰهِ وَمَا هُوَ مِنْ عِنْدِ
اللّٰهِ ۚ وَيَقُوْلُوْنَ عَلَى اللّٰهِ الْكَذِبَ وَهُمْ
يَعْلَمُوْنَ ﴿78﴾

(78) ఇంకా ఆ గ్రంథ ప్రజలలోని కొందరు తౌరాత్‌ను పఠించేటప్పుడు తమ నాలుకలను మెలి త్రిప్పి చదువుతారు. వారు చదువుతున్నది తౌరాత్‌లోని భాగమే అని నీవు అనుకుంటావు. కాని అది తౌరాత్‌లోని భాగం కానే కాదు. ఇది అల్లాహ్ తరఫు నుండి అవతరించినదే అని వారంటారు. వాస్తవానికి అది అల్లాహ్ తరఫు నుండి అవతరించినది కాదు. వీరు తెలిసివుండీ అసత్య విషయాలను అల్లాహ్‌కు ఆపాదిస్తున్నారు.

مَا كَانَ لِبَشَرٍ اَنْ يُّؤْتِيَهُ اللّٰهُ الْكِتٰبَ وَالْحُكْمَ
وَالنُّبُوَّةَ ثُمَّ يَقُوْلَ لِلنَّاسِ كُوْنُوْا عِبَادًا لِّيْ مِنْ
دُوْنِ اللّٰهِ وَلٰكِنْ كُوْنُوْا رَبّٰنِيّٖنَ بِمَا كُنْتُمْ
تُعَلِّمُوْنَ الْكِتٰبَ وَبِمَا كُنْتُمْ تَدْرُسُوْنَ ۙ ﴿79﴾

(79) అల్లాహ్ గ్రంథాన్ని, వివేకాన్ని, ప్రవక్త పదవిని ఇచ్చినప్పుడు అతడు అల్లాహ్‌ను వదలి నా దాసులు అవండి అనే హక్కు ఏ వ్యక్తికీ లేదు. పైగా “మీరు అల్లాహ్‌ను ఆరాధించేవారు అయిపోండి” అని అతడనాలి. ఎందుకంటే మీరు గ్రంథాన్ని నేర్పే వారసులు అవటం చేతనూ, గ్రంథాన్ని చదివే వారవటం చేతనూ (ప్రభువు వారవటమే ధర్మం).

క్రైస్తవుడూ కాదు. ఈనాడు హ॥జ్రత్ ఇబ్రాహీంకు నిజమైన అనుసరణ చేసేవారు హ॥జ్రత్ ముహమ్మద్ (స) మరియు ముస్లింలే.

వివరణ 75 – 80

మునుపటి ఆయత్‌లలో అల్లాహ్, యూదుల పాపాలను, దుర్నడతను వివరించాడు. ఇప్పుడు ఈ ఆయత్‌లలో

(80) ఆ ప్రవక్త మిమ్మల్ని దైవదూతలనో, దైవప్రవక్తలనో ప్రభువుగా చేసుకోమని చెప్పడు. మరి మీరు ముసల్మానులు అయిపోయిన తర్వాత మీకు తిరస్కారపు ఆజ్ఞ ఇవ్వగలడా? (ఇది అసంభవం).

(81) ఆ సమయాన్ని కూడా గుర్తు చేసుకోండి – నేను మీకు గ్రంథాన్ని వివేకాన్ని ప్రసాదించిన తర్వాత మీ వద్దకు ఎవరయినా ప్రవక్త మీ వద్దనున్న గ్రంథాన్ని ధృవీకరించేవాడు వచ్చినప్పుడు మీరు తప్పనిసరిగా విశ్వసించాలి, అతనికి సహాయపడాలి అని అల్లాహ్ ప్రవక్తలందరి నుండీ వాగ్దానం తీసుకున్నాడు. “మీరు అంగీకరిస్తున్నారా?” ఆ నా దాసుని బాధ్యత స్వీకరిస్తున్నారా? అని అడిగాడు. ప్రవక్తలందరూ పలికారు, ‘మేము అంగీకరిస్తున్నాం’ అని వారంతా అన్నారు. సాక్షులుగా ఉండండి. నేనూ మీకు సాక్షిగా ఉంటానని అల్లాహ్ అన్నాడు. (82) ఇక ఆ తర్వాత ఈ వాగ్దానం నుండి మరలిపోయిన వారే పాపాత్ములు. (83) వీరు అల్లాహ్ ధర్మం తప్ప మరో ధర్మాన్ని కోరుతున్నారా? వాస్తవానికి ఆకాశాలు, భూమిలో ఉన్నదంతా (చరాచర సృష్టి) ఆయనకే లోబడివుంది. అందరూ ఆయన వైపునకే మరలవలసి ఉంది.

(84) మీరు వారితో చెప్పండి : మేము అల్లాహ్‌ను, మాపై అవతరించబడిన దానిని విశ్వసిస్తున్నాము. ఇంకా హజ్రత్ ఇబ్రాహీం, ఇస్మాయీల్, ఇస్‌హాఖ్, యాఖూబ్ మరియు ఆయన సంతతిపై అవతరించ బడిన దానిని కూడ విశ్వసిస్తున్నాము. మరియు హజ్రత్ మూసా, ఈసా ఇంకా ఇతర ప్రవక్తలకు వారి ప్రభువు చేత ఇవ్వబడిన గ్రంథాలను కూడా విశ్వసిస్తున్నాము. మేము వారి మధ్య ఎలాంటి విచక్షణ పాటించము. మేము ఆయనకే విధేయులము.

وَلَا يَاْمُرَكُمْ اَنْ تَتَّخِذُوا الْمَلٰٓئِكَةَ وَالنَّبِيّٖنَ
اَرْبَابًا ؕ اَيَاْمُرُكُمْ بِالْكُفْرِ بَعْدَ اِذْ اَنْتُمْ
مُّسْلِمُوْنَ ﴿80﴾ ع 8 9 16
وَاِذْ اَخَذَ اللّٰهُ مِيْثَاقَ النَّبِيّٖنَ لَمَاۤ اٰتَيْتُكُمْ مِّنْ
كِتٰبٍ وَّحِكْمَةٍ ثُمَّ جَآءَكُمْ رَسُوْلٌ مُّصَدِّقٌ
لِّمَا مَعَكُمْ لَتُؤْمِنُنَّ بِهٖ وَلَتَنْصُرُنَّهٗ ؕ قَالَ
ءَاَقْرَرْتُمْ وَاَخَذْتُمْ عَلٰى ذٰلِكُمْ اِصْرِىْ ؕ قَالُوْۤا
اَقْرَرْنَا ؕ قَالَ فَاشْهَدُوْا وَاَنَا مَعَكُمْ مِّنَ
الشّٰهِدِيْنَ ﴿81﴾
فَمَنْ تَوَلّٰى بَعْدَ ذٰلِكَ فَاُولٰٓئِكَ هُمُ
الْفٰسِقُوْنَ ﴿82﴾
اَفَغَيْرَ دِيْنِ اللّٰهِ يَبْغُوْنَ وَلَهٗۤ اَسْلَمَ مَنْ فِى
السَّمٰوٰتِ وَالْاَرْضِ طَوْعًا وَّكَرْهًا وَّاِلَيْهِ
يُرْجَعُوْنَ ﴿83﴾
قُلْ اٰمَنَّا بِاللّٰهِ وَمَاۤ اُنْزِلَ عَلَيْنَا وَمَاۤ اُنْزِلَ عَلٰٓى
اِبْرٰهِيْمَ وَاِسْمٰعِيْلَ وَاِسْحٰقَ وَيَعْقُوْبَ
وَالْاَسْبَاطِ وَمَاۤ اُوْتِىَ مُوْسٰى وَعِيْسٰى
وَالنَّبِيُّوْنَ مِنْ رَّبِّهِمْ ۪ لَا نُفَرِّقُ بَيْنَ اَحَدٍ
مِّنْهُمْ ۫ وَنَحْنُ لَهٗ مُسْلِمُوْنَ ﴿84﴾

وَمَنۡ يَّبۡتَغِ غَيۡرَ الۡاِسۡلَامِ دِيۡنًا فَلَنۡ يُّقۡبَلَ
مِنۡهُ ۚ وَهُوَ فِى الۡاٰخِرَةِ مِنَ الۡخٰسِرِيۡنَ ﴿85﴾
كَيۡفَ يَهۡدِى اللّٰهُ قَوۡمًا كَفَرُوۡا بَعۡدَ اِيۡمَانِهِمۡ
وَشَهِدُوۡۤا اَنَّ الرَّسُوۡلَ حَقٌّ وَّجَآءَهُمُ الۡبَيِّنٰتُ ؕ
وَاللّٰهُ لَا يَهۡدِى الۡقَوۡمَ الظّٰلِمِيۡنَ ﴿86﴾
اُولٰۤـئِكَ جَزَآؤُهُمۡ اَنَّ عَلَيۡهِمۡ لَعۡنَةَ اللّٰهِ
وَالۡمَلٰۤـئِكَةِ وَالنَّاسِ اَجۡمَعِيۡنَ ۙ ﴿87﴾
خٰلِدِيۡنَ فِيۡهَا ۚ لَا يُخَفَّفُ عَنۡهُمُ الۡعَذَابُ وَلَا
هُمۡ يُنۡظَرُوۡنَ ۙ ﴿88﴾
اِلَّا الَّذِيۡنَ تَابُوۡا مِنۡۢ بَعۡدِ ذٰلِكَ وَاَصۡلَحُوۡا ۟ فَاِنَّ
اللّٰهَ غَفُوۡرٌ رَّحِيۡمٌ ﴿89﴾
اِنَّ الَّذِيۡنَ كَفَرُوۡا بَعۡدَ اِيۡمَانِهِمۡ ثُمَّ ازۡدَادُوۡا
كُفۡرًا لَّنۡ تُقۡبَلَ تَوۡبَتُهُمۡ ۚ وَاُولٰۤـئِكَ هُمُ
الضَّآلُّوۡنَ ﴿90﴾
اِنَّ الَّذِيۡنَ كَفَرُوۡا وَمَاتُوۡا وَهُمۡ كُفَّارٌ فَلَنۡ
يُّقۡبَلَ مِنۡ اَحَدِهِمۡ مِّلۡءُ الۡاَرۡضِ ذَهَبًا وَّلَوِ
افۡتَدٰى بِهٖ ؕ اُولٰۤـئِكَ لَهُمۡ عَذَابٌ اَلِيۡمٌ وَّمَا
لَهُمۡ مِّنۡ نّٰصِرِيۡنَ ﴿91﴾ ع 9 11 17

(85) ఎవరయినా ఇస్లాం తప్ప వేరే ధర్మాన్ని కోరితే దాన్ని ఎంత మాత్రమూ అంగీకరించడం జరుగదు. వారు పరలోకంలో నష్టపోతారు. (86) విశ్వసించిన తర్వాత తిరస్కార వైఖరిని అవలంబించిన వారికి సన్మార్గం ఎలా చూపబడుతుంది? వాస్తవానికి ఈ ప్రవక్త ధర్మంపై ఉన్నాడని వారు సాక్ష్యమిచ్చివున్నారు. ఇంకా వారి వద్ద స్పష్టమయిన నిదర్శనాలు వచ్చి ఉన్నాయి. అల్లాహ్ ఇటువంటి అన్యాయపరులకు సన్మార్గం చూపడు. (87) ఇటువంటి వారికి ప్రతిఫలం ఇదే. వారిపై అల్లాహ్ అభిశాపం. ఇంకా దైవదూతలు మరియు ఇతరులందరి శాపనార్థం. (88) ఇంకా వారు శాశ్వతంగా శిక్షకు లోనయి ఉంటారు. వారి ఈ శిక్షను తగ్గించడం గానీ, వారికి గడువు ఇవ్వడం గానీ జరుగదు. (89) అయితే ఆ తర్వాత పశ్చాత్తాపం చెందినవారు, తమను సంస్కరించుకున్నవారు, దాని నుండి తప్పించు కోగలరు. అల్లాహ్ అమితంగా క్షమించేవాడు మరియు కరుణించేవాడు. (90) కాని విశ్వసించిన తరువాత అవిశ్వాస వైఖరిని అవలంబించినవారు ఆ తిరస్కారంలో కొనసాగుతూ ఉంటే వారి పశ్చాత్తాపం ఎంతమాత్రం అంగీకరించబడదు. వాస్తవానికి ఇటువంటి వారు మార్గభ్రష్టులు. (91) నిస్సందేహంగా తిరస్కారులయినవారు, కుఫ్ర్ స్థితిలోనే మరణించిన వారు, భూమి పరిమాణంలో బంగారాన్ని ఇచ్చినప్పటికీ తమను తాము విడిపించుకోగోరినా వారి నుండి ఎంతమాత్రము స్వీకరించడం జరుగదు. ఇటువంటి వారికే బాధాకరమైన శిక్ష ఉంటుంది. వారిని ఆదుకునేవాడు ఎవడూ ఉండడు.

యూదుల దివాలాకోరుతనాన్ని, ధార్మిక ద్రోహాన్ని ప్రస్తావించడం జరిగింది. వారు దైవధర్మానికి ద్రోహం తలపెట్టి, దైవవాణిలో తమ మాటలను చేర్చి దాన్ని దైవవాణిగా పేర్కొన్నారు. వారు ప్రజల సొమ్మును అధర్మంగా కబళించేవారు.

ఆయత్ నెం.77 వివరణ :

హజ్రత్ అబ్దుల్లా బిన్ అబీ ఔఫీ (రజి) ఉల్లేఖించారు : "ఒక వ్యక్తి బజారులో తన సరకు ఉంచాడు. ఒక ముసల్మానును ఇరకాటంలో పెట్టేందుకు నాకు ఈ సరకులో ఇంతే లాభం వస్తుంది అని అసత్య ప్రమాణం చేయసాగాడు. (వాస్తవానికి అతడు చెప్పింది తప్పు). అప్పుడు ఈ ఆయత్ అవతరించబడింది." (బుకారీ)

81 – 91 వివరణ :

మునుపటి ఆయత్‌లలో యూదుల ద్రోహం గురించి ప్రస్తావించబడింది. వారు దైవధర్మంలో తమ మనోభావాలను జొప్పించారు. ముహమ్మద్ (స)కు సంబంధించిన తౌరాత్‌లోని శుభవార్తలను మార్చివేశారు. వాటిని వక్రీకరించారు.

ఇప్పుడు ఈ ఆయత్‌లలో అల్లాహ్ వారి ప్రవక్తలతో వారు గనక ముహమ్మద్ (స) తమ కాలంలో వస్తే ఆయన్ని విశ్వసిస్తామని ఆయనకు సహకరిస్తామని వాగ్దానం తీసుకున్నాడనే విషయం తెలియచేయబడుతోంది. యూదులు, నస్రానీలు తమ ప్రవక్తలకు నిజమైన అనుచరులు అయినట్లయితే హజ్రత్ ముహమ్మద్ (స) ను విశ్వసించి ఆయనకు సహకరించి ఉండేవారు. హజ్రత్ ముహమ్మద్ (స)ను విశ్వసించే బదులు వీరు ఆయన్ని తిరస్కరిస్తున్నారు. ఆయన్ని అంతం చేయ ప్రయత్నిస్తున్నారు.

అందరు ప్రవక్తలను విశ్వసించడం అనేది విశ్వాసపు షరతులలో ఒక షరతు. ఏ ఒక్క ప్రవక్తనైనా తిరస్కరించినవాడు అవిశ్వాసి (కాఫిర్) అయిపోతాడు. ముహమ్మద్ (స) ను విశ్వసించని కారణంగా యూదులు, క్రైస్తవులు అపమార్గంలో ఉన్నారు. అందరు ప్రవక్తలనూ విశ్వసించిన కారణంగా ముస్లింలు సన్మార్గంలో ఉన్నారు.

హజ్రత్ జకరియ్యా (అ) మర్యమ్‌కు బాబాయి మరియు సంరక్షకుడు కనుక ఆయన్ని గురించి ఇక్కడ ప్రస్తావించడం సముచితం.

**హజ్రత్ జకరియ్యా (అ)**

హజ్రత్ జకరియ్యా (అ) పూర్తి పేరు జకరియా అబూ యహ్యా. ఈయన హజ్రత్ మర్యమ్‌కు బాబాయి. హజ్రత్ ఈసాకు సమకాలికుడు. ఈయన సులైమాన్ బిన్ దావూద్ సంతానంలోని వారు. హైకలే సులైమానీ సేవకులు. సులైమాన్ ప్రార్థనాలయానికి సేవకుడు కావటం ఇస్రాయీలు ప్రజలలో గౌరవ ప్రదమయిన హోదాగా భావించబడేది. దివ్య ఖురాన్‌లో హజ్రత్ జకరియ్యా (అ) వృత్తాంతం రెండుచోట్ల వివరంగా వచ్చింది. సూరయె ఆలి ఇమ్రాన్ ఆయత్‌లు 34 నుండి 43 లో హజ్రత్ మర్యమ్ సంరక్షణ విషయంలో ఉంది. దైవం సెలవిచ్చిన దాని ప్రకారం హజ్రత్ మర్యమ్ తల్లి తన మొక్కును తీర్చుకునేందుకు దేవాలయానికి వచ్చింది. తన కుమార్తెను సేవ నిమిత్తం అంకితం చేయగోరింది. దేవాలయంలోని సేవకులలో ప్రతి ఒక్కడు మర్యమ్ సంరక్షణ తాము చేపట్టాలన్న కోరికతో ఉన్నారు.

హజ్రత్ జకరియ్యా ఆమెకు బాబాయి అయినందువల్ల తనకే ఆ హక్కు ఉందని వాదించారు. కాని తీర్పు లాటరీ ద్వారా జరిగింది. హజ్రత్ జకరియ్యా సంరక్షణ, పర్యవేక్షణలో ఆమె తర్ఫీదు ఆరంభమయింది. హజ్రత్ జకరియ్యా హజ్రత్ మర్యమ్ ఆరాధనలో గడిపే గదికి వచ్చినప్పుడల్లా ఆ సీజనులో లభించని పండ్లూ, ఫలాలను అక్కడ చూసి ఆశ్చర్యంతో అడిగేవారు. ఆమె ఇవన్నీ అల్లాహ్ వద్దనుండి వచ్చాయని తెలిపేవారు. హజ్రత్ జకరియ్యా తనకు పిల్లలు ఉంటే బాగుండేది అని తలచారు. వృద్ధాప్యంలో ఉన్నప్పటికీ ఆయనలో సంతానేచ్ఛ కలిగింది. ఆయన అక్కడే అల్లాహ్‌ను ప్రార్థించారు. ఆ శుభవార్తను (అంగీకరించబడిన శుభవార్త) మరియు నిదర్శనాలను గురించి ముందుగా తెలియజేయబడింది.

రెండవ చోట సూరయె మర్యమ్ ఆరంభంలో వచ్చింది. ఇక్కడ అల్లాహ్ తన దాసునికి జకరియ్యా సంతానం కోసం చేసిన దుఆను ప్రత్యేకంగా ప్రస్తావించడం జరిగింది. ఇక్కడ కూడ అల్లాహ్ ఆయనకు యహ్యా జన్మించనున్నాడనే శుభవార్త నిచ్చాడు. ఆయనకు ఆ భాగ్యం లభించే నిదర్శనాలను కూడ వివరించాడు. వృద్ధురాలు గొడ్రాలు అయిన ఆయన భార్యకు గర్భవతి కావడానికి నిదర్శనం చూపుతూ ఆమె మూడు రోజుల వరకూ ప్రజలతో మాట్లాడజాలదని సూచించాడు.

హజ్రత్ జకరియ్యా (అ) అమరగతి నొందిన విషయంలో ఇబ్నె కసీర్ ఇలా వివరించారు. ఈసా జన్మించిన తర్వాత తౌరాత్‌లో రద్దు చేయబడిన విషయాలలో అన్న కూతురిని వివాహం చేసుకోవటం కూడా ఒకటి. బనీ ఇస్రాయీల్‌కు చెందిన రాజు హిరదోస్ తన సోదరుని కుమార్తెను వివాహం చేసుకోవాలనుకున్నాడు. యహ్యా, హజ్రత్ మూసా ధర్మ శాస్త్రం బదులు హజ్రత్ ఈసా ధర్మశాస్త్రాన్ని విశ్వసించిన కారణంగా అందుకు అవరోధం అయ్యారు. అప్పుడు రాజాజ్ఞతో ఆయన్ని ఆరాధనాలయంలో వధించడం జరిగింది. ఈ సంఘటన వల్ల హజ్రత్ జకరియ్యా (అ) ఒక తోటకు చేరుకుని ఒక చెట్టు తొర్రలో ఆశ్రితులు అయ్యారు. రాజ సైనికులు ఆ చెట్టును హజ్రత్ జకరియ్యా సమేతంగా రంపంతో చీల్చివేశారు. యూదులు ఆయనకు మర్యంతో అక్రమ సంబంధం కూడ అంటగట్టారని ఉల్లేఖనాలలో వచ్చింది. ఈయనే ఆమె గదికి వచ్చిపోయేవాడన్నారు. ఇందుకు ఉగ్రులయిన యూదులు ఆయన్ని వెంటాడగా ఆయన పారిపోయి అడవికి చేరుకున్నారు. అక్కడ రంపంతో చీల్చబడిన సంఘటన చోటు చేసుకుంది. దైవప్రవక్త హజ్రత్ జకరియ్యా తన ఉపాధి కోసం వడ్రంగం పని చేసేవాడని ప్రామాణిక హదీసులలో ఉంది.

### హజ్రత్ యహ్యా అలైహిస్సలాం

హజ్రత్ జకరియ్యా కుమారుడు హజ్రత్ యహ్యా జననం అలెగ్జాండరు బాబిలోనియాపై దండెత్తిన 330 ఏళ్ళకు హజ్రత్ ఈసా జన్మించడానికి కేవలం ఆరు మాసాల ముందు జరిగింది. ఇబ్నె కసీర్ వివరంగా వ్రాశారు. అందరికన్నా ముందు హజ్రత్ యహ్యా ఈసా (క్రీస్తు) ప్రవక్త అని ధృవీకరించారు. బైబిల్‌లో హజ్రత్ యహ్యా పేరు "యోహన్నా" (Theaptist John) గా వ్రాయబడింది.

దివ్య ఖుర్ఆన్‌లోని సూరయె ఆలి ఇమ్రాన్ ఆయత్ 39, సూరయె మర్యమ్ ఆయత్ 2 – 12 మరియు సూరయె అంబియా ఆయత్ 9లో ఆయన ప్రస్తావన వచ్చింది. మర్యమ్ సూరాలో అల్లాహ్ హజ్రత్ జకరియ్యాకు ఒక కుమారుడు కలిగే శుభవార్త నిచ్చాడు. అతడి పేరు యహ్యా అని సూచించాడు. ఇస్రాయీల్ గ్రంథాలలో ఆయన పేరు "యోహన్నా ముఅమ్మదాన్"గా వ్రాయబడింది. ఈయన అధిక సమయాన్ని బైతుల్ మఖ్దిస్ ఆరాధనలో గడిపేవారు. ప్రజలను ధర్మం వైపు పిలిచేవారు. అప్పటి రాజైన హిరదోస్ భార్య, రాణి తన మాజీ భర్త కుమార్తెను రాజైన తన భర్తకు ఇచ్చి వివాహం జరపగోరింది. రాజుతో బనీ ఇస్రాయీల్ వారందరూ ఏకీభవించారు. హజ్రత్ యహ్యాను నికాహ్ చేయించడానికి పిలవడం జరిగింది. కాని విషయాలన్నీ తెలుసుకున్న తర్వాత ఆయన ఇటువంటి వివాహాన్ని ఈసా అలైహిస్సలాం షరీఅత్ అధర్మంగా పేర్కొంటుంది. కాబట్టి ఇలా చేయడం కుదరదు అన్నాడు. అందుచేత రాజు అతని అనుయాయులు ధర్మం చెప్పిన కారణంగా మండిపడ్డారు. రాజాజ్ఞతో ఆయన్ని తాళ్ళతో కట్టివేశారు. ఆయన ఆ నికాహ్ (వివాహం) ను ధర్మబద్ధం అని ప్రకటించమని ఆయన్ని అన్ని రకాలుగా హింసించారు. ఒక ఉల్లేఖనం ప్రకారం రాణి కూతురు, యహ్యా తలను ఖండించి తన వద్దకు తెస్తేనే అతడ్ని వివాహం చేసుకుంటాను, లేకుంటే లేదు అన్న షరతు పెట్టింది. అందువలన హజ్రత్ యహ్యా వధించబడ్డారు.

హజ్రత్ ఈసాను అల్లాహ్ ఆకాశంలోకి ఎత్తుకోవడానికి ఒక సంవత్సరం ముందు హజ్రత్ యహ్యా మరియు హజ్రత్ జకరియ్యా అమరగతి నొందారు.

لَنْ تَنَالُوا الْبِرَّ حَتّٰى تُنْفِقُوْا مِمَّا تُحِبُّوْنَ ۚ وَمَا
تُنْفِقُوْا مِنْ شَيْءٍ فَاِنَّ اللّٰهَ بِهٖ عَلِيْمٌ ﴿92﴾
كُلُّ الطَّعَامِ كَانَ حِلًّا لِّبَنِيْٓ اِسْرَآءِيْلَ اِلَّا مَا
حَرَّمَ اِسْرَآءِيْلُ عَلٰى نَفْسِهٖ مِنْ قَبْلِ اَنْ تُنَزَّلَ
التَّوْرٰىةُ ؕ قُلْ فَاْتُوْا بِالتَّوْرٰىةِ فَاتْلُوْهَآ اِنْ
كُنْتُمْ صٰدِقِيْنَ ﴿93﴾
فَمَنِ افْتَرٰى عَلَى اللّٰهِ الْكَذِبَ مِنْۢ بَعْدِ ذٰلِكَ
فَاُولٰٓئِكَ هُمُ الظّٰلِمُوْنَ ﴿94﴾
قُلْ صَدَقَ اللّٰهُ ۗ فَاتَّبِعُوْا مِلَّةَ اِبْرٰهِيْمَ
حَنِيْفًا ؕ وَمَا كَانَ مِنَ الْمُشْرِكِيْنَ ﴿95﴾
اِنَّ اَوَّلَ بَيْتٍ وُّضِعَ لِلنَّاسِ لَلَّذِيْ بِبَكَّةَ مُبٰرَكًا
وَّهُدًى لِّلْعٰلَمِيْنَ ۚ ﴿96﴾

(92) మీకు అత్యంత ప్రియమైన వస్తువును అల్లాహ్ మార్గంలో ఖర్చు చేయనంత వరకూ మీరు సత్కార్యాన్ని పొందలేరు. మీరు ఏమి ఖర్చుచేసినా అల్లాహ్ దానిని బాగుగా ఎరుగును. (93) బనీ ఇస్రాయీల్ వారికి తినే, త్రాగే వస్తువులన్నీ ధర్మసమ్మతములే (హలాల్). ఇస్రాయీల్ (అంటే హజ్రత్ యాఖూబ్ – అ) తౌరాత్ అవతరణకు పూర్వం తనపై హరామ్ చేసుకున్నవి తప్ప. మీరు వారితో అనండి, మీరు మీ వాదనలో సత్యవంతులే అయితే తౌరాత్‌ను తీసుకుని వచ్చి, ఆ పదజాలాన్ని చదవండి. (94) ఇక ఆ తర్వాత కూడ అల్లాహ్‌కు తప్పుడు విషయాలు ఆపాదిస్తే ఇటువంటి వారే దుష్టులు. (95) వారికి చెప్పండి : అల్లాహ్ సత్యాన్నిసెలవిచ్చాడు. కనుక మీరు అల్లాహ్‌కే అంకితం అయిపోయినవాడూ, ముష్రిక్ కానివాడు అయిన హజ్రత్ ఇబ్రాహీం (అ) విధానాన్ని అనుసరించాలి. (96) నిస్సందేహంగా ప్రజలకోసం మొట్టమొదటగా నిర్మింపబడిన గృహం మక్కాలో ఉన్నదే. శుభము కలిగినదీ. ప్రపంచ ప్రజలందరకూ మార్గదర్శకం అయినదీ. (97) ఇందులో స్పష్టమయిన నిదర్శనాలున్నాయి. ఉదాహరణకు మఖామె ఇబ్రాహీం. ఈ గృహంలో ప్రవేశించిన వాడు శాంతి భద్రతలు పొందిన వాడయ్యాడు. ఈ గృహం వరకు రాగల శక్తి గలవాడు ఇక్కడకు వచ్చి హజ్ చేయడం, ప్రజలపై అల్లాహ్‌కు గల హక్కు. ఎవరయినా తిరస్కరిస్తే, అల్లాహ్ ప్రపంచ ప్రజలందరి పట్ల నిరపేక్షాపరుడు.

فِيْهِ اٰيٰتٌۢ بَيِّنٰتٌ مَّقَامُ اِبْرٰهِيْمَ ۚ وَمَنْ دَخَلَهٗ
كَانَ اٰمِنًا ؕ وَلِلّٰهِ عَلَى النَّاسِ حِجُّ الْبَيْتِ مَنِ
اسْتَطَاعَ اِلَيْهِ سَبِيْلًا ؕ وَمَنْ كَفَرَ فَاِنَّ اللّٰهَ
غَنِيٌّ عَنِ الْعٰلَمِيْنَ ﴿97﴾

(98) మీరు ఆ గ్రంథం కలవారిని అడగండి, "మీరు అల్లాహ్ వాక్యాలను ఎందుకు తిరస్కరిస్తున్నారు? వాస్తవానికి మీరు చేస్తున్నదంతా అల్లాహ్ చూస్తున్నాడు.

قُلْ يٰٓاَهْلَ الْكِتٰبِ لِمَ تَكْفُرُوْنَ بِاٰيٰتِ اللّٰهِ ۖ
وَاللّٰهُ شَهِيْدٌ عَلٰى مَا تَعْمَلُوْنَ ﴿98﴾

| | |
|---|---|
| (99) చెప్పండి, "గ్రంథం కలవారలారా? మీరతన్ని దైవమార్గం నుండి ఎందుకు నిరోధిస్తున్నారు? విశ్వసించిన వానికోసం మార్గ విహీనతను కోరు తున్నారు. వాస్తవానికి మీరే అతడు సన్మార్గం పొందినవాడనటానికి సాక్షులు. మీరు చేస్తున్న చర్యలు అల్లాహ్‌కు తెలియనివి కావు. | قُلۡ يَٰٓأَهۡلَ ٱلۡكِتَٰبِ لِمَ تَصُدُّونَ عَن سَبِيلِ ٱللَّهِ مَنۡ ءَامَنَ تَبۡغُونَهَا عِوَجٗا وَأَنتُمۡ شُهَدَآءُۗ وَمَا ٱللَّهُ بِغَٰفِلٍ عَمَّا تَعۡمَلُونَ ﴿٩٩﴾ |

**వివరణ:**

మునుపటి ఆయత్‌లలో అల్లాహ్ సెలవిచ్చాడు. పరలోకంలో తిరస్కారుల కోసం కేవలం శిక్ష మాత్రమే ఉంది. నరకం వారి నివాసం. ఒక తిరస్కారి నరక బాధను తప్పించుకోవడానికి భూమండల పరిమాణంలో బంగారాన్ని ఇవ్వడానికి సిద్ధపడినా అది అంగీకరించబడదు. ఇక ఈ ఆయత్‌లలో విశ్వాసులు స్వర్గానికి అర్హులు అనీ, అయితే తమకు అత్యంత ప్రియమయిన వస్తువును అల్లాహ్ మార్గంలో వినియోగించడం, స్వర్గంలో ప్రవేశించడానికి షరతు అన్న విషయం వివరించబడుతోంది.

ఉదాహరణకు మనిషికి సిరిసంపదలు ఇష్టమయినవి. ఆస్తులు ఇష్టమయినవి. ధర్మోన్నతి కోసం, జాతికి అవసరం అయినప్పుడు వీటిని దైవ ప్రసన్నత కోసం ఖర్చు చేస్తే స్వర్గానికి అర్హులు కాగలుగుతారు. మన పరిస్థితి ఎలా ఉందంటే ధర్మం కోసం, జాతికోసం మామూలు స్వల్పధరగల వస్తువులను కూడ ఖర్చు చేయడానికి సిద్ధంగా లేము. మరి స్వర్గంలో ఎలా ప్రవేశించగలం?

ఆయత్ నెం. 92 : లన్‌తనాలుల్ బిర్ర – 'అల్ బిర్' అంటే పుణ్యం లేక మేలు అని అర్థం. ఇక్కడ 'అల్ బిర్' అంటే సదాచరణ లేక స్వర్గం (ఫత్‌హుల్ ఖదీర్).

హదీసులో తెలుపబడింది. ఈ ఆయత్ అవతరించినప్పుడు, మదీనాలోని ధనవంతుడు అయిన హజ్రత్ అబూ తల్హా అన్సారీ, దైవప్రవక్త (స), సమక్షంలో హాజరై విన్నవించుకున్నారు, "ప్రవక్తా! బీర్‌హా తోట నాకు అన్నింటికంటే ఇష్టమయినది. నేను దీనిని అల్లాహ్ అనుగ్రహం కోసం దానం చేస్తున్నాను." ఆయన (స) "ఇదయితే గొప్ప లాభకరమయిన సొమ్ము. నా అభిప్రాయంలో నీవు దానిని నీ బంధువులకు పంచిపెట్టు" అని సెలవిచ్చారు. అందుచేత ఆయన (స) సలహాపై, ఆయన తన సమీప బంధువులయిన పినతండ్రి కుమారులకు పంచిపెట్టారు. (సహీహ్ బుఖారీ, కితాబుత్తఫ్సీర్, సూరయె ఆలి ఇమ్రాన్ – హ.నెం.4189)

ఇదేవిధంగా అనేకమంది సహాబాలు తమకు అత్యంత ఇష్టమయిన వస్తువులను అల్లాహ్ మార్గంలో ఖర్చు చేశారు. (తఫ్సీర్ అహ్సనుల్ బయాన్, దివ్య ఖుర్‌ఆన్ 4వ కాండం)

హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమర్ (రజి) ఇలా అన్నారని హాఫిజ్ అబూబకర్ బజ్జార్ ఉటంకించారు : "నేను ఈ ఆయత్‌ను విన్నప్పుడు నా ఆస్తులపై దృష్టి సారించాను. నా దగ్గర ఉన్న అత్యంత విలువయిన వస్తువు ఒక రోమన్ బానిసరాలు. నేను ఆమెను అల్లాహ్ ప్రీతి కోసం విడుదల చేశాను."

ఆయత్ 95 : ఇది మరియు దీని తర్వాతి రెండు ఆయత్‌లు యూదుల అభ్యంతరం విషయంలో అవతరించబడ్డాయి. యూదులు దైవప్రవక్త (స)ను, "మీరు ఇబ్రాహీం ధర్మావలంబీకులమని వాదిస్తున్నారు. మీరు ఒంటె మాంసం కూడ భుజిస్తున్నారు. మరి ఇబ్రాహీం మతంలో ఒంటె మాంసం, దాని పాలు హరాం కదా!" అని

(100) విశ్వాసులారా! మీరు గనక గ్రంథం కలవారి ఒక వర్గం మాటలు వింటే వారు మిమ్మల్ని మీరు విశ్వసించిన తర్వాత అవిశ్వాసులుగా మార్చివేస్తారు.

(101) మీకు అల్లాహ్ ఆయత్‌లు చదివి విన్పించబడుతూ ఉండగా దైవప్రవక్త మీ మధ్య ఉండగా మీరు ఎలా తిరస్కరించగలరు? అల్లాహ్ ధర్మాన్ని దృఢంగా పట్టుకున్నవాడు తప్పక సన్మార్గం యొక్క హితబోధను పొందగలడు.

(102) విశ్వాసులారా! అల్లాహ్‌కు భయపడవలసిన హక్కు ఉన్నట్లుగా, భయపడండి. మీరు విశ్వసించిన స్థితిలో ఉన్నప్పుడు తప్ప మీకు మరణం ప్రాప్తం కాకూడదు సుమా!

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْٓا اِنْ تُطِيْعُوْا فَرِيْقًا مِّنَ
الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ يَرُدُّوْكُمْ بَعْدَ اِيْمَانِكُمْ
كٰفِرِيْنَ ﴿100﴾
وَكَيْفَ تَكْفُرُوْنَ وَاَنْتُمْ تُتْلٰى عَلَيْكُمْ اٰيٰتُ
اللّٰهِ وَفِيْكُمْ رَسُوْلُهٗ ؕ وَمَنْ يَّعْتَصِمْ بِاللّٰهِ فَقَدْ
هُدِيَ اِلٰى صِرَاطٍ مُّسْتَقِيْمٍ ۧ ﴿101﴾ 10 ع 10 1
يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا اتَّقُوا اللّٰهَ حَقَّ تُقٰتِهٖ وَلَا
تَمُوْتُنَّ اِلَّا وَاَنْتُمْ مُّسْلِمُوْنَ ﴿102﴾

సందేహపడ్డారు. అల్లాహ్ సెలవిచ్చాడు, "యూదుల వాదన తప్పు. హజ్రత్ ఇబ్రాహీం (అ) మతంలో ఇవి హరాం కావు." (అహ్సనుల్ బయాన్ 189వ పేజీ)

96 ఆయత్ : (ఇన్న అవ్వల బైతిన్ వ్వుజిఅ) ఇక్కడ యూదుల రెండవ అభ్యంతరానికి జవాబు ఇవ్వబడుతోంది. "బైతుల్ మఖ్దిస్ ప్రజలకు ఖిబ్లా. ఇది పవిత్ర భూభాగంలో ఉంది. కనుక ఇది కాబా గృహం కంటే శ్రేష్ఠమయింది. చాలామంది ప్రవక్తలు హిజ్రత్ చేసి ఇక్కడకు వస్తూ వచ్చారు. మరి ముహమ్మద్ (స) దీనిని వదలి కాబాను ఖిబ్లాగా ఎందుకు చేసుకున్నారు?" అని వారన్నారు. అల్లాహ్ వారి వాదనను ఖండించాడు. ప్రపంచంలో మొట్టమొదటి దైవగృహం కాబా. ఈ ప్రపంచం ఉనికిలో ఉన్నంత కాలం ఈ గృహం శుభకరమైనదిగానూ, ప్రజలకు సన్మార్గ సాధనంగానూ ఉంటుంది. ప్రపంచంలోని ప్రతి భూభాగం నుండి ప్రజలు ఇక్కడికి దర్శనం కోసం వస్తూ ఉండగలరు. ప్రపంచం ఉనికిలో ఉన్నంత కాలం, దీని వైపునకు తిరిగి నమాజు చేస్తారు. అల్లాహ్‌ను స్మరిస్తూ ఉంటారు.

సహీహ్ (ప్రామాణిక) హదీసు గ్రంథాలలో హజ్రత్ అబూజర్ (రజి) ఉల్లేఖనంలో ఇలా ఉంది : "నేను అడిగాను, 'దైవప్రవక్తా! భూమండలంపై మొట్టమొదట నిర్మించబడిన మస్జిదు ఏది?' అని. ఆయన (స) సెలవిచ్చారు, "మస్జిదె హరాం". నేను మళ్ళీ అడిగాను. దాని తర్వాత ఏది నిర్మించబడింది? అని. 'మస్జిదె అఖ్సా' అని ఆయన (స) సెలవిచ్చారు. ఈ రెండు నిర్మాణాల మధ్య ఎంత వ్యవధి గడిచింది? అని నేను అడిగాను. 'నలభై ఏళ్ళు' అని ఆయన (స) సెలవిచ్చారు. (సహీహ్ బుఖారీ – హ.నెం.3172) అల్లామా ఇబ్నె ఖయ్యిం (రహ్మాలై) వ్రాశారు : హజ్రత్ ఇబ్రాహీం కాబా గృహాన్ని నిర్మించారు. దాని తర్వాత నలభై ఏళ్ళకు యాఖూబ్ బిన్ ఇస్‌హాఖ్ (అ) మస్జిదె అఖ్సాను నిర్మించారు. (తయసిర్రుర్రహ్మాన్ లి బయానుల్ ఖుర్ఆన్ 195 నుండి 196 పేజీలు)

హజ్ (మక్కా యాత్ర) ఇస్లాం మౌలిక విధులలో ఒకటి. ఐదవ విధి. స్తోమత కలిగి ఉండి కూడ హజ్ చేయనివాడు యూదుడుగా లేక క్రైస్తవుడిగా మరణించినా అల్లాహ్ పట్టించుకోడు. (దావతుల్ ఖుర్ఆన్, మొదటి భాగం 215వ పేజి)

| | |
|---|---|
| (103) అల్లాహ్ త్రాటిని గట్టిగా పట్టుకోండి. వర్గాలుగా చీలిపోకండి. అల్లాహ్ మీపై చూపిన అనుగ్రహాన్ని గుర్తుచేసుకోండి. మీరు ఒకరికొకరు శత్రువులుగా ఉన్నప్పుడు అల్లాహ్ మీ హృదయాలలో ప్రేమ నింపాడు. కనుక మీరు ఆయన కృప వలన పరస్పరం సోదరులయ్యారు. ఇంకా మీరు అగ్నిగుండం అంచున ఉండగా అల్లాహ్ మిమ్మల్ని రక్షించాడు. మీరు సన్మార్గం పొందగలగాలని అల్లాహ్ ఈ వైఖరితో తన గుర్తులను వివరిస్తాడు. | وَاعْتَصِمُوْا بِحَبْلِ اللّٰهِ جَمِيْعًا وَّلَا تَفَرَّقُوْا ۠ وَاذْكُرُوْا نِعْمَتَ اللّٰهِ عَلَيْكُمْ اِذْ كُنْتُمْ اَعْدَآءً فَاَلَّفَ بَيْنَ قُلُوْبِكُمْ فَاَصْبَحْتُمْ بِنِعْمَتِهٖٓ اِخْوَانًا ۚ وَكُنْتُمْ عَلٰى شَفَا حُفْرَةٍ مِّنَ النَّارِ فَاَنْقَذَكُمْ مِّنْهَا ؕ كَذٰلِكَ يُبَيِّنُ اللّٰهُ لَكُمْ اٰيٰتِهٖ لَعَلَّكُمْ تَهْتَدُوْنَ ﴿103﴾ |

100 – 102 వివరణ

**ఆయత్‌ల మధ్య సంబంధం**

మునుపటి ఆయత్‌లలో యూదులు దైవప్రవక్త (స)కు అభ్యంతరాలు తెలిపిన విషయం ప్రస్తావించబడింది. మీరు ఇబ్రాహీం ధర్మం అనుసరిస్తున్నామంటున్నారు. ఒంటె మాంసం తింటున్నారు, దాని పాలు త్రాగుతున్నారు. మరి ఇబ్రాహీం మతంలో ఈ రెండూ నిషిద్ధాలు కదా! అని అభ్యంతరం తెలిపారు. అందుకు అల్లాహ్ జవాబిచ్చాడు. యూదుల ఈ వాదన శుద్ధ తప్పు. ఇబ్రాహీం మతంలో ఇవి నిషిద్ధాలు కావు. తౌరాత్‌ను తీసుకుని రండి. దానిలో ఈ విషయాలు ఎక్కడ వ్రాయబడి ఉన్నాయో చూపండి (అంటూ వారి వాదనను కొట్టి పారేశాడు). ఇక ఈ ఆయత్‌లలో ముస్లింలు యూదుల ఎత్తుగడలకు జాగరూకులయి ఉండాలనీ, వారు ముస్లింలలో విభేదాలు, విచ్ఛిన్నధోరణులు కల్పించడానికి ప్రయత్నిస్తారని సూచించబడుతోంది.

వివరణ : అల్లాహ్ తనకు విశ్వాసులయిన దాసులను, యూదుల కుతంత్రాలు, కుట్రల నుండి ఎల్లకాలం జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నాడు. హాఫిజ్ ఇబ్నె కసీర్ మరియు ఇమామ్ షౌకాని గార్లు ఈ ఆయత్ నేపథ్యాన్ని వివరించడానికి జైద్ బిన్ అస్లం ఉల్లేఖనాన్ని నకలు చేశారు. దీనిని ఇబ్నె జరీర్, ఇబ్నె ఇస్‌హాఖ్, ఇబ్నె అబీ హాతిం వగైరాలు తమ తమ ఆధారాలతో ఇలా ఉల్లేఖించారు. షాస్ బిన్ ఖైస్ అనే యూదుడు ముస్లింల బద్ధ విరోధి. ఒకనాడు మదీనా అన్సారుల సమావేశం సమీపం నుండి వాడు వెళ్లడం జరిగింది. ముస్లింల పరస్పర ప్రేమాభిమానాలను చూసి వాడిలో ద్వేషం, వైరం మేల్కొంది. వాడు ఒక యూదు యువకుడ్ని అన్సారుల సమావేశానికి పంపాడు. వారికి బఆస్ యుద్ధాన్ని గుర్తుచేసి ఔస్, ఖజ్‌రజ్ తెగల ముస్లింల మధ్య యుద్ధాగ్నిని రగల్చమని అతడ్ని పురిగొల్పాడు. అదే జరిగింది. వారి జాత్యభిమానం మేల్కొంది. పరస్పరం దుర్భాషలకు దిగారు. యుద్ధానికి సిద్ధమయ్యారు. దైవప్రవక్త (స)కు ఈ విషయం తెలిసి అక్కడకు వచ్చారు. వారికి అల్లాహ్‌ను గుర్తు చేశారు. అజ్ఞానపు విరోధం, దాని ప్రమాదకర పరిణామాలను గురించి భయపెట్టారు. దానితో జగడం సమసిపోయింది. ప్రజలు ఆయుధాలను విసర్జించారు. దుఃఖంతో విలపించారు. పరస్పరం కౌగిలించుకున్నారు. (సూరయె ఆలి ఇమ్రాన్ 196వ పేజి) తయసీరుర్రహ్మాన్ లి బయానుల్ ఖుర్ఆన్)

**ముస్లింలు ఒక్కటవలేరా?**

ముస్లింలలో ఐకమత్యం, ఏకాభిప్రాయం సాధ్యమే. ముస్లింలు ఒక్కటవకపోతే, ముస్లింలలో ఐక్యత, ఏకాభిప్రాయం సాధ్యం కాకపోయినట్లయితే మరి అల్లాహ్ ఖుర్ఆన్‌లో ముస్లింలలో పరస్పరం ఏకాభిప్రాయం, ఐక్యత సాధించమని ఎందుకు ఆదేశిస్తున్నాడు?

وَلۡتَكُن مِّنكُمۡ أُمَّةٞ يَدۡعُونَ إِلَى ٱلۡخَيۡرِ وَيَأۡمُرُونَ
بِٱلۡمَعۡرُوفِ وَيَنۡهَوۡنَ عَنِ ٱلۡمُنكَرِۚ وَأُوْلَٰٓئِكَ
هُمُ ﴿104﴾
وَلَا تَكُونُواْ كَٱلَّذِينَ تَفَرَّقُواْ وَٱخۡتَلَفُواْ مِنۢ بَعۡدِ
مَا جَآءَهُمُ ٱلۡبَيِّنَٰتُۚ وَأُوْلَٰٓئِكَ لَهُمۡ عَذَابٌ
عَظِيمٞ ﴿105﴾
يَوۡمَ تَبۡيَضُّ وُجُوهٞ وَتَسۡوَدُّ وُجُوهٞۚ فَأَمَّا ٱلَّذِينَ
ٱسۡوَدَّتۡ وُجُوهُهُمۡ أَكَفَرۡتُم بَعۡدَ إِيمَٰنِكُمۡ
فَذُوقُواْ ٱلۡعَذَابَ بِمَا كُنتُمۡ تَكۡفُرُونَ ﴿106﴾

(104) మేలు వైపు పిలిచేవారు, మంచి పనులను చెయ్యమని ఆజ్ఞాపించేవారూ, చెడు పనుల నుండి నిరోధించేవారుగా మీలో కొందరు తప్పక ఉండాలి. ఇలాంటి వారే సాఫల్యం పొందుతారు. (105) స్పష్టమయిన నిదర్శనాలు వచ్చిన తర్వాత కూడా వర్గాలుగా విడిపోయి, పరస్పరం విభేదించుకున్నవారి వలె అయిపోకండి. ఇటువంటి వారికే పెద్ద శిక్ష ఉంటుంది. (106) ఆనాడు కొన్ని ముఖాలు ప్రకాశవంతమవుతూ, మరల కొన్ని ముఖాలు నల్లగా అవుతూ ఉంటాయి. (వారితో అనబడుతుంది) విశ్వసించిన తరువాత తిరస్కరించిన వారు మీరేనా, అయితే మీరు తిరస్కరిస్తూ వచ్చిన ఫలితంగా శిక్షను చవిచూడండి.

ముస్లింలారా! మీరంతా కలసి అల్లాహ్ త్రాటిని అంటే ఖుర్ఆన్‌ను దృఢంగా పట్టుకోండి. పరస్పరం విభేదాలు, చీలికలు కల్పించుకోకండి. గుర్తు తెచ్చుకోండి, మీరు ఒకరికొకరు శత్రువులుగా ఉన్నప్పుడు ఆయన మీ హృదయాలను ప్రేమతో నింపాడు. తర్వాత మీరు ఆయన కృప వలన అన్నదమ్ములయ్యారు.

విభేదాలు చీలికల నుండి అల్లాహ్ ఆపాడు :

విభేదాలు, చీలికలు గనక మంచివి అయితే అల్లాహ్ ముస్లింలను విభేదాల నుండి ఎందుకు ఆపుతాడు?

"విశ్వాసులారా! వర్గాలుగా చీలిపోయిన, స్పష్టమైన నిదర్శనాలు వచ్చేసిన తర్వాత పరస్పరం విభేదించుకోసాగిన వారి వలె అయిపోకండి. ఇటువంటి వారి కోసం అతి పెద్ద శిక్ష ఉంది." (ఆలి ఇమ్రాన్ : 105)

అంటే ముస్లింలు ఒక్కొక్కరుగానే కాక సామూహిక స్థాయిలో కూడా ఖుర్ఆన్‌ను దృఢంగా హత్తుకోవాలి. సమాజంలో ఈ గ్రంథానికే కేంద్రీకృత స్థాయి ఉండాలి. దానితో ప్రగాఢ సంబంధాన్ని అవలంబించాలి.

దైవగ్రంథంతో సంబంధం బలహీనపడినప్పుడే విభేదాలు తలెత్తుతాయి. విశ్వాసం వెల్లడించే పరంపర కొనసాగుతుంది. దైవగ్రంథంపై శ్రద్ధను కేంద్రీకరించే బదులు వ్యక్తుల సూక్తులు, వారి గ్రంథాలకు అవసరానికి మించిన ప్రాముఖ్యత నివ్వడం జరుగుతోంది. ఇంకా విశ్వాస కూటములు ఉనికిలోకి వస్తాయి. తమ తమ ఇమాములు, సూఫీల, తమ తమ పెద్దల, తమ తమ నాయకుల, తమ తమ విద్వాంసుల త్రాటిని ఎంత గట్టిగా పట్టుకొంటారంటే, దేవుని త్రాడు అంటే ఖుర్ఆన్ వారి చేతి నుండి జారిపోతుంది. ఈ విషయం వారి ఊహకు అందనిదయిపోతుంది. ఫలితంగా తీవ్ర విభేదాలు, వర్గ కూటములు సమాజంలో తలెత్తనారంభిస్తాయి. ముస్లింల ఐక్యత ఛిన్నాభిన్నమయిపోతుంది.

ఈ పర్యవసానం తర్వాత కూడ సమాజంలో కూటములు ఏర్పడటం విచారకరం. ముస్లింలలో మతాల, అభిమతాల విచక్షణ లేకుండా దైవగ్రంథానికి అర్హమయిన స్థాయిని ఇచ్చి, దానితో ప్రగాఢ సంబంధం కలిగి ఉన్నప్పుడే ఈ వర్గ విభేదాలు అంతం కాగలవు.

وَاَمَّا الَّذِيْنَ ابْيَضَّتْ وُجُوْهُهُمْ فَفِيْ رَحْمَةِ اللّٰهِ ؕ
هُمْ فِيْهَا خٰلِدُوْنَ ﴿107﴾
تِلْكَ اٰيٰتُ اللّٰهِ نَتْلُوْهَا عَلَيْكَ بِالْحَقِّ ؕ وَمَا اللّٰهُ
يُرِيْدُ ظُلْمًا لِّلْعٰلَمِيْنَ ﴿108﴾
وَلِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ؕ وَاِلَى اللّٰهِ
تُرْجَعُ الْاُمُوْرُ ﴿109﴾ ع 11 8 2
كُنْتُمْ خَيْرَ اُمَّةٍ اُخْرِجَتْ لِلنَّاسِ تَاْمُرُوْنَ
بِالْمَعْرُوْفِ وَتَنْهَوْنَ عَنِ الْمُنْكَرِ وَتُؤْمِنُوْنَ
بِاللّٰهِ ؕ وَلَوْ اٰمَنَ اَهْلُ الْكِتٰبِ لَكَانَ خَيْرًا لَّهُمْ ؕ
مِنْهُمُ الْمُؤْمِنُوْنَ وَاَكْثَرُهُمُ الْفٰسِقُوْنَ ﴿110﴾
لَنْ يَّضُرُّوْكُمْ اِلَّاۤ اَذًى ؕ وَاِنْ يُّقَاتِلُوْكُمْ
يُوَلُّوْكُمُ الْاَدْبَارَ ۟ ثُمَّ لَا يُنْصَرُوْنَ ﴿111﴾
ضُرِبَتْ عَلَيْهِمُ الذِّلَّةُ اَيْنَ مَا ثُقِفُوْۤا اِلَّا بِحَبْلٍ
مِّنَ اللّٰهِ وَحَبْلٍ مِّنَ النَّاسِ وَبَآءُوْ بِغَضَبٍ مِّنَ
اللّٰهِ وَضُرِبَتْ عَلَيْهِمُ الْمَسْكَنَةُ ؕ ذٰلِكَ بِاَنَّهُمْ
كَانُوْا يَكْفُرُوْنَ بِاٰيٰتِ اللّٰهِ وَيَقْتُلُوْنَ الْاَنْۢبِيَآءَ
بِغَيْرِ حَقٍّ ؕ ذٰلِكَ بِمَا عَصَوْا وَّكَانُوْا
يَعْتَدُوْنَ ﴿112﴾

(107) ఇక ముఖాలు ప్రకాశవంతం అయినవారు అల్లాహ్ కారుణ్యఛాయలలో ఉంటారు. అక్కడ వారు శాశ్వతంగా ఉంటారు. (108) మేము మీకు సరిగ్గా వినిపిస్తూ ఉండిన ఆయత్‌లు ఇవే. అల్లాహ్‌కు ప్రపంచ ప్రజలపై దౌర్జన్యం చేసే ఉద్దేశం లేదు. (109) భూమీ ఆకాశాలలో ఉన్నదంతా అల్లాహ్‌దే. ఇంకా అన్ని వ్యవహారాలు ఆయన వైపునకే మరలింపబడతాయి. (110) ముస్లింలారా! ప్రజలకు సంస్కరణ, హితబోధ కోసం పుట్టించబడిన ఉత్తమ సమాజం మీరే. మీరు ప్రజలకు మంచి పనులు చేయమని ఆజ్ఞాపించేవారు, చెడు పనుల నుండి నిరోధించేవారు, అల్లాహ్‌ను విశ్వసించేవారు. ఇంకా గ్రంథం కలవారు కూడా విశ్వసిస్తే అది వారికోసం ఉత్తమం అవుతుంది. వారిలో కొందరు విశ్వాసులే. కాని వారిలో అధిక భాగం ఫాసిఖ్‌లు (పాపులు). (111) వీరు మామూలు ఇబ్బందులు కలిగించడమే తప్ప నీకేమీ నష్టం కలిగించలేరు. వీరు గనక నీతో యుద్ధం చేసినట్లయితే తోక ముడుచుకు పారిపోతారు. ఇక వారికి సహాయం ఎక్కడ నుండీ లభించదు. (112) వీరు ఎక్కడకు వెళ్ళినా పరాభవమే వారికి రాసి పెట్టబడి ఉంది. అయితే వీరు అల్లాహ్ లేక ఇతరుల బాధ్యతలో ఆశ్రయం పొందాలి. వీరు అల్లాహ్ ఆగ్రహంలో చిక్కుకున్నారు. పరాభవానికి గురవడమే వీరికి పట్టిన గతి, ఇందుకు కారణం అల్లాహ్ ఆయత్‌లను వీరు తిరస్కరించి దైవప్రవక్తలను అన్యాయంగా చంపేవారు. వీరు అవిధేయులు మరియు అల్లాహ్ నిర్ణయించిన హద్దులను దాటిపోయినవారు కావడమే.

104 – 112 ఆయత్‌ల వివరణ:

మునుపటి ఆయత్‌లలో యూదులు మీలో విభేదాలు కల్పించ చూస్తున్నారు. కనుక జాగరూకులు కండి అని అల్లాహ్ ముస్లింలను హెచ్చరించాడు.

لَيۡسُوۡا سَوَآءً ؕ مِنۡ اَهۡلِ الۡكِتٰبِ اُمَّةٌ قَآٮِٕمَةٌ
يَّتۡلُوۡنَ اٰيٰتِ اللّٰهِ اٰنَآءَ الَّيۡلِ وَهُمۡ يَسۡجُدُوۡنَ ﴿113﴾
يُؤۡمِنُوۡنَ بِاللّٰهِ وَالۡيَوۡمِ الۡاٰخِرِ وَيَاۡمُرُوۡنَ
بِالۡمَعۡرُوۡفِ وَيَنۡهَوۡنَ عَنِ الۡمُنۡكَرِ وَيُسَارِعُوۡنَ فِى
الۡخَيۡرٰتِ ؕ وَاُولٰٓٮِٕكَ مِنَ الصّٰلِحِيۡنَ ﴿114﴾
وَمَا يَفۡعَلُوۡا مِنۡ خَيۡرٍ فَلَنۡ يُّكۡفَرُوۡهُ ؕ وَاللّٰهُ
عَلِيۡمٌۢ بِالۡمُتَّقِيۡنَ ﴿115﴾
اِنَّ الَّذِيۡنَ كَفَرُوۡا لَنۡ تُغۡنِىَ عَنۡهُمۡ اَمۡوَالُهُمۡ وَلَاۤ
اَوۡلَادُهُمۡ مِّنَ اللّٰهِ شَيۡـــًٔا ؕ وَاُولٰٓٮِٕكَ اَصۡحٰبُ
النَّارِ ۚ هُمۡ فِيۡهَا خٰلِدُوۡنَ ﴿116﴾
مَثَلُ مَا يُنۡفِقُوۡنَ فِىۡ هٰذِهِ الۡحَيٰوةِ الدُّنۡيَا كَمَثَلِ
رِيۡحٍ فِيۡهَا صِرٌّ اَصَابَتۡ حَرۡثَ قَوۡمٍ ظَلَمُوۡۤا
اَنۡفُسَهُمۡ فَاَهۡلَكَتۡهُ ؕ وَمَا ظَلَمَهُمُ اللّٰهُ وَلٰـكِنۡ
اَنۡفُسَهُمۡ يَظۡلِمُوۡنَ ﴿117﴾

(113) ఈ గ్రంథం కలవారంతా ఒక్కలాంటి వారు కాదు. వారిలో కొందరు ధర్మానికి కట్టుబడి ఉండేవారూ ఉన్నారు. వారు రాత్రింబగళ్ళు అల్లాహ్ ఆయత్‌లను పఠిస్తారు. సాష్టాంగపడి పోతారు. (114) వారు అల్లాహ్ మరియు పరలోక దినాన్ని విశ్వసిస్తారు. మంచి పనులను ఆజ్ఞాపిస్తారు. చెడు పనుల నుండి నిరోధిస్తారు. సత్కార్యాలలో ముందు ఉంటారు. సదాచారులయిన వారు వీరే. (115) వారు చేసిన ఏ మంచి పని అయినా గౌరవనీయమవుతుంది. అల్లాహ్ దైవభక్తిపరులను బాగా ఎరుగు. (116) నిస్సందేహంగా తిరస్కారులు అయిన వారి సంపద, వారి సంతానం అల్లాహ్ సమక్షంలో ఏమీ పనికి రాజాలవు. నరక నివాసులు వీరే. అందులో వారు శాశ్వతంగా ఉంటారు. (117) ఈ అవిశ్వాసులు ప్రాపంచిక జీవితంలో ఖర్చుచేసే (సదఖా, దానాలు) దాని ఉదాహరణ పొగమంచుతో ఉన్న గాలి లాంటిది. ఆ గాలి తమపై తాము దౌర్జన్యం చేసుకున్నవారి పంట భూములపై వీచి ఆ పంటను ధ్వంసం చేసివేస్తుంది. ఇటువంటి వారిపై అల్లాహ్ దౌర్జన్యం చేయడు. కాని స్వయంగా వారే తమపై దౌర్జన్యం చేసుకుంటారు.

ఆయత్ నెం. 111 – 112 : ఆయత్‌లు గ్రంథం కలవారిపై మీకు విజయం ప్రాప్తం కానున్నదని అల్లాహ్ తెలియజేశాడు. నాస్తికులు, తిరస్కారులు అయిన ఈ గ్రంథ ప్రజలు అంటే యూదులు తిట్లు తిట్టగలరు. కుట్రలు పన్నగలరు. కాని మీకూ – వారికీ యుద్ధం జరిగినప్పుడు, వారు వెన్ను చూపి పారిపోతారు. ఇలాగే జరిగింది. ఖైబర్ యుద్ధంలో అల్లాహ్ యూదులకు పరాభవం కలిగించాడు. మదీనాలోనూ పరాభవం పాలుచేశాడు. ఇక సిరియాలోని నస్రానీలనయితే సహాబాక్రామ్ నడ్డి విరిచారు. వారి దేశం శాశ్వతంగా వారి చేజారిపోయింది. అల్లాహ్ ఆజ్ఞతో ఇప్పుడు సిరియాలో ముస్లింలకే ఆధిక్యత ఉంది. ఉంటుంది. అంతేకాక అంతిమ దిన సమీప కాలంలో మరియం కుమారుడు హజ్రత్ ఈసా (అ) అక్కడకు దిగి వస్తారు. షరీఅతె ముహమ్మదీ విధింపజేస్తారు. అల్లాహ్ యూదులకు అవమానం, పరాభవాలను రాసి పెట్టాడు. వారు ఏకాలంలో ఎక్కడున్నా అవమానితులు, పరాభవం చెందిన వారుగానే ఉంటారు. చరిత్ర సాక్షిగా ప్రపంచంలోని ఏ ప్రాంతంలోనయినా ఏ కాలంలోనయినా వారికి గౌరవమర్యాదలు దక్కలేదు. వారికి తాత్కాలిక సుఖశాంతులు కేవలం రెండింటిలో ఒక రూపంలోనే లభిస్తాయి. జిజియా చెల్లించి జిమ్మీలుగా గడపగలరు లేదా ఏదయినా పెద్ద శక్తిమంతమైన ఇస్లామేతర ప్రభుత్వం సపోర్టు లభించగలదు. ఈనాడు పాలస్తీనాలోని యూదుప్రభుత్వం, అమెరికా, బ్రిటన్, రష్యా, ఫ్రాన్స్ తదితర ముస్లిమేతర రాజ్యాల దయాదాక్షిణ్యాలపై నిలబడి ఉంది. (తైసిరుర్రహ్మాన్ లి బయానుల్ ఖుర్ఆన్ 20).

يَـٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ لَا تَتَّخِذُوا۟ بِطَانَةً مِّن
دُونِكُمْ لَا يَأْلُونَكُمْ خَبَالًا وَدُّوا۟ مَا عَنِتُّمْ
قَدْ بَدَتِ ٱلْبَغْضَآءُ مِنْ أَفْوَٰهِهِمْ وَمَا تُخْفِى
صُدُورُهُمْ أَكْبَرُ ۚ قَدْ بَيَّنَّا لَكُمُ ٱلْـَٔايَـٰتِ ۖ إِن
كُنتُمْ تَعْقِلُونَ ﴿118﴾

هَـٰٓأَنتُمْ أُو۟لَآءِ تُحِبُّونَهُمْ وَلَا يُحِبُّونَكُمْ
وَتُؤْمِنُونَ بِٱلْكِتَـٰبِ كُلِّهِۦ وَإِذَا لَقُوكُمْ
قَالُوٓا۟ ءَامَنَّا وَإِذَا خَلَوْا۟ عَضُّوا۟ عَلَيْكُمُ ٱلْأَنَامِلَ
مِنَ ٱلْغَيْظِ ۚ قُلْ مُوتُوا۟ بِغَيْظِكُمْ ۗ إِنَّ ٱللَّهَ
عَلِيمٌۢ بِذَاتِ ٱلصُّدُورِ ﴿119﴾

إِن تَمْسَسْكُمْ حَسَنَةٌ تَسُؤْهُمْ وَإِن تُصِبْكُمْ
سَيِّئَةٌ يَفْرَحُوا۟ بِهَا ۖ وَإِن تَصْبِرُوا۟ وَتَتَّقُوا۟ لَا
يَضُرُّكُمْ كَيْدُهُمْ شَيْـًٔا ۗ إِنَّ ٱللَّهَ بِمَا يَعْمَلُونَ
مُحِيطٌ ﴿120﴾ ع 12 11 3

(118) విశ్వాసులారా! తమ వారిని తప్ప ఇతరుల్ని తమ ఆంతరంగికులుగా చేసుకోకండి. మీ వినాశం కోసం వారు ఎటువంటి లోటూ చెయ్యరు. నీవు కష్టాలపాలు కావాలని వారు కోరుతున్నారు. వారి అక్కసు వారి నోట అప్రయత్నంగా వెలువడుతుంది. ఇంకా వారు తమ మనసులలో దాచుకున్నది అంతకన్నా ఎక్కువే. మేము మీకు స్పష్టమయిన సూచనలు ఇస్తున్నాము. మీరు గనక ఆలోచించినట్లయితే. (119) వినండి! మీరు వారి (యూదుల) పట్ల ప్రేమను కలిగి ఉన్నారు. కాని వారు మీపై ప్రేమను కలిగి ఉండరు. వాస్తవానికి మీరు అన్ని గ్రంథములనూ విశ్వసిస్తున్నారు. వారు మిమ్మల్ని కలిసినప్పుడు “మేము విశ్వసించాం” అంటారు. కాని మీకు దూరంగా ఉన్నప్పుడు మీ మీద కోపంతో వాళ్ళు తమ వ్రేళ్ళు కోసుకుంటారు. మీరు వారితో “మీ కోపంలో మీరు మాడి చావండి” అని అనండి. నిస్సందేహంగా అల్లాహ్ మనస్సుల లోని రహస్యాలను బాగా ఎరుగు.

(120) మీకేదయినా మేలు కలిగితే వారికి చెడుగా అనిపిస్తుంది. మీకేగనక ఏదయినా కష్టం కలిగితే వారు సంతోషిస్తారు. మీరు గనక ఓర్పు వహించి, అల్లాహ్‌కు భయపడుతూ ఉన్నట్లయితే వారి కుటిలత్వం మీకు ఏ విధమయిన చెరుపూ చేయజాలదు. వీరు చేస్తున్న దాన్నంతటినీ నిస్సందేహంగా అల్లాహ్ చుట్టుముట్టి ఉన్నాడు.

వివరణ: 113 - 120

ఆయత్‌ల సంబంధం : మునుపటి ఆయత్‌లలో గ్రంథ ప్రజల అవిధేయత, తలబిరుసుతనం, దుర్నడత ప్రస్తావించబడ్డాయి. ఇప్పుడు ఈ ఆయత్‌లలో గ్రంథ ప్రజలలో కొందరు మంచివారు కూడ ఉన్నారని తెలుపబడుతోంది. అబ్దుల్లా బిన్ సలామ్, అదీ బిన్ హాతిమ్ ఇటువంటి వారే. వీరు ఆ తర్వాత ముస్లింలయ్యారు. తిరిగి అల్లాహ్ అవిశ్వాసుల గురించి సెలవిస్తూ వారి కోసం బాధాకరమైన శిక్ష ఉందని, వారి సంపద, వారి సంతానం ఖియామత్ నాడు వారికి ఏ విధంగానూ ఉపయోగపడదని తెలిపాడు. ఇంకా ఇస్లాం విరోధులతో స్నేహంగా మెలగవద్దని అల్లాహ్ సెలవిచ్చాడు. దాని వలన జాతికీ సమాజానికీ గొప్ప నష్టం కలుగుతుంది.

| | |
|---|---|
| (121) గుర్తుకు తెచ్చుకోండి. మీరు తెల్లవారు ఝాముననే ఇంటి నుండి బయలుదేరి ముస్లింలను (ఉహద్) యుద్ధం కోసం మోర్చాలలో నియమిస్తూ ఉన్నప్పుడు, అల్లాహ్ అంతా వినేవాడూ ఎరిగిన వాడూను. | وَاِذۡ غَدَوۡتَ مِنۡ اَهۡلِكَ تُبَوِّئُ الۡمُؤۡمِنِيۡنَ مَقَاعِدَ لِلۡقِتَالِ ؕ وَاللّٰهُ سَمِيۡعٌ عَلِيۡمٌ ۙ ﴿121﴾ |
| (122) మీలోని రెండు వర్గాలు పిరికితనం చూపడానికి సిద్ధపడ్డారు. వాస్తవానికి అల్లాహ్ వారికి సహాయపడేందుకు అక్కడ ఉన్నాడు. విశ్వాసులు అల్లాహ్‌పై నమ్మకం ఉంచాలి. | اِذۡ هَمَّتۡ طَّآٮِٕفَتٰنِ مِنۡكُمۡ اَنۡ تَفۡشَلَا ۙ وَاللّٰهُ وَلِيُّهُمَا ؕ وَعَلَى اللّٰهِ فَلۡيَتَوَكَّلِ الۡمُؤۡمِنُوۡنَ ﴿122﴾ |

117 ఆయత్ వివరణ : ప్రళయం నాడు అవిశ్వాసులకు వారి సొమ్ముగాని, వారి సంతానం గాని ఏమీ పనికి రాకుండాపోతాయి. చివరకు సంక్షేమం మరియు ప్రత్యక్షంగా మేలు కలిగించే పనులలో వారు ఖర్చు చేస్తున్నదంతా వ్యర్థమయి పోతుంది. వారి ఉదాహరణ, పచ్చని చేలను కాల్చి బూడిద చేసివేసే పిడుగు లాంటిది. దుష్టులు పచ్చని పంటను చూసి సంబరపడుతూ ఉంటారు. దాని మీద వచ్చే లాభాన్ని గురించి ఆశాభావం కలిగి ఉన్నప్పుడు అకస్మాత్తుగా వారి ఆశలు మట్టిలో కలుస్తాయి. దీనినిబట్టి విశ్వాసం లేనంతవరకూ సంక్షేమ కార్యాలలో డబ్బు ఖర్చుచేసే వారికి ప్రపంచంలో ఎంత ప్రఖ్యాతి లభించినా, పరలోకంలో వారికి దాని ప్రతిఫలం ఏదీ లభించదు అని తెలుస్తోంది. అక్కడయితే వారికి శాశ్వతమయిన నరక యాతన ఉంది.

118 ఆయత్ : దాని ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని తిరిగి మరోసారి పునరుక్తం చేయబడుతోంది. (బితానతున్) అంటే, వలీ, మిత్రుడు, ఆంతరంగికుడు. అవిశ్వాసులు, ముష్రికులు (బహుదైవారాధకులు) ముస్లింల పట్ల కలిగి ఉండే భావాలూ, ఉద్దేశాలలో వేటిని వారు ప్రకటిస్తున్నారో, తమ హృదయాలలో వేటిని దాచి ఉంచుకున్నారో, వాటన్నింటినీ అల్లాహ్ ఎత్తి చూపాడు. ఇవి ఇంకా ఇటువంటి ఆయత్‌లను దృష్టిలో ఉంచుకున్న తర్వాతే పండితులు ఫికహ్‌వేత్తలు ఒక ఇస్లామీ రాజ్యంలో ముస్లిమేతరుల్ని ముఖ్యమయిన పెద్ద హోదాలలో నియమించడం భావ్యం కాదు అని వ్రాశారు. హజ్రత్ అబూ మూసా అష్అరీ (రజి) ఒక జిమ్మీని (ముస్లిమేతరుడు) సెక్రటరీగా ఏర్పాటు చేసుకున్నారు. హజ్రత్ ఉమర్ (రజి)కు ఈ విషయం తెలిసి ఆయన్ని గట్టిగా గద్దించి పలికారు – "అల్లాహ్‌యే వారిని దూరంగా ఉంచాడు, నీవు వారిని దగ్గర కానీయకు. అల్లాహ్‌యే వారికి అవమానం కలిగించాడు. వారిని అమీనుగా, ఆంతరంగికులుగా చేసుకోకు. అల్లాహ్‌యే వారిని పరాభవంపాలు చేశాడు. కనుక వారిని గౌరవించకు." హజ్రత్ ఉమర్ (రజి) ఈ ఆయత్‌నే రుజువుగా చేసుకొని ఇలా చెప్పారు : ఇమామ్ ఖుర్తుబీ సెలవిస్తున్నారు : "ఆ కాలంలో గ్రంథ ప్రజలను సెక్రటరీ, అమీన్‌గా చేయడం వలన పరిస్థితులు మారిపొయ్యాయి. ఈ కారణం చేతనే బుద్ధితక్కువ గలవాళ్ళు సర్దారులు, అమీరులూ అయిపోయారు." (తఫ్సీరె ఖుర్తుబీ)

దురదృష్టవశాత్తు నేటి ముస్లిం దేశాలలో, ఖుర్ఆన్ యొక్క ఈ ముఖ్య ఆదేశానికి ప్రాముఖ్యత ఇవ్వబడటం లేదు. అందుకు భిన్నంగా ముస్లిమేతరులు, పెద్ద పెద్ద ముఖ్య హోదాలలో, కీలక పదవులలో నియమించబడివున్నారు. పర్యవసానం సుస్పష్టమే. ఇస్లామీ దేశాలు దేశీయాంగ, విదేశాంగ పాలసీలలో ఈ ఆదేశాన్ని పాటిస్తే ఎన్నో ఉపద్రవాలు, నష్టాల నుండి సురక్షితంగా ఉండగలవు. (తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ 195వ పేజీ)

https://teluguislam.net/quran/

| | |
|---|---|
| (132) అల్లాహ్ మరియు ప్రవక్తకు విధేయత చూపండి. తద్వారా మీరు కరుణింపబడే అవకాశం ఉంది. | وَأَطِيعُوا اللَّهَ وَالرَّسُولَ لَعَلَّكُمْ تُرْحَمُونَ ﴿132﴾ |

121 – 132 వివరణ

ఆయత్‌ల సంబంధం : మునుపటి ఆయత్‌లలో ధర్మాధర్మాల గురించిన చర్చ, దృశ్యం వివరించబడ్డాయి. ఇప్పుడు ఈ ఆయత్‌లలో ధర్మాధర్మాల మధ్య యుద్ధం గురించిన ప్రస్తావన ముక్తసరిగా ఉంది. అందులో ముస్లింలకు ఆధిక్యత, విజయం లభించాయి. ఉహద్ యుద్ధం గురించి సవివరంగా వచ్చింది. ఆ యుద్ధంలో ముస్లింలు విజయానికి చేరువగా వచ్చారు. తిరస్కారులు, ముష్రికులు యుద్ధభూమి నుండి పలాయనం ఆరంభించారు. పర్వత మార్గంలో దైవప్రవక్త (సల్లం) 50 మంది విలుకాండ్రను నియమించారు. ఈ చోటునుండి ఎంతమాత్రం తొలగవద్దని వారికి తాకీదు చేశారు. పర్వత మార్గంలో నియమితులయిన ముస్లింలు, యుద్ధభూమిని వదలి పారిపోతున్న అవిశ్వాసులను చూశారు. (వారు వదలివెళ్ళిన) యుద్ధప్రాప్తి (మాలె గనీమత్)ను స్వాధీనం చేసుకోవాలని వారిలోని 40 మంది పర్వతంపై నుండి క్రిందకు దిగి వచ్చారు. కేవలం పదిమంది మాత్రమే మిగిలారు. ఆ దారి ఖాళీగా ఉండటాన్ని చూసిన అవిశ్వాసులు అటు ప్రక్క నుండి ముస్లింలపై మెరుపు దాడిచేశారు. దానితో ముస్లింల విజయం కాస్తా అపజయంగా మారిపోయింది.

మునుపటి ఆయత్‌లలో అవిశ్వాసులను, మునాఫిక్ (కపటు)లను తమ ఆంతరంగికులుగా చేసుకోవద్దని అల్లాహ్ ముస్లింలను ఆదేశించాడు. వారిపై భరోసా ఉంచవద్దని, గాఢ స్నేహం కలిగి ఉండవద్దని, శత్రువులతో స్నేహం వలన ముస్లింలలో పిరికితనం, విభేదాలు జనిస్తాయని హెచ్చరించాడు. బనూ హారిస, బనూ సల్మాలు మునాఫిక్‌లతో పాటు యుద్ధ భూమిని విడిచిపోవాలని అనుకున్నారు. కపటులతో వారి స్నేహం ఉండింది. ప్రత్యేకించి కపటుల సర్దారు అయిన ఉబీ బిన్ సలూల్‌తో వారికి గాఢ స్నేహం ఉండేది.

ఆయత్‌ల వివరణ : బదరు, ఉహద్ యుద్ధాల అనుభవాల నుండి, సహనం, తఖ్వా (దైవభీతి) లేకుండా ఎన్నటికీ విజయం లభించదన్న విషయం నిరూపించబడింది. సహనం అంటే కష్టాలు, బాధలలో ధైర్యంగా ఎదిరించాలి. నిష్టా జాగ్రత్తలు ఆత్మలో జనించడం తఖ్వా వాస్తవికత. బదరు యుద్ధ సమయంలో ఈ రెండు శక్తులు మీలో వచ్చాయి. అందువల్ల గుప్పెడు మంది ఉన్న మీ సైన్యం శత్రువుల పెద్ద సంఖ్యను ఓడించింది. కాని ఉహద్ మైదానంలో మీరు బలహీనత చూపారు. సహనం, తఖ్వాల పరీక్షలలో పూర్తిగా నెగ్గలేదు. ఫలితంగా నష్టపొయ్యారు, శత్రువును ఓడించలేకపొయ్యారు.

ఈ సందర్భంగా అనేక సాహస కార్యాలు స్పష్టం చేయబడ్డాయి

(1) ఉహద్ యుద్ధ సందర్భంగా మెజారిటీ అభిప్రాయం ప్రకారం, నగరం వెలుపలికి వచ్చి శత్రువును ఎదుర్కోవాలి అని తీర్మానించబడింది. కనుక ముస్లింలు బయలుదేరారు. కాని మునాఫిఖ్‌లు ప్రజలను చెదరగొట్ట నారంభించారు. ఫలితంగా ఆ జాతుల వారి మనస్సులు విరిగిపోయాయి. ఈ విధంగా మొదటి నుండే సహనం, తఖ్వాల స్పిరిట్ బలహీనపడిపోయింది. ఫలితంగా ఏదయితే జరగాలో చివరకు అదే జరిగింది.

ఆయత్ 29 – 128 :

(2) సందర్భానుసారం ఈ వాస్తవం సూచించబడుతుంది. అన్యాయం, తిరస్కారం చేసేవారి దుష్కార్యాలు ఎంత కఠినంగా ఉన్నప్పటికీ, హితబోధ వైపు పిలిచేవాడు, సంస్కర్త అయినవాడు, వారు హితవు గ్రహించనందుకు

నిరాశ చెందకూడదు. ఇంకా, కారుణ్యం, మన్నింపు కోరడం తప్ప మరే ఆసక్తి తనలో జనింపనీయ కూడదు. క్షమించడం, క్షమించకపోవడం దైవం చేయవలసిన పని. ఆయనకే దాన్ని వదలివేయాలి. ఉహద్ యుద్ధంలో స్వయంగా దైవప్రవక్త (స)పై శత్రువులు దాడుల పరంపర కొనసాగించారు. ఆయన్ని హతమార్చి వేయాలనుకున్నారు. అయినా శత్రువులకు హితబోధ, మన్నింపు కోరడం తప్ప మరే కోరికా ఆయన పవిత్ర హృదయంలో జనించడం అల్లాహ్‌కు ఇష్టం లేదు. (సల్లల్లాహు అలైహి వ సల్లం)

ఆయత్ నెం.130 : ఓ సత్య సందేశదాతలారా! ఉహద్ యుద్ధంలో మీకు తగిలిన ఎదురుదెబ్బల నుండి గుణపాఠం గ్రహించదలచుకుంటే మీ హృదయాలలో బలహీనతా రోగాన్ని పుట్టించే ఆ భోగభాగ్యాలను దరికి రానివ్వకండి.

సిరిసంపదల దురాశ హృదయాలలో ఉన్నంత వరకూ ప్రాణాలకు తెగించే స్ఫూర్తి జనించదు.

ఇస్లాం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఒక నిర్ణీత పర్వత కనుమ (ఘాట్) దగ్గర పన్నిన వ్యూహం గొప్ప ప్రాముఖ్యత గలది. ఒక జమాఅత్ నియమితమయింది. ఈ చోటు నుండి కదలవద్దని ఆజ్ఞాపించబడింది. కాని, శత్రువులు వెన్నుచూపినప్పుడు ఈ జమాఅత్ (పదిమంది తప్ప) యుద్ధప్రాప్తిని చేజిక్కుంచుకునే ఆశలో వశం తప్పింది.

తమ మోర్చాను వదలి విజయధనం కోసం ఎగబడింది. శత్రువులు ఈ పరిస్థితిని గమనించి తిరగబడ్డారు. ఊహించని విధంగా దాడి చేశారు. ఈ సంఘటనయే ముస్లింలకు గొప్ప నష్టం కలిగించింది.

మోర్చాను వదలి వెళ్ళినవారు పొరబడటానికి అసలు కారణం సిరిసంపదలు పేరాశ, సిరిసంపదలకు ఆశపడటానికి పెద్ద కారణం వడ్డీ లావాదేవీలు. అందుచేత ప్రత్యేకించి ఇక్కడ ప్రస్తావించబడింది. వడ్డీ మీద వడ్డీ కారణంగా పెద్ద మొత్తాలు రుణగ్రహీతల నెత్తిన పడ్డాయి. సహజంగానే వాటిని వదులుకోవడం ప్రజలకు కష్టతరం, కనుక మీ హృదయాల ప్రక్షాళన కోసం ఈ విషయాలలో గొప్ప పరీక్ష ఉంది.

వడ్డీ మీద వడ్డీ కారణంగా ఎంత పెద్ద మొత్తం అప్పుల వాళ్ళ నెత్తిన పడినప్పటికీ దాన్ని వెంటనే వదలుకోండి.

దీనితో పాటు ఉహద్ యుద్ధంలో పరాజయానికి అసలు కారణం జమాఅత్ క్రమశిక్షణా (డిసిప్లిన్) స్ఫూర్తి పూర్తిగా జనించలేదు. అందుచేత వెంటనే క్రమశిక్షణ పాటించడం ద్వారా విధేయత, ఆజ్ఞాపాలన పూర్తిగా పరీక్షించబడగల విషయం నొక్కి వక్కాణించడం అవసరం అయింది. ఈ పరీక్ష, వడ్డీ తీసుకోవడాన్ని నిరోధించడంలో కన్నా మరే విషయంలోనూ సాధ్యం కాదన్నది సుస్పష్టం. వడ్డీ నిషేధించబడటం వలన అప్పులిచ్చే వారికి, శతాబ్దాలుగా తమ హక్కు అని భావిస్తూ వచ్చిన, తమ సంపదల వృద్ధీ వికాసాలకు అతి పెద్ద ఆధారమయిన విషయాన్ని (వడ్డీ తీసుకోవడాన్ని) మానుకోవలసి వస్తుంది.

ఆయత్ నెం. 132 : ఈ కారణం చేతనే సెలవియ్యబడింది. వఅతీ ఉల్లాహ వర్రసూల లఅల్లకుం తుర్హమూన్ (మీపై కరుణింపబడటం కోసం అల్లాహ్ మరియు ప్రవక్తకు విధేయత చూపండి).

ఈ సందర్భంగానే ముత్తఖీల గుణగణాలు ప్రస్తావించబడ్డాయి :

1. వారు కలిమిలోనూ, లేమిలోనూ అన్ని పరిస్థితులలోనూ దైవం ప్రసాదించిన సొమ్మును దైవమార్గంలో ఖర్చుచేస్తారు.

2. కోపంలో అదుపు తప్పిపోరు.

3. ప్రజల తప్పిదాలను క్షమించివేస్తారు.

4. పాపంలో పడిపోతే వెంటనే తెలుసుకుంటారు. అల్లాహ్ సమక్షంలో తౌబా ఇస్తిగ్ఫార్ (మన్నింపు కోసం దుఆ) చేస్తారు.

(తర్జుమానుల్ ఖుర్ఆన్ , మౌలానా అబుల్ కలాం ఆజాద్, రెండవ భాగం, 341 – 345 పేజీలు)

(133) మీ ప్రభువు మన్నింపు, ఆయన స్వర్గం వైపు పరుగెత్తండి. దాని వెడల్పు భూమీ ఆకాశాలకు సమానం. అది భయభక్తులు కల వారికోసం తయారు చెయ్యబడింది.

(134) వారు కలిమిలోనూ, లేమిలోనూ, (అన్ని పరిస్థితులలోనూ) ఖర్చు చేస్తారు. కోపాన్ని దిగమ్రింగుతారు, ప్రజలను క్షమించివేస్తారు. అల్లాహ్ ఇటువంటి పుణ్యశీలురనే ప్రేమిస్తాడు. (135) ఇటువంటి వారి వలన ఏదయినా పాపకార్యం జరిగిపోతే లేక వారు తమ ఆత్మలకు అన్యాయం చేసుకుంటే వెంటనే వారికి అల్లాహ్ గుర్తుకువస్తాడు. వారు తమ పాపాల క్షమాభిక్ష కోరనారంభిస్తారు. పాపాలను క్షమించగలవాడు అల్లాహ్ తప్ప మరెవ్వరున్నారు? వారు కావాలని తాము చేసిన దానిపై పట్టుపట్టరు.

(136) ఇటువంటి వారి ప్రతిఫలం వారి ప్రభువు వద్ద ఎలా ఉంటుందంటే ఆయన వారిని క్షమించివేసి క్రింద కాలువలు ప్రవహిస్తూ ఉండే వనాలలో వారిని ప్రవేశింపజేస్తాడు. అందులో వారు శాశ్వతంగా ఉంటారు. మంచి పనులు చేసేవారికి ఇది ఎంత మంచి ప్రతిఫలం! (137) మీకు పూర్వం ఎన్నో సంఘటనలు అల్లాహ్ నియమం ప్రకారం గతించి పొయ్యాయి. ధిక్కరించిన వారి పర్యవసానం ఎలా అయిందో కాస్త తిరిగి చూడండి.

(138) ఈ సంఘటనలు ప్రజల కోసం స్పష్టమయిన హెచ్చరిక, మరియు భయపడే వారికి హితబోధ మరియు గుణపాఠం. (139) ముస్లింలారా! మీరు కుంగిపోవడంగానీ, విచారంలో మునిగిపోవడం గానీ చేయకూడదు. మీరే గనక విశ్వాసులు అయితే మీరే ఆధిక్యత సాధించగలరు.

وَسَارِعُوٓا۟ إِلَىٰ مَغْفِرَةٍ مِّن رَّبِّكُمْ وَجَنَّةٍ عَرْضُهَا ٱلسَّمَٰوَٰتُ وَٱلْأَرْضُ أُعِدَّتْ لِلْمُتَّقِينَ ﴿133﴾

ٱلَّذِينَ يُنفِقُونَ فِى ٱلسَّرَّآءِ وَٱلضَّرَّآءِ وَٱلْكَٰظِمِينَ ٱلْغَيْظَ وَٱلْعَافِينَ عَنِ ٱلنَّاسِ ۗ وَٱللَّهُ يُحِبُّ ٱلْمُحْسِنِينَ ﴿134﴾

وَٱلَّذِينَ إِذَا فَعَلُوا۟ فَٰحِشَةً أَوْ ظَلَمُوٓا۟ أَنفُسَهُمْ ذَكَرُوا۟ ٱللَّهَ فَٱسْتَغْفَرُوا۟ لِذُنُوبِهِمْ وَمَن يَغْفِرُ ٱلذُّنُوبَ إِلَّا ٱللَّهُ وَلَمْ يُصِرُّوا۟ عَلَىٰ مَا فَعَلُوا۟ وَهُمْ يَعْلَمُونَ ﴿135﴾

أُو۟لَٰٓئِكَ جَزَآؤُهُم مَّغْفِرَةٌ مِّن رَّبِّهِمْ وَجَنَّٰتٌ تَجْرِى مِن تَحْتِهَا ٱلْأَنْهَٰرُ خَٰلِدِينَ فِيهَا ۚ وَنِعْمَ أَجْرُ ٱلْعَٰمِلِينَ ﴿136﴾

قَدْ خَلَتْ مِن قَبْلِكُمْ سُنَنٌ فَسِيرُوا۟ فِى ٱلْأَرْضِ فَٱنظُرُوا۟ كَيْفَ كَانَ عَٰقِبَةُ ٱلْمُكَذِّبِينَ ﴿137﴾

هَٰذَا بَيَانٌ لِّلنَّاسِ وَهُدًى وَمَوْعِظَةٌ لِّلْمُتَّقِينَ ﴿138﴾

وَلَا تَهِنُوا۟ وَلَا تَحْزَنُوا۟ وَأَنتُمُ ٱلْأَعْلَوْنَ إِن كُنتُم مُّؤْمِنِينَ ﴿139﴾

(140) మీకు గాయాలు తగిలినట్లే అవిశ్వాసులకూ గాయాలయ్యాయి. ఈ దినాలను మేము ప్రజలలో త్రిప్పుతూ ఉంటాము. మనస్ఫూర్తిగా విశ్వసించిన వారెవరో కూడ అల్లాహ్ తెలుసుకోగోరుతున్నాడు. ఇంకా మీలో నుండియే కొందరిని సాక్షులుగా కూడ చేయగోరుతున్నాడు. అల్లాహ్ దుర్మార్గులను ఇష్టపడడు.

(141) ఈ పరీక్ష ద్వారా ఆయన విశ్వాసులను పవిత్రులుగా చేసి ఏరివేసి అవిశ్వాసులను సర్వనాశనం చేయాలని కూడ కోరుతున్నాడు. (142) స్వర్గంలో ఊరికే ప్రవేశించగలమని భావిస్తున్నారా? మీలో జిహాద్ చేసేవారెవరో, ఓపికపట్టేవారెవరో ఇంకా అల్లాహ్ చూడలేదే? (143) ఇంతకు పూర్వం అయితే మీరు మరణం (షహాదత్ – అమరగతి) మీకు దక్కాలని కోరుతూ ఉండేవారు. కనుక ఇప్పుడు మీరు దానిని (ఉహద్ యుద్ధంలో) కళ్ళారా చూశారు.

(144) ముహమ్మద్ (స) ఒక ప్రవక్తయే కదా! ఆయనకు పూర్వం కూడా ఎందరో ప్రవక్తలు గతించారు. ఆయన మరణిస్తే లేక చంపబడితే మరి మీరు వెనుదిరుగుతారా? ఇస్లాంను విడిచిపెడతారా? ఎవరయినా వెనుదిరిగి పోయినందువల్ల అల్లాహ్‌కు ఏమీ నష్టం కలిగించలేడు. కృతజ్ఞులయిన వారికి అల్లాహ్ మంచి ప్రతిఫలం అనుగ్రహిస్తాడు.

(145) ఏ వ్యక్తి అయినా అల్లాహ్ అనుమతి లేనిదే ఎన్నటికీ మరణించలేడు. మరణ సమయం వ్రాసిపెట్టి ఉంది. ప్రపంచంలోనే ప్రతిఫలం ఆశించి పనిచేసిన వానికి మేము ప్రపంచంలోనే ప్రతిఫలం ఇచ్చేస్తాము. ఇక పరలోకంలో ప్రతిఫలం కోరే వానికి పరలోకంలో ఇస్తాము. కృతజ్ఞులయిన వారికి అతి త్వరలో మేము మంచి ప్రతిఫలం ఇస్తాము.

إِنْ يَمْسَسْكُمْ قَرْحٌ فَقَدْ مَسَّ الْقَوْمَ قَرْحٌ
مِّثْلُهُ ۚ وَتِلْكَ الْأَيَّامُ نُدَاوِلُهَا بَيْنَ النَّاسِ ۚ
وَلِيَعْلَمَ اللَّهُ الَّذِينَ آمَنُوا وَيَتَّخِذَ مِنْكُمْ
شُهَدَاءَ ۗ وَاللَّهُ لَا يُحِبُّ الظَّالِمِينَ ﴿140﴾
وَلِيُمَحِّصَ اللَّهُ الَّذِينَ آمَنُوا وَيَمْحَقَ
الْكَافِرِينَ ﴿141﴾
أَمْ حَسِبْتُمْ أَنْ تَدْخُلُوا الْجَنَّةَ وَلَمَّا يَعْلَمِ
اللَّهُ الَّذِينَ جَاهَدُوا مِنْكُمْ وَيَعْلَمَ
الصَّابِرِينَ ﴿142﴾
وَلَقَدْ كُنْتُمْ تَمَنَّوْنَ الْمَوْتَ مِنْ قَبْلِ أَنْ
تَلْقَوْهُ فَقَدْ رَأَيْتُمُوهُ وَأَنْتُمْ تَنْظُرُونَ ﴿143﴾ ع 14 14 5
وَمَا مُحَمَّدٌ إِلَّا رَسُولٌ ۚ قَدْ خَلَتْ مِنْ قَبْلِهِ
الرُّسُلُ ۚ أَفَإِنْ مَاتَ أَوْ قُتِلَ انْقَلَبْتُمْ
عَلَىٰ أَعْقَابِكُمْ ۚ وَمَنْ يَنْقَلِبْ عَلَىٰ عَقِبَيْهِ
فَلَنْ يَضُرَّ اللَّهَ شَيْئًا ۗ وَسَيَجْزِي اللَّهُ
الشَّاكِرِينَ ﴿144﴾
وَمَا كَانَ لِنَفْسٍ أَنْ تَمُوتَ إِلَّا بِإِذْنِ اللَّهِ
كِتَابًا مُؤَجَّلًا ۗ وَمَنْ يُرِدْ ثَوَابَ الدُّنْيَا نُؤْتِهِ
مِنْهَا ۚ وَمَنْ يُرِدْ ثَوَابَ الْآخِرَةِ نُؤْتِهِ مِنْهَا ۚ
وَسَنَجْزِي الشَّاكِرِينَ ﴿145﴾

وَكَاَيِّنۡ مِّنۡ نَّبِىٍّ قٰتَلَ ۙ مَعَهٗ رِبِّيُّوۡنَ كَثِيۡرٌ ۚ
فَمَا وَهَنُوۡا لِمَاۤ اَصَابَهُمۡ فِىۡ سَبِيۡلِ اللّٰهِ وَمَا
ضَعُفُوۡا وَمَا اسۡتَكَانُوۡا ؕ وَاللّٰهُ يُحِبُّ
الصّٰبِرِيۡنَ ﴿146﴾
وَمَا كَانَ قَوۡلَهُمۡ اِلَّاۤ اَنۡ قَالُوۡا رَبَّنَا اغۡفِرۡ لَنَا
ذُنُوۡبَنَا وَاِسۡرَافَنَا فِىۡۤ اَمۡرِنَا وَثَبِّتۡ اَقۡدَامَنَا
وَانۡصُرۡنَا عَلَى الۡقَوۡمِ الۡكٰفِرِيۡنَ ﴿147﴾
فَاٰتٰىهُمُ اللّٰهُ ثَوَابَ الدُّنۡيَا وَحُسۡنَ ثَوَابِ
الۡاٰخِرَةِ ؕ وَاللّٰهُ يُحِبُّ الۡمُحۡسِنِيۡنَ ﴿148﴾ 15 ع 5 6

(146) ఎందరో ప్రవక్తలు గతించారు. వారితో పాటు ఎందరో దైవభక్తులు జిహాద్‌లో పాల్గొన్నారు. దైవమార్గంలో వారికి ఎదురయిన కష్టాలకు వారు ధైర్యం కోల్పోనూ లేదు, బలహీనతా ప్రదర్శించలేదు. అధర్మం ముందు తలదించుకోనూ లేదు. ఇటువంటి నిలకడ చూపేవారినే అల్లాహ్ ఇష్టపడతాడు. (147) వారి దుఆ ఇదే, "ఓ మా ప్రభూ! మా పాపాలను క్షమించు. మా పనులలో పొరపాటు జరిగితే దానిని మన్నించు. మాకు నిలకడ ప్రసాదించు. అవిశ్వాసులకు వ్యతిరేకంగా మాకు సహాయం చెయ్యి." అందుకు వారికి ప్రపంచంలోనూ ప్రతిఫలం ఇచ్చాడు. ఇక పరలోకంలోని ప్రతిఫలం అయితే ఎంతో మంచిది. (148) అల్లాహ్ ఇటువంటి సదాచరణ చేసేవారిని ప్రేమిస్తాడు.

133 – 148 వివరణ :

ఆయత్‌ల సంబంధం : మునుపటి ఆయత్‌లలో అల్లాహ్ సహనం, తఖ్వాలను ప్రోత్సహించి బదరు యుద్ధంలో సహనం, తఖ్వాల కారణంగా విజయం లభించిందని అన్నాడు. ఇప్పుడు ఈ ఆయత్‌లలో ఉహద్ యుద్ధం గురించి ప్రస్తావించబడుతోంది. ఈ యుద్ధంలో ముస్లింలు విజయం అంచుల వరకూ చేరుకున్నారు. సహనం, తఖ్వాల లోటు కారణంగా ప్రవక్త, అమీరు (నాయకుని) అవిధేయత కారణంగా విజయం కాస్తా అపజయంగా మారిపోయింది.

మరో విషయం కూడ స్పష్టం చెయ్యబడింది. ప్రవక్త ఒక మానవుడే. అందువలన అతడు హత్య చేయబడనూవచ్చు. ఆయన మరణించనూవచ్చు. ప్రవక్త హత్య చేయబడినందువల్ల లేక మరణించినందువల్ల ముస్లింలు నిరాశచెంది పిరికితనం చూపకూడదు. దైవమార్గంలో జిహాద్‌ను కొనసాగించాలి. ఇస్లాం ధర్మాన్ని ఉన్నతం చేస్తూ ఉండాలి.

"వల్ కాజిమీనల్ గైజ వల్ ఆఫీన అనిన్నాస్". ఆయన (సల్లం) సెలవిచ్చారు : "పహిల్వాన్ (బలవంతుడు) అంటే ఒకరిని చిత్తుచేసేవాడు కాదు. వాస్తవంలో బలవంతుడు ఎవరంటే కోపం వచ్చినప్పుడు తనను తాను (తన స్వయాన్ని) అదుపులో ఉంచుకునేవాడే" (ముస్నద్ అహ్మద్ – హ.నెం.3444). సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లిం గ్రంథాలలో ఉంది – దైవప్రవక్త (స) సెలవిచ్చారు. "తన వారసుడి సొమ్మును తన సొమ్ము కంటే ఎక్కువ ప్రియతమంగా భావించేవాడు మీలో ఉన్నారా?" "ఎవరూ లేరు ప్రవక్తా!" అని ప్రజలు అన్నారు. దైవప్రవక్త (స) సెలవిచ్చారు, "మీరు మీ సొమ్ముకంటే మీ వారసుడి సొమ్ము కోరటం నేను గమనిస్తున్నాను. దైవమార్గంలో మీరు మీ జీవితకాలంలో ఖర్చు చేసినదే మీ సొమ్ము. మీరు వదలి వెళ్ళే సొమ్ము మీది కాదు. మీ వారసులది. కనుక మీరు దైవమార్గంలో తక్కువ ఖర్చు చేయడం, ఎక్కువ జమచేయడం, మీరు మీ సొమ్ముకంటే మీ వారసుల సొమ్మును అధికంగా ప్రేమిస్తున్నారనడానికి రుజువు." తిరిగి సెలవిచ్చారు, "మీరు ఎవరిని బలవంతునిగా భావిస్తున్నారు?" ప్రజలు అన్నారు, "హుజూర్, ఎవరినయితే కుస్తీలో చిత్తు చేయలేమో అతడే." ఆయన (స) సెలవిచ్చారు, "కాదు, కోపం వచ్చినప్పుడు తన

| | |
|---|---|
| (149) విశ్వాసులారా! మీరు గనక అవిశ్వాసుల మాట వింటే వారు మిమ్మల్ని (ఇస్లాం నుండి) వెనక్కి మరలిస్తారు. మీరు నష్టపోతారు. | يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا۟ إِن تُطِيعُوا۟ ٱلَّذِينَ كَفَرُوا۟ يَرُدُّوكُمْ عَلَىٰٓ أَعْقَٰبِكُمْ فَتَنقَلِبُوا۟ خَٰسِرِينَ ﴿149﴾ |
| (150) వాస్తవానికి అల్లాహ్‌యే మీ రక్షకుడు. ఆయన అందరికన్నా గొప్ప సహాయకుడు. | بَلِ ٱللَّهُ مَوْلَىٰكُمْ ۖ وَهُوَ خَيْرُ ٱلنَّٰصِرِينَ ﴿150﴾ |
| (151) అతి త్వరలో మేము అవిశ్వాసుల హృదయాలలో మీ పట్ల భయం కలిగిస్తాము. ఎందుకంటే వారు ఎటువంటి ఆధారమూ చూపని వారిని అల్లాహ్‌కు సాటి కల్పించారు. వారి నివాసం నరకం. ఆ దుష్టుల నివాసం బహుచెడ్డది. | سَنُلْقِى فِى قُلُوبِ ٱلَّذِينَ كَفَرُوا۟ ٱلرُّعْبَ بِمَآ أَشْرَكُوا۟ بِٱللَّهِ مَا لَمْ يُنَزِّلْ بِهِۦ سُلْطَٰنًا ۖ وَمَأْوَىٰهُمُ ٱلنَّارُ ۚ وَبِئْسَ مَثْوَى ٱلظَّٰلِمِينَ ﴿151﴾ |

ఆవేశాన్ని అదుపులో ఉంచుకునేవాడే వాస్తవానికి పహిల్వాన్." (ముస్లిం – హ.నెం.4724) ఒక ఉల్లేఖనంలో ఇలానూ ఉంది, ఆయన (స) "నిరుపేద ఎవరో తెలుసా?" అని దర్యాప్తు చేశారు. ప్రజలు జవాబిచ్చారు, "తమ దగ్గర సొమ్ము లేనివాడే నిరుపేద" అన్నారు. దానికి ఆయన (స) "తన సొమ్మును తన జీవిత కాలంలో దైవమార్గంలో ఖర్చు చెయ్యనివాడే" అని అన్నారు. (ముస్నద్ అహ్మద్)

హజ్రత్ హారిస బిన్ ఖుదామ (రజి), సాదీ (రజి) దైవప్రవక్త (స) సమక్షంలో హాజరయి, "హుజూర్! నాకు లాభం కలిగించే విషయం చెప్పండి, దానిని నేను గుర్తుంచుకునేలా అది ముక్తసరిగా ఉండాలి" అని విన్నవించుకున్నారు. ఆయన సల్లం పలికారు, "కోపగించుకోకు" తిరిగి అతడు అడిగాడు, ఆయన (స) తిరిగి ఇదే జవాబు ఇచ్చారు. ఎన్నోసార్లు అడిగాడు, అదే సమాధానం వచ్చింది. (ముస్నద్ అహ్మద్)

ఒక వ్యక్తి దైవప్రవక్త (స) తో, "నాకు నసియ్యత్ (ఉపదేశం) చెయ్యండి" అన్నాడు. ఆయన (స) సెలవిచ్చారు, "కోపగించుకోకు". ఆయన చెబుతున్న దానిపై నేను శ్రద్ధగా గమనిస్తే అన్ని చెడులకూ కేంద్రం కోపమేనని నాకు అర్థమయ్యింది (ముస్నద్ అహ్మద్). ఒక ఉల్లేఖనంలో ఉంది, అబూజర్ (రజి)గారికి కోపం వస్తే ఆయన (స) కూర్చుండిపొయ్యారు. తర్వాత శరీరాన్ని నేలకు వాల్చారు. ఆయనకు ఇదేమిటి అని అడిగినప్పుడు ఆయన బదులిచ్చారు. "నేను దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం నుండి విన్నాను, "కోపం వచ్చినప్పుడు నిలబడి ఉంటే కూర్చుండిపో, దానివల్ల కూడా కోపం తగ్గకపోతే పడుకో" అని అన్నారు. (ముస్నద్ అహ్మద్)

ముస్నద్ అహ్మద్‌లోని ఒక ఉల్లేఖనంలో ఉంది, "ఉర్వ బిన్ ముహమ్మద్‌కు కోపం వచ్చింది. ఆయన ఉజూ చేయడానికి కూర్చున్నారు. నేను నా గురువుల ద్వారా ఈ హదీసు విన్నాను. దైవప్రవక్త (స) సెలవిచ్చారు – "కోపం షైతాను తరఫు నుండి ఉంది. షైతాను అగ్నితో పుట్టించబడ్డాడు. నిప్పుని ఆర్పేది నీరు, కనుక నీవు కోపం వచ్చినప్పుడు ఉజూ చెయ్యడానికి కూర్చో." దైవప్రవక్త (స) ఈ విధంగా కూడా సెలవిచ్చారు, "చేతిలో డబ్బులేనివాడికి వ్యవధి నిచ్చినా లేక తన అప్పును మాఫీ చేసేసిన వానికి అల్లాహ్ నరకం నుండి విముక్తి ప్రసాదిస్తాడు." (తఫ్సీర్ ఇబ్నె కసీర్ నాలుగవ పారా 1వ భాగం, 36వ పేజీ, ఆలి ఇమ్రాన్)

وَلَقَدْ صَدَقَكُمُ اللّٰهُ وَعْدَهٗٓ اِذْ تَحُسُّوْنَهُمْ بِاِذْنِهٖ ۚ حَتّٰٓى اِذَا فَشِلْتُمْ وَتَنَازَعْتُمْ فِى الْاَمْرِ وَعَصَيْتُمْ مِّنْۢ بَعْدِ مَآ اَرٰىكُمْ مَّا تُحِبُّوْنَ ؕ مِنْكُمْ مَّنْ يُّرِيْدُ الدُّنْيَا وَمِنْكُمْ مَّنْ يُّرِيْدُ الْاٰخِرَةَ ۚ ثُمَّ صَرَفَكُمْ عَنْهُمْ لِيَبْتَلِيَكُمْ ۚ وَلَقَدْ عَفَا عَنْكُمْ ؕ وَاللّٰهُ ذُوْ فَضْلٍ عَلَى الْمُؤْمِنِيْنَ ﴿152﴾

(152) నిస్సందేహంగా అల్లాహ్ మీకు చేసిన వాగ్దానాన్ని నిజం చేసి చూపాడు. మీరు (ఉహద్ మైదానంలో) అల్లాహ్ ఆదేశం ప్రకారం కాఫిర్లను బాగా అంతం చేస్తున్నప్పుడు, మీరు పిరికితనం చూపారు. (ప్రవక్త) ఆదేశం విషయంలో కలహించుకోసాగారు. మీకు ఇష్టమైన వస్తువు (యుద్ధప్రాప్తి) కంటబడిన తర్వాత మీరు (ఆయన) పట్ల అవిధేయులయ్యారు. మీలో కొందరు ప్రపంచాన్ని కోరేవారు ఉన్నారు. మరికొందరు పరలోకాన్ని కోరేవారు ఉన్నారు. అల్లాహ్ మిమ్మల్ని పరీక్షించాలని అవిశ్వాసులకు బదులుగా మీకు ఓటమినిచ్చాడు, నిస్సందేహంగా అల్లాహ్ మీ తప్పిదాన్ని మన్నించాడు. ఆయన విశ్వాసుల పట్ల గొప్ప దయగలవాడు.

اِذْ تُصْعِدُوْنَ وَلَا تَلْوٗنَ عَلٰٓى اَحَدٍ وَّالرَّسُوْلُ يَدْعُوْكُمْ فِىْٓ اُخْرٰىكُمْ فَاَثَابَكُمْ غَمًّۢا بِغَمٍّ لِّكَيْلَا تَحْزَنُوْا عَلٰى مَا فَاتَكُمْ وَلَا مَآ اَصَابَكُمْ ؕ وَاللّٰهُ خَبِيْرٌۢ بِمَا تَعْمَلُوْنَ ﴿153﴾

(153) ఉహద్ యుద్ధం నుండి మీరు పారిపోతున్నప్పుడు, ఎవరి వంకా తిరిగి చూడకుండా ఉన్నారు. వాస్తవానికి దైవప్రవక్త మీ వెనుక నుండి మిమ్మల్ని పిలుస్తున్నాడు. తిరిగి అల్లాహ్ మీకు దుఃఖంపై దుఃఖం కలిగించాడు. మీ చేతి నుండి జారిపోయే దాని విషయంలో దుఃఖించరాదనీ మీపై వచ్చిపడే ఆపద విషయంలో దుఃఖించరాదని. మీరు చేసే ఏ పనినయినా అల్లాహ్ బాగుగా ఎరిగి ఉన్నాడు.

149 – 158 వివరణ :

ఆయత్‌ల మధ్య సంబంధం : మునుపటి వాక్యాలలో ఉహద్ యుద్ధం గురించి చెప్పబడింది. ఇప్పుడీ ఆయత్‌లలో ముస్లింల వైఫల్యానికి కారణాలు విశ్లేషించబడుతున్నాయి.

వివరణ : ఇక్కడ అల్లాహ్ తెలియజేస్తున్నాడు – ఉహద్ యుద్ధ సందర్భంలోనూ అల్లాహ్ వాగ్దానం సత్యమయినదే. ఆయన విశ్వాసులయిన తన దాసులకు సహాయం చేస్తాడు. కాఫిర్లపై వారికి ఆధిక్యతనిస్తాడు. కనుక ఆయన మీకు మీ విరోధులపై ఆధిక్యత నిచ్చాడు. మీరు గనక విధేయత, ఆజ్ఞాపాలనకు కట్టుబడి ఉంటే, ప్రవక్తను అనుసరిస్తే అల్లాహ్ సహాయం చివరి వరకూ మీ వెంట మిగిలి ఉంటుంది. కాని, మీరు అవిధేయత చూపి మీ కేంద్రాన్ని విడిచిపెడితే అందుకు గద్దింపుగా దైవ సహాయం మీ నుండి లాక్కోబడుతుంది. పాచిక తిరగబడింది. (దాని వివరణ 121వ ఆయత్‌లో వచ్చింది. చూడగలరు). (తయ్‌సీరుర్రహ్మాన్ లిబయానుల్ ఖుర్ఆన్ 214వ పేజీ)

(154) తిరిగి ఆ దుఃఖం తర్వాత అల్లాహ్ మీలో కొందరిపై ప్రశాంతతను ప్రసాదించే కునికిపాటు కలిగించాడు. కొందరు తమ ప్రాణాలు దక్కించు కుంటే చాలని భావించిన వారు ఉన్నారు. వారు అల్లాహ్ గురించి అధర్మముగా అజ్ఞానకరమయిన అనుమానంలో పడ్డారు. "ఈ వ్యవహారంలో మా ప్రమేయం కూడా ఏదయినా ఉందా?" అని వారు అడుగుతూ ఉండేవారు. నిస్సందేహంగా అన్ని అధికారాలు అల్లాహ్ వద్ద ఉన్నాయి అని మీరు చెప్పివేయండి. వారు తమ మనస్సులలో దాచిపెట్టు కున్న దానిని మీ ముందు బహిర్గతం చేయరు. "ఈ వ్యవహారంలో మా ప్రమేయం ఉండి ఉంటే మేమిక్కడ దెబ్బతినే వాళ్ళం కాము" అని అంటారు. చెప్పండి, మీరు మీ ఇళ్ళల్లో ఉండి ఉన్నప్పటికీ చావు రాసి పెట్టబడి ఉన్నవాళ్ళు తప్పక వధ్యస్థలాలకు బయలుదేరి వస్తారు. మీ హృదయాలలో గుప్తంగా ఉన్న దాని నుండి, మీ మనస్సులలోని లోపాన్నుండి అల్లాహ్ వారిని పరీక్షించాలని, మిమ్మల్ని శుభ్రం చేయాలని. అల్లాహ్ మనసులలోని భావాలను సయితం బాగా ఎరుగు. (155) ఇరు సైన్యాలూ ఢీకొన్న నాడు మీలో ఓటమి చెందినవారి కొన్ని తప్పుల కారణంగా షైతాను వారి పాదాలను తడబడ చేశాడు. నిస్సందేహంగా అల్లాహ్ ఎంతో క్షమించేవాడు, మృదుస్వభావి. కనుక అల్లాహ్ వారిని క్షమించాడు. (156) విశ్వాసులారా! తమ సోదరులు ప్రయాణం లేక జిహాద్ కోసం బయలుదేరినప్పుడు, "వారు గనక మాతో ఉండి ఉంటే చనిపోయేవారూ కాదు, చంపబడేవారూ కాదు" అనే అవిశ్వాసుల మాదిరిగా అయిపోకండి. వారి ఇటువంటి మాటలను అల్లాహ్ వారి హృదయాలకు విచార కారకాలుగా చేసివేస్తాడు. అల్లాహ్యే సజీవులను మరణింప జేస్తాడు. మీరు చేస్తున్న పనులను అల్లాహ్ చూస్తూ ఉన్నాడు.

ثُمَّ اَنْزَلَ عَلَيْكُمْ مِّنْۢ بَعْدِ الْغَمِّ اَمَنَةً
نُّعَاسًا يَّغْشٰى طَآئِفَةً مِّنْكُمْ ۙ وَطَآئِفَةٌ قَدْ
اَهَمَّتْهُمْ اَنْفُسُهُمْ يَظُنُّوْنَ بِاللّٰهِ غَيْرَ الْحَقِّ
ظَنَّ الْجَاهِلِيَّةِ ؕ يَقُوْلُوْنَ هَلْ لَّنَا مِنَ الْاَمْرِ
مِنْ شَيْءٍ ؕ قُلْ اِنَّ الْاَمْرَ كُلَّهٗ لِلّٰهِ ؕ يُخْفُوْنَ فِيْۤ
اَنْفُسِهِمْ مَّا لَا يُبْدُوْنَ لَكَ ؕ يَقُوْلُوْنَ لَوْ كَانَ
لَنَا مِنَ الْاَمْرِ شَيْءٌ مَّا قُتِلْنَا هٰهُنَا ؕ قُلْ لَّوْ
كُنْتُمْ فِيْ بُيُوْتِكُمْ لَبَرَزَ الَّذِيْنَ كُتِبَ
عَلَيْهِمُ الْقَتْلُ اِلٰى مَضَاجِعِهِمْ ۚ وَلِيَبْتَلِيَ
اللّٰهُ مَا فِيْ صُدُوْرِكُمْ وَلِيُمَحِّصَ مَا فِيْ
قُلُوْبِكُمْ ؕ وَاللّٰهُ عَلِيْمٌۢ بِذَاتِ الصُّدُوْرِ ﴿154﴾
اِنَّ الَّذِيْنَ تَوَلَّوْا مِنْكُمْ يَوْمَ الْتَقَى الْجَمْعٰنِ ۙ
اِنَّمَا اسْتَزَلَّهُمُ الشَّيْطٰنُ بِبَعْضِ مَا كَسَبُوْا ۚ
وَلَقَدْ عَفَا اللّٰهُ عَنْهُمْ ؕ اِنَّ اللّٰهَ غَفُوْرٌ
حَلِيْمٌ ﴿155﴾ ع 16 7 7
يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَكُوْنُوْا كَالَّذِيْنَ كَفَرُوْا
وَقَالُوْا لِاِخْوَانِهِمْ اِذَا ضَرَبُوْا فِي الْاَرْضِ اَوْ
كَانُوْا غُزًّى لَّوْ كَانُوْا عِنْدَنَا مَا مَاتُوْا وَمَا
قُتِلُوْا ۚ لِيَجْعَلَ اللّٰهُ ذٰلِكَ حَسْرَةً فِيْ قُلُوْبِهِمْ ؕ
وَاللّٰهُ يُحْيٖ وَيُمِيْتُ ؕ وَاللّٰهُ بِمَا تَعْمَلُوْنَ
بَصِيْرٌ ﴿156﴾

| | |
|---|---|
| (157) మీరు గనక అల్లాహ్ మార్గంలో చంపబడితే లేక మీరే చనిపోతే మొత్తం మీద అల్లాహ్ మన్నింపు ఆయన కారుణ్యం, మీరు ప్రోగు చేస్తున్న వస్తువులన్నింటికంటే ఉత్తమం. | وَلَئِن قُتِلْتُمْ فِي سَبِيلِ اللَّهِ أَوْ مُتُّمْ لَمَغْفِرَةٌ مِّنَ اللَّهِ وَرَحْمَةٌ خَيْرٌ مِّمَّا يَجْمَعُونَ ﴿157﴾ |
| (158) మీరు చనిపోయినా, చంపబడినా మొత్తానికి మీరంతా అల్లాహ్ వైపునకే సమీకరించబడతారు. | وَلَئِن مُّتُّمْ أَوْ قُتِلْتُمْ لَإِلَى اللَّهِ تُحْشَرُونَ ﴿158﴾ |

ఈ బాధాకర సంఘటనల తర్వాత అల్లాహ్ తన ప్రవక్తకు తప్పక సహాయం చేస్తాడనీ వారి ఆశలన్నింటినీ తప్పక నెరవేరుస్తాడనీ నమ్మకం గల చిత్తశుద్ధిగల ముస్లింలపై శాంతి సూచకంగా ఒక కునుకును ఆవరింపజేశాడు. ఇమామ్ బుఖారీ, అబూ తల్హా (రజి) మాటను నకలు చేశారు. ఉహద్ మైదానంలో ప్రజలు బారులు తీరి ఉన్నారు. మాకు కునికిపాట్లు బాగా వచ్చాయి. నా కరవాలం నా చేతి నుండి జారిపోతుంటే తిరిగి దానిని పట్టుకున్నాను. తిర్మిజీ మాటలలో, అబూ తల్హా (రజి) అన్నారు, “నేను ఉహద్ మైదానంలో తల పైకెత్తి చూశాను. ప్రతి మనిషీ కునుకుపాటు కారణంగా వాలిపోయి ఉన్నాడు.”

ఫఖ్రుద్దీన్ రాజీ వ్రాశారు, కునికిపాట్ల వల్ల ఎన్నో లాభాలున్నాయి. ఒక ముఖ్య లాభం ఇస్లాం శత్రువులు ముస్లింలను ఒక్కసారిగా అంతం చేయడానికి సమాయత్తమయ్యారు. అందువల్ల నిద్రావస్థలో భద్రంగా, ప్రశాంతంగా ఉండటం అంటే అల్లాహ్ ఈ స్థితిలో కూడా వారికి సహాయకుడు అనడానికి అన్నింటికన్నా ముఖ్య సాక్ష్యం అయింది. దీని తప్పనిసరి పర్యవసానంగా అల్లాహ్ వాగ్దానంపై వారి నమ్మకం పెరిగిపోయింది. శత్రుభయం వారి హృదయాల నుండి తొలగిపోయింది.

కాని మునాఫిఖ్‌లకు కునికిపాటు రాలేదు. వారికి కేవలం తమను గురించి బెంగ మాత్రమే ఉంది. వారికి తమ ధర్మం గురించి పట్టలేదు, తమ ప్రవక్త గురించీ పట్టలేదు. సహాబాక్రామ్ గురించీ పట్టలేదు. భయం, కలవరం, బెంగ కారణంగా వారికి నిద్ర ఎలా పడుతుంది? వారు అల్లాహ్ గురించి దురనుమానాలు ఆరంభించారు. ఇక ఇస్లాం మరియు ముస్లింల పని అయిపోయిందన్న దురభిప్రాయానికి లోనయ్యారు. మునాఫిక్‌ల నుండి అనుమానం, అపోహ తప్ప మరేమీ ఆశించబడలేదు. మునాఫిఖ్‌లు తమ అపోహను వ్యక్తం చేస్తూ అన్నారు, “మా మాట ఎక్కడ చెలామణి అవుతుంది? మా మాట విని ఉండి వుంటే ఈ రోజు ఈ పరిస్థితి దాపురించేది కాదు.”

ఇది అబ్దుల్లా బిన్ ఉబై బిన్ సలూల్‌ను దృష్టిలో పెట్టుకుని చెప్పబడింది. యుద్ధానికి మదీనా నుండి బయలుదేరడానికి ముందు, నగరంలోపలే ఉండి శత్రువుల నుండి రక్షించుకుందాం అని అతను సలహా ఇచ్చాడు. అందుచేత ఖజ్‌రజ్‌కు చెందిన చాలామంది వధించబడ్డారన్న కబురు అందినప్పుడు, వాడు ముస్లింలలో గందరగోళం వ్యాపింప చేయడానికి అన్నాడు, “మా మాట ఎవరు పట్టించుకుంటారు? ముహమ్మద్ గనుక మా మాట విని ఉంటే ఇంతమంది వధింపబడేవారు కాదు.” దీనికి అల్లాహ్ జవాబిచ్చాడు, “మీరూ వధించబడిన వారందరూ ఇళ్ళనుండి బయలుదేరకూడదన్న విషయాన్ని ఒప్పుకుంటే, లౌహెమహ్‌ఫూజ్ (ఆకాశంలో ఒక సురక్షిత స్థానం)లో వధించబడటం (ఎవరి చావు) వ్రాసిపెట్టబడి ఉందో వారు తమ ఇళ్ళను వదలి వధ్యస్థానాలకు తప్పక చేరుకుంటారు. మరణం విధింపచేయడానికి అల్లాహ్ వారిని వారి ఇళ్ళ నుండి బయలుదేరి అక్కడకు చేరుకోవాలన్న అభిప్రాయాన్ని వారికి కలిగిస్తాడు.

ఇంతవరకూ జరిగిన ఈ విషయంలో ఎన్నో మర్మాలు ఉన్నాయి. వాటిని అల్లాహ్‌యే బాగా ఎరుగు. ఒక

فَبِمَا رَحْمَةٍ مِّنَ اللّٰهِ لِنْتَ لَهُمْ ۚ وَلَوْ كُنْتَ فَظًّا
غَلِيْظَ الْقَلْبِ لَانْفَضُّوْا مِنْ حَوْلِكَ ۖ فَاعْفُ
عَنْهُمْ وَاسْتَغْفِرْ لَهُمْ وَشَاوِرْهُمْ فِي الْاَمْرِ ۚ
فَاِذَا عَزَمْتَ فَتَوَكَّلْ عَلَى اللّٰهِ ؕ اِنَّ اللّٰهَ يُحِبُّ
الْمُتَوَكِّلِيْنَ ﴿159﴾

اِنْ يَّنْصُرْكُمُ اللّٰهُ فَلَا غَالِبَ لَكُمْ ۚ وَاِنْ
يَّخْذُلْكُمْ فَمَنْ ذَا الَّذِيْ يَنْصُرُكُمْ مِّنْ بَعْدِهٖ ؕ
وَعَلَى اللّٰهِ فَلْيَتَوَكَّلِ الْمُؤْمِنُوْنَ ﴿160﴾
وَمَا كَانَ لِنَبِيٍّ اَنْ يَّغُلَّ ؕ وَمَنْ يَّغْلُلْ يَاْتِ بِمَا
غَلَّ يَوْمَ الْقِيٰمَةِ ۚ ثُمَّ تُوَفّٰى كُلُّ نَفْسٍ مَّا
كَسَبَتْ وَهُمْ لَا يُظْلَمُوْنَ ﴿161﴾
اَفَمَنِ اتَّبَعَ رِضْوَانَ اللّٰهِ كَمَنْ بَآءَ بِسَخَطٍ مِّنَ
اللّٰهِ وَمَاْوٰىهُ جَهَنَّمُ ؕ وَبِئْسَ الْمَصِيْرُ ﴿162﴾
هُمْ دَرَجٰتٌ عِنْدَ اللّٰهِ ؕ وَاللّٰهُ بَصِيْرٌ ۢ بِمَا
يَعْمَلُوْنَ ﴿163﴾

(159) (ఓ ప్రవక్తా!) వారి పట్ల మీరు మృదు స్వభావి కావటం ఎంత గొప్ప అల్లాహ్ కారుణ్యం. మీరు గనక కఠిన స్వభావి, కరకు హృదయం కలవారు అయినట్లయితే వీరంతా మీ వద్ద నుండి చెల్లాచెదురు అయిపోయేవారే. కాబట్టి వీరిని క్షమించండి. వారి క్షమాభిక్ష కోసం అర్థించండి. పనులలో వారిని సంప్రదించండి. ఇక మీరు పక్కా నిర్ణయం తీసుకుంటే అల్లాహ్‌పై దృఢ నమ్మకం ఉంచండి. నిస్సందేహంగా ఆయన దృఢ నమ్మకం ఉంచేవారిని ఇష్టపడతాడు. (160) అల్లాహ్ గనుక మీకు సహాయపడితే మీపై ఎవరూ ఆధిక్యత పొందలేరు. ఆయనే గనుక మిమ్మల్ని పట్టించుకోకపోతే ఆయన తర్వాత మీకు సహాయం చేయగల వారెవ్వరు? కనుక విశ్వాసులు అల్లాహ్‌నే నమ్ముకోవాలి. (161) ఒక ప్రవక్త నమ్మకద్రోహం చేయటమనేది జరగని పని. ద్రోహం చేసినవాడు ఖియామత్ రోజున తాను అపహరించిన వస్తువుతో సహా హాజరవుతాడు. ఇంకా ప్రతి వ్యక్తికీ అతడి సంపాదన యొక్క పూర్తి ప్రతిఫలం ఇవ్వబడుతుంది. ఎవరిపైనా దౌర్జన్యం చేయబడదు. (162) దైవసమ్మతి ప్రకారం నడుచుకునేవాడు, దైవాగ్రహంలో చుట్టుముట్టబడి, నరకం నివాసం కాగల వాని వలె అవుతాడా? ఆ నరకం బహుచెడ్డ నివాసం.

(163) వారికోసం అల్లాహ్ వద్ద వివిధ తరగతులు ఉన్నాయి. వారు అమలు చేస్తున్నదంతా ఆయన బాగా చూస్తున్నాడు.

మర్మం ఏమిటంటే చిత్తశుద్ధి గల ముస్లింల నిస్వార్థత, కపటుల (మునాఫిఖ్‌ల) కాపట్యం వెల్లడి కావటం. ఇటువంటి పరిస్థితులను అధిగమించిన తర్వాత విశ్వాసిలోని విశ్వాసం పెరిగిపోతుంది. కపటుల శరీరం మరియు వారి నోటి నుండి అసహనం, కలవరం, ఆందోళనలే వ్రెళ్ళగ్రక్కబడతాయి.

ఇందులో మరొక మర్మం ఇది కూడ ఉంది. పరీక్షా దశలను దాటుకుని విశ్వాసి షైతానీ దురాలోచనలను ప్రతిఘటించాలి. మత్తు వదలాలి. ఈమాన్, ఇస్లాం, తఖ్వాలకు వ్యతిరేకమయిన వాతావరణాన్ని వదలిపెట్టాలి.

لَقَدْ مَنَّ اللّٰهُ عَلَى الْمُؤْمِنِيْنَ اِذْ بَعَثَ فِيْهِمْ
رَسُوْلًا مِّنْ اَنْفُسِهِمْ يَتْلُوْا عَلَيْهِمْ اٰيٰتِهٖ
وَيُزَكِّيْهِمْ وَيُعَلِّمُهُمُ الْكِتٰبَ وَالْحِكْمَةَ ۚ
وَاِنْ كَانُوْا مِنْ قَبْلُ لَفِيْ ضَلٰلٍ مُّبِيْنٍ ﴿164﴾

(164) నిస్సందేహంగా విశ్వాసులకు అల్లాహ్ ఎంతో మేలు చేశాడు. వారి మధ్యకు వారిలో నుండి ఒక ప్రవక్తను ప్రభవింపజేశాడు. ఆయన వారికి అల్లాహ్ ఆయత్‌లను చదివి వినిపిస్తాడు. వారిని సంస్కరిస్తాడు. వారికి గ్రంథం, వివేకాల శిక్షణనిస్తాడు. వీరయితే ఇంతకు ముందు స్పష్టమయిన అజ్ఞానంలో పడి ఉండేవారు.

اَوَلَمَّآ اَصَابَتْكُمْ مُّصِيْبَةٌ قَدْ اَصَبْتُمْ
مِّثْلَيْهَا ۙ قُلْتُمْ اَنّٰى هٰذَا ۗ قُلْ هُوَ مِنْ عِنْدِ
اَنْفُسِكُمْ ۗ اِنَّ اللّٰهَ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ﴿165﴾

(165) మీపై విపత్తు వచ్చినప్పుడు, "ఇది ఎక్కడ్నించి వచ్చింది" అని గగ్గోలు పెడతారు. వాస్తవానికి ఇంతకు రెట్టింపు ప్రతాపాన్ని అవిశ్వాసులపై మీరు ప్రదర్శించి ఉన్నారు. ఈ విపత్తు మీరు స్వయంగా తెచ్చుకున్నదే. నిస్సందేహంగా అల్లాహ్ ప్రతి దానిపై అధికారం గలవాడు.

وَمَآ اَصَابَكُمْ يَوْمَ الْتَقَى الْجَمْعٰنِ فَبِاِذْنِ اللّٰهِ
وَلِيَعْلَمَ الْمُؤْمِنِيْنَ ۙ ﴿166﴾

(166) ఇరు సైన్యాల మధ్య తీవ్ర పోరాటం జరిగిన రోజు మీకు కలిగిన నష్టం అల్లాహ్ ఆజ్ఞతోనే కలిగింది. అల్లాహ్ విశ్వాసులను గుర్తించాలని,

وَلِيَعْلَمَ الَّذِيْنَ نَافَقُوْا ۚ وَقِيْلَ لَهُمْ تَعَالَوْا
قَاتِلُوْا فِيْ سَبِيْلِ اللّٰهِ اَوِ ادْفَعُوْا ۗ قَالُوْا لَوْ
نَعْلَمُ قِتَالًا لَّا اتَّبَعْنٰكُمْ ۗ هُمْ لِلْكُفْرِ
يَوْمَئِذٍ اَقْرَبُ مِنْهُمْ لِلْاِيْمَانِ ۚ يَقُوْلُوْنَ
بِاَفْوَاهِهِمْ مَّا لَيْسَ فِيْ قُلُوْبِهِمْ ۗ وَاللّٰهُ اَعْلَمُ
بِمَا يَكْتُمُوْنَ ﴿167﴾

(167) కపటులెవరో కూడా తెలుసుకోదలిచాడు. "రండి, దైవమార్గంలో జిహాద్ చేయండి లేక (మదీనా పట్టణాన్ని) రక్షించుకోండి" అని అనబడినప్పుడు వారు, "మాకు పోరాటమే గనుక తెలిస్తే తప్పక మిమ్మల్ని అనుసరించేవాళ్ళం" అన్నారు. ఆ రోజున వారు విశ్వాసానికంటే తిరస్కారానికే బాగా దగ్గరయ్యారు. వారు తమ హృదయాలలో లేని విషయాన్ని నోటితో పలికేవారు. వాస్తవానికి వారు దాచిపెడుతున్న దానిని అల్లాహ్ బాగా ఎరుగు.

اَلَّذِيْنَ قَالُوْا لِاِخْوَانِهِمْ وَقَعَدُوْا لَوْ اَطَاعُوْنَا
مَا قُتِلُوْا ۗ قُلْ فَادْرَءُوْا عَنْ اَنْفُسِكُمُ
الْمَوْتَ اِنْ كُنْتُمْ صٰدِقِيْنَ ﴿168﴾

(168) తాము వెనుక ఉండిపోయినది గాక, తమ సోదరులతో, "మా మాట గనక వినివుంటే దెబ్బతినే వారు కాదు" అని అనసాగినవారు వీరే. చెప్పండి మీరీ విషయంలో సత్యవంతులు అయినట్లయితే మరణాన్ని తప్పించుకొని చూపండి.

159 – 168 వివరణ

ఆయత్‌ల మధ్య సంబంధం :

మునుపటి ఆయత్‌లలో ఉహద్ యుద్ధం గురించిన ప్రస్తావన ఉంది. ఈ ఆయత్‌లలో ముస్లింలకు, దైవప్రవక్త (స)కు కలిగిన దుఃఖం, విచారాలను గురించి వివరించబడింది. ఇంకా దైవప్రవక్త (స) మృదువైఖరి, ఆయన (స) గుణగణాలు వివరించబడ్డాయి.

161వ ఆయత్ వివరణ : ముస్లిం సమాజాన్ని సంబోధించినప్పుడు ఇస్లాం ప్రవక్త అవలంబించే విధానం, ప్రతి విషయంలో మీతో సంప్రదిస్తున్నప్పుడు ఆ ఆదేశాలను నిర్ణయాలను తు.చ. తప్పకుండా అనుసరించడం మీ బాధ్యత కావాలి. ఆయన దైవప్రవక్త, అల్లాహ్ సృష్టితాల నాయకత్వ బాధ్యతలు నెరవేర్చడంలో దైవప్రవక్త ఎన్నటికీ ఎటువంటి లోటూ చేయడు.

ప్రపంచంలో సత్యవంతుడయిన వ్యక్తి జీవితం అసత్యవంతునితో పోల్చినప్పుడు వింతగా ఉంటుంది. ఒక దుర్వర్తనుడయిన వ్యక్తి తనను తాను ఎంత సచ్ఛీలుడుగా ప్రదర్శించుకున్నప్పటికీ కల్పితం ఎన్నటికీ కల్పితమే. ఏదో ఒక మాటలో వాడి అసలు రూపం బయటపడుతుంది. ఆయత్‌ల పఠనం, హృదయాల సంస్కరణ, గ్రంథం వివేకాల శిక్షణ ఏ వ్యక్తిలో వుంటాయో, నాయకత్వ బాధ్యతల నిర్వహణలో ఆయన వల్ల ఏదయినా లోటు జరగటం ఎలా సాధ్యం?

ఆయత్ 165 : ఉహద్ యుద్ధ వ్యవహారంలో చిత్తశుద్ధిగల ముస్లింలతో మునాఫిఖ్ (కపటు)లు కలిసి మెలిసే జీవించడం, కపటులకు ఒక నిర్ణయాత్మక పరీక్ష. ఈ సందర్భంగా వారి కాపట్యం పూర్తిగా బహిరంగమయిపోయింది. యుద్ధం ఆరంభంలో సలహా సంప్రదింపులు మొదలుకొని యుద్ధం తర్వాత వరకు వారు కుటిలత్వానికి లోను కాకుండా ఉన్న సందర్భం ఏదీ లేదు. నగరం వెలుపలికి వచ్చి, శత్రువులను ఎదుర్కోవాలని మెజారిటీ అభిప్రాయంతో నిర్ణయించబడినప్పుడు వీరు ప్రజలను తప్పుదోవ పట్టించనారంభించారు, నగరం వెలుపలకు వచ్చి పోరాడటం మృత్యుముఖంలోకి వెళ్ళడమే అన్నారు. సరే నగరాన్ని రక్షించుకోండి అని అనబడినప్పుడు రకరకాల సాకులు చూపనారంభించారు. “యుద్ధం చేయవలసిన పరిస్థితి వస్తుందని మేము అనుకోవడం లేదు. మేము గనక ఈ అభిప్రాయంతో ఉంటే తప్పక సన్నాహాలు చేసేవాళ్ళం.” ఆ తర్వాత ప్రజల బలహీనత, అవిధేయత కారణంగా విజయం లభించబోతూ అపజయం కలిగినప్పుడు వారికి దుర్మార్గం, ద్రోహం తలపెట్టడానికి క్రొత్త అవకాశం చేతికొచ్చింది. ఇదంతా మామాట వినకపోవడం వల్లనే వచ్చిందని ఒకసారి, ప్రతి నిత్యం పోరాటాల వల్ల ప్రయోజనం ఏముంది? శత్రువులతో రాజీ పడటంలోనే మేలు ఉందని మరోసారి చెప్పేవారు. అంటే ఏదోవిధంగా ముస్లింలలో నిరాశ, భయం పుట్టించడం, వారు ఏ విషయాన్నీ, సరిగ్గా నిర్ణయించుకోలేక పోయేలా చేయడం వీరి ఉద్దేశ్యం. ఉహద్ మైదానం నుండి వెనుతిరిగి పోతూ పోతూ వారు, “వచ్చే సంవత్సరం తిరిగి వస్తాం, అంతిమ నిర్ణయం చేసి మరీ వెళ్తాం” అన్నారు. మరుసటి సంవత్సరం ఆ సమయం వచ్చినప్పుడు ముస్లింలు సన్నాహాలతో బయటికి వచ్చారు. కాని శత్రువుల జాడలేదు. వారికి మక్కా నుండి బయలుదేరడానికి ధైర్యం చాలలేదు. ముస్లింలు కొన్నాళ్ళు వేచి ఉండి నిండు హృదయంతో విజయులయి తిరిగి వచ్చారు. కాని అవకాశం చిక్కినప్పుడల్లా కపటులు శత్రువులతో కలిసి అన్నివిధాలా దుర్మార్గాలకు పాల్పడ్డారు. భయపడిపోయిన కారణంగా అవమానం తమ భాగంలో రాకూడదని, ముస్లింల భాగంలో రావాలని, ముస్లింలు యుద్ధానికి సిద్ధపడే పరిస్థితి రాకూడదని శత్రువులు కోరుతున్నారు.

కాబట్టి ముస్లింలను భయభ్రాంతులకు గురిచేయడానికి మనుషులు పంపబడ్డారు. ఎన్నో పుకార్లను ప్రచారం చేశారు. కపటులు వాటిని వ్యాపింపచేయడానికి, ముస్లింలను యుద్ధ సన్నాహాలకు దూరంగా ఉంచాలనుకున్నారు.

وَلَا تَحْسَبَنَّ الَّذِيْنَ قُتِلُوْا فِيْ سَبِيْلِ اللّٰهِ
اَمْوَاتًا ؕ بَلْ اَحْيَآءٌ عِنْدَ رَبِّهِمْ يُرْزَقُوْنَ ۙ﴿169﴾
فَرِحِيْنَ بِمَآ اٰتٰىهُمُ اللّٰهُ مِنْ فَضْلِهٖ ۙ
وَيَسْتَبْشِرُوْنَ بِالَّذِيْنَ لَمْ يَلْحَقُوْا بِهِمْ مِّنْ
خَلْفِهِمْ ۙ اَلَّا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ
يَحْزَنُوْنَ ۘ﴿170﴾
يَسْتَبْشِرُوْنَ بِنِعْمَةٍ مِّنَ اللّٰهِ وَفَضْلٍ ۙ وَّاَنَّ
اللّٰهَ لَا يُضِيْعُ اَجْرَ الْمُؤْمِنِيْنَ ۚ۠﴿171﴾ 17 ع 16 8
اَلَّذِيْنَ اسْتَجَابُوْا لِلّٰهِ وَالرَّسُوْلِ مِنْ بَعْدِ مَآ
اَصَابَهُمُ الْقَرْحُ ۛؕ لِلَّذِيْنَ اَحْسَنُوْا مِنْهُمْ
وَاتَّقَوْا اَجْرٌ عَظِيْمٌ ۚ﴿172﴾
اَلَّذِيْنَ قَالَ لَهُمُ النَّاسُ اِنَّ النَّاسَ قَدْ
جَمَعُوْا لَكُمْ فَاخْشَوْهُمْ فَزَادَهُمْ اِيْمَانًا ۖۗ
وَّقَالُوْا حَسْبُنَا اللّٰهُ وَنِعْمَ الْوَكِيْلُ ﴿173﴾

(169) అల్లాహ్ మార్గంలో (షహీద్) అమరులయిన వారిని మృతులుగా భావించకండి. వారు సజీవులుగా ఉన్నారు. తమ ప్రభువు వద్ద నుండి ఉపాధి పొందుతున్నారు. (170) వారిపై కలుగుతున్న దైవానుగ్రహం పట్ల వారు ఎంతో సంతోషిస్తున్నారు. ఇంకా వారి వెనుక ఉన్నవారు, (అమరగతులయిన తర్వాత) ఇంకా తమను కలుసుకోని వారిపట్ల చాలా సంతోషిస్తారు. వారికి భయం కలుగదు. విచారానికీ గురి కారు. (171) వారిపై అల్లాహ్ తరపు నుండి లభిస్తున్న కారుణ్యం, బహుమానాలకు వారు సంతోషిస్తారు. నిస్సందేహంగా అల్లాహ్ విశ్వాసుల ప్రతిఫలాన్ని వృధా చెయ్యడు. (172) దెబ్బతిన్న తర్వాత కూడ దైవం మరియు దైవప్రవక్త ఆదేశానికి బద్ధులయినవారు, వారిలో సదాచార పరాయణులు, దైవభీతి కలవారు ఉన్నారు. వారికోసం బహు గొప్ప ప్రతిఫలం ఉంది. (173) వీరి (విశ్వాసుల)కి ప్రజలు "నిస్సందేహంగా మిమ్మల్ని ఎదిరించడానికి ప్రజలు ఒక పెద్ద సైన్యాన్ని తయారుచేశారు. కనుక వారికి భయపడండి" అని అన్నప్పుడు వారి విశ్వాసం మరింత పెరిగిపోయింది. "మాకయితే అల్లాహ్‌యే చాలు. ఆయన ఎంతో మంచి కార్యసాధకుడు" అని చెప్పసాగారు.

ఇక్కడ ఈ విషయాలన్నింటినీ సూచించడం జరిగింది. తమ కపట వైఖరిని విడనాడాలని, లేకుంటే అల్లాహ్ వారి ముఖాల నుండి కాపట్యపు ముసుగు తొలగించే పరిస్థితి వచ్చిపడిందని హెచ్చరిస్తూ కపటులకు ఆఖరి ఛాన్సు ఇవ్వబడింది.

ఈ ఆయత్‌లలో చూపబడిన కపటుల మానసిక స్థితి ఏమంత ప్రత్యేక స్థితి కాదు. సమాజంలోని బలహీనులు, కలవరపాటుకు గురయినవారు ఇటువంటి పరిస్థితినే కల్పిస్తారని శ్రద్ధగా గమనిస్తే తెలిసిపోతుంది.

ఆయత్ 168 : కపటుల కాపట్యం పూర్తిగా బట్టబయలైపోయింది. వారితో, "రండి, దైవమార్గంలో యుద్ధం చెయ్యండి లేదా నగరంలోనే ఉండి శత్రువుల దాడిని నిరోధించండి" అని చెప్పబడినప్పుడు, "యుద్ధం తప్పక జరుగుతుందని మాకు తెలిసి ఉంటే తప్పక మీకు తోడ్పడే వాళ్ళం" అని అనసాగారు. వారీ మాటలు అంటున్నప్పుడు వారు విశ్వాసానికన్నా తిరస్కారానికి బాగా చేరువలో ఉన్నారు. వాస్తవంగా, వారు తమ హృదయాలలో లేని విషయాన్ని నోటితో చెబుతున్నారు, వారు మనసులలో దాచుకున్న దానిని దైవం ఎరుగని వాడు కాదు.

కాని తమ సోదరుల పక్షంలో అంటారు, "మేం చెప్పినట్లు విని ఉంటే ఎన్నటికీ దెబ్బతినే వారు కాదు." (ఓ

| | |
|---|---|
| (174) వీరు దైవకృప, ఆయన వరాన్ని పొంది తిరిగి వచ్చారు. వారికి ఎటువంటి కష్టమూ కలుగలేదు. వారు దైవామోదాన్ని అనుసరించారు. అల్లాహ్ ఎంతో గొప్ప కృపాశీలి. (175) ఈ షైతానేకదా మిమ్మల్ని తన మిత్రుల (తిరస్కారుల సైన్యం) నుండి భయపెడుతూ ఉన్నాడు. కనుక మీరు విశ్వాసులు అయితే వాడికి భయపడకండి. కేవలం నాకు మాత్రమే భయపడండి. (176) (ఓ ప్రవక్తా!) తిరస్కారంలో వీరు కృషి చేస్తున్నారు. వీరి కార్యకలాపాలు నీకు విచారం కలిగించకూడదు సుమా! వీరు అల్లాహ్‌కు ఏమాత్రం నష్టం కలిగించలేరు. ఇటువంటి వారికి పరలోకంలో ఎటువంటి భాగమూ ఉండకూడదని అల్లాహ్ కోరుతున్నాడు. వారికోసం ఘోరాతి ఘోరమైన శిక్ష ఉంది. (177) విశ్వాసానికి బదులు తిరస్కారాన్ని ఖరీదు చేసినవారు అల్లాహ్ ధర్మానికి ఏమీ నష్టం కలిగించలేరు. వారి కోసం బాధాకరమైన శిక్ష ఉంటుంది. (178) మేము వారిపై పట్టును సడలిస్తున్నామని, ఇది వారికి ఉత్తమమని తిరస్కారులు ఎంతమాత్రం భావించకూడదు. నిస్సందేహంగా వారు అత్యధికంగా పాపాలు కూడగట్టుకోవాలని మాత్రమే వారిపై పట్టును సడలిస్తున్నాము. వారికి అవమానకరమయిన శిక్ష ఉంటుంది. | فَانْقَلَبُوْا بِنِعْمَةٍ مِّنَ اللّٰهِ وَفَضْلٍ لَّمْ يَمْسَسْهُمْ سُوْٓءٌ ۙ وَّاتَّبَعُوْا رِضْوَانَ اللّٰهِ ؕ وَاللّٰهُ ذُوْ فَضْلٍ عَظِيْمٍ ﴿174﴾ اِنَّمَا ذٰلِكُمُ الشَّيْطٰنُ يُخَوِّفُ اَوْلِيَآءَهٗ ۪ فَلَا تَخَافُوْهُمْ وَخَافُوْنِ اِنْ كُنْتُمْ مُّؤْمِنِيْنَ ﴿175﴾ وَلَا يَحْزُنْكَ الَّذِيْنَ يُسَارِعُوْنَ فِى الْكُفْرِ ۚ اِنَّهُمْ لَنْ يَّضُرُّوا اللّٰهَ شَيْـًٔا ؕ يُرِيْدُ اللّٰهُ اَلَّا يَجْعَلَ لَهُمْ حَظًّا فِى الْاٰخِرَةِ ۚ وَلَهُمْ عَذَابٌ عَظِيْمٌ ﴿176﴾ اِنَّ الَّذِيْنَ اشْتَرَوُا الْكُفْرَ بِالْاِيْمَانِ لَنْ يَّضُرُّوا اللّٰهَ شَيْـًٔا ۚ وَلَهُمْ عَذَابٌ اَلِيْمٌ ﴿177﴾ وَلَا يَحْسَبَنَّ الَّذِيْنَ كَفَرُوْٓا اَنَّمَا نُمْلِىْ لَهُمْ خَيْرٌ لِّاَنْفُسِهِمْ ؕ اِنَّمَا نُمْلِىْ لَهُمْ لِيَزْدَادُوْٓا اِثْمًا ۚ وَلَهُمْ عَذَابٌ مُّهِيْنٌ ﴿178﴾ |

ప్రవక్తా! నీవు చెప్పేయి) సరే! మీరు నిజంగా (ఈ ఉద్దేశ్యంలో) సత్యవంతులు అయితే మీకు ఎదురుగా మరణం వచ్చి నిల్చున్నప్పుడు దానిని బయటికి పంపెయ్యాలి. శాశ్వతంగా బ్రతికి ఉండాలి. (తర్జుమానుల్ ఖుర్‌ఆన్, మౌలానా అబుల్ కలాం ఆజాద్, 4వ పార, 392, 396వ పేజీలు)

169 – 180 ఆయత్‌ల వివరణ :

ఆయత్‌ల మధ్య సంబంధం:

మునుపటి ఆయత్‌లలో ఉహద్ యుద్ధం గురించిన వివరణ ఉంది. ఈ ఆయత్‌లలో షహీదుల (అమరగతి పొందినవారి) ప్రస్తావన ఉంది. వారు స్వర్గంలో ఎంత సుఖంగా ఉన్నారో, ఏమి కోరుతున్నారో వివరించబడింది.

https://teluguislam.net/quran/

مَا كَانَ اللّٰهُ لِيَذَرَ الْمُؤْمِنِيْنَ عَلٰى مَآ اَنْتُمْ
عَلَيْهِ حَتّٰى يَمِيْزَ الْخَبِيْثَ مِنَ الطَّيِّبِ ؕ وَمَا
كَانَ اللّٰهُ لِيُطْلِعَكُمْ عَلَى الْغَيْبِ وَلٰكِنَّ اللّٰهَ
يَجْتَبِىْ مِنْ رُّسُلِهٖ مَنْ يَّشَآءُ ۪ فَاٰمِنُوْا بِاللّٰهِ
وَرُسُلِهٖ ۚ وَاِنْ تُؤْمِنُوْا وَتَتَّقُوْا فَلَكُمْ اَجْرٌ
عَظِيْمٌ ﴿179﴾
وَلَا يَحْسَبَنَّ الَّذِيْنَ يَبْخَلُوْنَ بِمَآ اٰتٰهُمُ اللّٰهُ
مِنْ فَضْلِهٖ هُوَ خَيْرًا لَّهُمْ ؕ بَلْ هُوَ شَرٌّ لَّهُمْ ؕ
سَيُطَوَّقُوْنَ مَا بَخِلُوْا بِهٖ يَوْمَ الْقِيٰمَةِ ؕ وَلِلّٰهِ
مِيْرَاثُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ وَاللّٰهُ بِمَا
تَعْمَلُوْنَ خَبِيْرٌ ۧ ﴿180﴾ 18 ع 9 9

(179) ఇప్పుడు మీరు ఉన్న స్థితిలో అల్లాహ్ విశ్వాసులను ఉంచడు. పవిత్రులను అపవిత్రుల నుండి వేరుపరుస్తాడు. మీకు అగోచరముల గురించి తెలియజేయడం అల్లాహ్ విధానం కాదు. పైగా (ఇందుకోసం) తన ప్రవక్తల నుండి తాను కోరిన వారిని ఎన్నుకుంటాడు. కనుక అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తను విశ్వసించండి. మీరు గనక విశ్వసించి, అల్లాహ్‌కు భయపడుతూ ఉండినట్లయితే మీకు గొప్ప ప్రతిఫలం లభిస్తుంది. (180) అల్లాహ్ తన కృపవల్ల (సొమ్ము) ప్రసాదించినప్పటికీ, అందులో పిసినారితనం వహిస్తే, ఈ పిసినారితనం వారికి మంచిదని భావించకూడదు. పైగా అది వారికోసం ఎంతో చెడ్డది. వారు చూపుతున్న పిసినారితనం అంతిమ దినాన వారి పాలిట కంఠపాశం అవుతుంది. భూమీ ఆకాశాల వారసత్వం అల్లాహ్‌దే. మీరు చేస్తున్న దానిని అల్లాహ్ బాగుగా ఎరుగు.

169వ ఆయత్ : అమరగతి పొందినవారి ఈ జీవితం వాస్తవమైనదే. కాని, దాని గురించిన అవగాహన ప్రపంచ ప్రజలకు లేదు. (ఖుర్ఆన్ విశదపర్చినట్లుగా) మరి ఆ జీవితం యొక్క మతలబు ఏమిటి? కొందరేమో “గోరీలలో వారి ఆత్మలు త్రిప్పిపంపబడతాయి. అక్కడ వారు దైవానుగ్రహాల మాధుర్యాన్ని ఆస్వాదిస్తూ ఉంటారని” అంటారు. మరికొందరు “స్వర్గంలోని పూల సువాసనలు వారికి అందుతాయి. వాటివల్ల వారి శరీరాలు సువాసనలతో ఉంటాయి” అని అంటారు. అయితే హదీసు ద్వారా మరొక వైనం తెలియవస్తోంది.

అదే నిజం. అదేమంటే, వారి ఆత్మలు పచ్చని పక్షుల శరీరాలలో ప్రవేశపెట్టబడతాయి. అవి స్వర్గంలో తింటూ, తిరుగుతూ ఉంటాయి. స్వర్గంలోని అనుగ్రహాలతో లబ్ది పొందుతూ ఉంటాయి. (సూరయె బఖర, ఆయత్ నె.154) ఫత్‌హుల్ ఖదీర్, సహీహ్ ముస్లిం – హ.నెం.3500)

ఆయత్ 170 వివరణ : అంటే వారి తర్వాత ప్రపంచంలో బ్రతికి ఉండి లేక జిహాద్‌లో నిమగ్నులయివున్న వారి గురించి వీరు, వారు కూడా అమరగతి పొంది ఇక్కడ మనలాంటి మధుర జీవితం పొందితే బాగుండునని వారు కాంక్షిస్తుంటారు. ఉహద్‌లో అమరగతులయిన వారు అల్లాహ్ సమక్షంలో విన్నవించుకుంటారు, “ప్రపంచంలో ముస్లిం సోదరులు బ్రతికి ఉన్నారు. వారికి మా పరిస్థితులు, సంతోషభరిత జీవితం గురించి ఎవరయినా వారికి తెలియజేస్తే వారు యుద్ధం, జిహాద్ పట్ల విముఖులు కారు.” అల్లాహ్ సెలవిచ్చాడు, “మీ ఈ మాటను వారికి నేను అందజేస్తాను.” ఈ సందర్భంగా అల్లాహ్ ఈ ఆయత్‌ను అవతరింపజేశాడు.

ఇంతేకాక అనేక హదీసులలో షహాదత్ (అమరగతి) విశిష్ఠత విశదపరచబడింది. ఉదాహరణకు ఒక హదీసులో సెలవియ్యబడింది. “అల్లాహ్ వద్ద మంచి స్థానం గల మరణించే ప్రాణం, తిరిగి ప్రపంచానికి వెళ్ళడానికి ఇష్టపడదు. అయితే అమరగతి పొందినవాడు తిరిగి ప్రపంచంలోకి రావడానికి ఇష్టపడతాడు. తద్వారా మరోసారి దైవమార్గంలో

لَقَدْ سَمِعَ اللّٰهُ قَوْلَ الَّذِيْنَ قَالُوْٓا اِنَّ اللّٰهَ فَقِيْرٌ
وَّنَحْنُ اَغْنِيَآءُ ۘ سَنَكْتُبُ مَا قَالُوْا وَقَتْلَهُمُ
الْاَنْۢبِيَآءَ بِغَيْرِ حَقٍّ ۙ وَّنَقُوْلُ ذُوْقُوْا عَذَابَ
الْحَرِيْقِ ﴿181﴾
ذٰلِكَ بِمَا قَدَّمَتْ اَيْدِيْكُمْ وَاَنَّ اللّٰهَ لَيْسَ
بِظَلَّامٍ لِّلْعَبِيْدِ ۚ ﴿182﴾
اَلَّذِيْنَ قَالُوْٓا اِنَّ اللّٰهَ عَهِدَ اِلَيْنَآ اَلَّا نُؤْمِنَ
لِرَسُوْلٍ حَتّٰى يَاْتِيَنَا بِقُرْبَانٍ تَاْكُلُهُ النَّارُ ؕ
قُلْ قَدْ جَآءَكُمْ رُسُلٌ مِّنْ قَبْلِيْ بِالْبَيِّنٰتِ
وَبِالَّذِيْ قُلْتُمْ فَلِمَ قَتَلْتُمُوْهُمْ اِنْ كُنْتُمْ
صٰدِقِيْنَ ﴿183﴾

(181) "అల్లాహ్ పేదవాడు, మేము ధనికులం" అని అన్నవారి మాటను నిశ్చయంగా అల్లాహ్ విన్నాడు. వారు చెప్పిన దానిని మేము వ్రాసివుంచుతాము. వారు ప్రవక్తలను అన్యాయంగా చంపుతున్నారు. (దానిని కూడ మేము వ్రాస్తున్నాము). అంతిమ దినాన మేము అంటాము, "ఇక భగ భగ మండే నరకాగ్నిని చవిచూడండి." (182) ఇది మీరు చేతులారా సంపాదించుకున్నదే. నిశ్చయంగా అల్లాహ్ తన దాసులకు అన్యాయం చేయడు. (183) "ఏ ప్రవక్త అయినా మా దగ్గరకు ఖుర్బానీని తెచ్చి, దానిని అగ్ని భక్షించి వేయాలి. ఈ అద్భుతం జరగనంతవరకూ మేము ఏ ప్రవక్తనూ విశ్వసించరాదు అని నిస్సందేహంగా అల్లాహ్ మాతో వాగ్దానం తీసుకున్నాడు" అన్నవారు వీరే. మీరు వారికి చెప్పండి : నాకంటే ముందు మీ దగ్గరకు ఎందరో ప్రవక్తలు వచ్చారు. వీరు స్పష్టమయిన నిదర్శనాలను తెచ్చారు. మీరు ఇప్పుడు చెబుతున్న నిదర్శనం కూడా. మరి మీరే గనక సత్యవంతులు అయితే మీరు వారిని ఎందుకు హత్యచేశారు?

చంపబడాలని కోరుకుంటాడు. అమరగతి పొందటంలోని శ్రేష్ఠతను అతడు కళ్ళారా చూశాడు కనుక ఇలా కోరుకుంటాడు." (ముస్నద్ అహ్మద్, సహీహ్ ముస్లిం, కితాబుల్ ఆరా)

దైవప్రవక్త (స) తనతో అన్నారని హజ్రత్ జాబిర్ (రజి) తెలియజేస్తున్నారు, "నీకు తెలుసా? అల్లాహ్ నీ తండ్రిని బ్రతికించాడు. నీ కోరిక ఏదయినా ఉంటే చెప్పు, నేను దానిని నెరవేరుస్తాను" అని అతనితో అన్నాడు. నీ తండ్రి జవాబిచ్చాడు, "నా కోరిక అయితే ఇదే. నన్ను మరోసారి ప్రపంచానికి పంపించాలి. తద్వారా మరోసారి నీమార్గంలో చంపబడాలి." అల్లాహ్ ఇలా చెప్పాడు, "ఇదయితే కుదరదు. ఇక్కడకు వచ్చినవాడు ఎవరూ మరోసారి ప్రపంచానికి వాపసు పోకూడదు అన్నది నా నిర్ణయం." (ముస్నద్ అహ్మద్ – హ.నెం.11825, సహీహ్ ముస్లిం – హ.నెం.3488)

ఆయత్ 178 : ఇందులో దైవచట్టం గురించి చెప్పబడింది. (అమ్వాల్ అంటే గడువు ఇవ్వడం అని అర్థం). అంటే అల్లాహ్ తన వివేచన, తన ఇచ్ఛను అనుసరించి కాఫిర్లకు (తిరస్కారులకు) గడువు ప్రసాదిస్తాడు. తాత్కాలికంగా వారికి సమృద్ధినీ, సంపన్నతనూ, సిరిసంపదలూ, సంతానంతో అనుగ్రహిస్తాడు. తమపై దైవకృప ప్రసరింపబడుతోందని వారు భావిస్తారు. కాని దైవానుగ్రహాలతో కటాక్షించబడినవారు పుణ్యం, దైవవిధేయతా మార్గం అవలంబించక పోయినట్లయితే ఈ ప్రాపంచిక అనుగ్రహాలు దైవకృప కావు. దైవమిచ్చిన వ్యవధి మాత్రమే. దీనివలన వీరి తిరస్కారం,

(184) ఇక వారు మిమ్మల్ని ధిక్కరించినట్లయితే మీరు ఓర్పు వహించండి. మీకు పూర్వం స్పష్టమయిన ఆధారాలు సహీఫాలు వెలుగును ప్రసాదించే గ్రంథం తెచ్చిన ఎందరో ప్రవక్తలు ధిక్కరించబడ్డారు.

(185) ప్రతి ప్రాణీ మరణాన్ని చవిచూడవలసి ఉంది. అంతిమ దినంనాడు మీ కర్మలకు పూర్తి ప్రతిఫలం లభిస్తుంది. ఇక నరకం నుండి కాపాడబడి, స్వర్గంలో ప్రవేశింపచేయబడినవాడు సఫలుడు అయ్యాడు. ఈ ప్రాపంచిక జీవితం అయితే కేవలం మోసపు తడిక మాత్రమే. (186) ముస్లింలారా! మీకు, మీ సంపదకు, మీ ప్రాణాలకు పరీక్ష వచ్చి తీరుతుంది. ఇంకా మీకు పూర్వం గ్రంథం ఇవ్వబడిన వారిచేత, ముష్రికుల చేత ఎంతో బాధాకరమైన మాటలు వినవలసి వస్తుంది. మీరు గనక ఓర్పు వహిస్తే, అల్లాహ్‌కు భయపడుతూ ఉంటే, నిశ్చయంగా ఇది ఎంతో సాహసంతో కూడిన పని.

(187) ఇంకా అల్లాహ్ గ్రంథం ఇవ్వబడిన వారి నుంచి, ప్రజల ఎదుట గ్రంథాన్ని వివరంగా స్పష్టం చేయాలనీ, ఏమీ దాచిపెట్టరాదనీ వీరి చేత గట్టి వాగ్దానం తీసుకున్నారు. ఇక వారు గ్రంథాన్ని విస్మరించారు. కొద్దిపాటి విలువకు బదులుగా అమ్మివేశారు. వారు వసూలు చేస్తూ ఉన్న మూల్యం ఎంత చెడ్డది!

(188) తమ చేతలకు సంబరపడేవారు, వారు చేయని పనులకు కూడా ప్రశంసింపబడాలని కోరుకునేవారి విషయంలో వారు శిక్ష నుండి తప్పించుకుంటారని ఏమాత్రం అనుకోకు. వారికోసం అయితే బాధాకరమైన శిక్ష ఉంది.

فَاِنْ كَذَّبُوْكَ فَقَدْ كُذِّبَ رُسُلٌ مِّنْ قَبْلِكَ
جَآءُوْ بِالْبَيِّنٰتِ وَالزُّبُرِ وَالْكِتٰبِ الْمُنِيْرِ ﴿184﴾
كُلُّ نَفْسٍ ذَآئِقَةُ الْمَوْتِ ؕ وَاِنَّمَا تُوَفَّوْنَ
اُجُوْرَكُمْ يَوْمَ الْقِيٰمَةِ ؕ فَمَنْ زُحْزِحَ عَنِ
النَّارِ وَاُدْخِلَ الْجَنَّةَ فَقَدْ فَازَ ؕ وَمَا الْحَيٰوةُ
الدُّنْيَآ اِلَّا مَتَاعُ الْغُرُوْرِ ﴿185﴾
لَتُبْلَوُنَّ فِيْۤ اَمْوَالِكُمْ وَاَنْفُسِكُمْ ۟
وَلَتَسْمَعُنَّ مِنَ الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ مِنْ
قَبْلِكُمْ وَمِنَ الَّذِيْنَ اَشْرَكُوْۤا اَذًى كَثِيْرًا ؕ
وَاِنْ تَصْبِرُوْا وَتَتَّقُوْا فَاِنَّ ذٰلِكَ مِنْ عَزْمِ
الْاُمُوْرِ ﴿186﴾
وَاِذْ اَخَذَ اللّٰهُ مِيْثَاقَ الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ
لَتُبَيِّنُنَّهٗ لِلنَّاسِ وَلَا تَكْتُمُوْنَهٗ ؗ فَنَبَذُوْهُ
وَرَآءَ ظُهُوْرِهِمْ وَاشْتَرَوْا بِهٖ ثَمَنًا قَلِيْلًا ؕ
فَبِئْسَ مَا يَشْتَرُوْنَ ﴿187﴾
لَا تَحْسَبَنَّ الَّذِيْنَ يَفْرَحُوْنَ بِمَاۤ اَتَوْا وَّيُحِبُّوْنَ
اَنْ يُّحْمَدُوْا بِمَا لَمْ يَفْعَلُوْا فَلَا تَحْسَبَنَّهُمْ
بِمَفَازَةٍ مِّنَ الْعَذَابِ ۚ وَلَهُمْ عَذَابٌ
اَلِيْمٌ ﴿188﴾

పాపం పెరిగిపోతాయి. చివరకు వారు నరకంలోని శాశ్వత శిక్షకు పాత్రులుగా నిర్ణయించబడతారు. ఈ విషయాన్ని అల్లాహ్ మరెన్నో చోట్ల వివరించాడు. ఉదా : సూరతుల్ మోమినూన్, 55 – 56 పేజీలలో చూడగలరు. (తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ : 213వ పేజీ)

| | |
|---|---|
| (189) భూమీ ఆకాశాల యజమాని అల్లాహ్‌యే. అల్లాహ్ ప్రతి దానిపై శక్తి గలవాడు. | وَلِلّٰهِ مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ وَاللّٰهُ عَلٰى كُلِّ شَیْءٍ قَدِیْرٌ ﴿189﴾ ع |

19 ع 9 10

181 – 189 ఆయత్‌ల వివరణ

**ఆయత్‌ల మధ్య సంబంధం :**

మునుపటి ఆయత్‌లలో కపటుల (మునాఫికీన్) గురించి చెప్పబడింది. వారు ఇస్లాంలో ప్రవేశించి ఇస్లాంకు, ముస్లింలకు ఎంత నష్టం కలిగించారో తెలియజేయబడింది. ఇక ఈ ఆయత్‌లలో యూదుల దుర్గుణాలు, విశ్వాసరాహిత్యం గురించి చెప్పబడింది.

వారు అల్లాహ్‌ను లోభి అనీ, ఫకీరు అని అన్నారు. అల్లాహ్‌తో చేసిన వాగ్దానాన్ని భంగం చేశారు. ప్రవక్తలను హత్య చేశారు. అమానతు (అప్పగింత)లో ఖియానత్ (ద్రోహం) చేశారు. మీరు ఇలా చేయకండి అనీ, మీలో ఈ అలవాట్లు ఉండకూడదనీ ముస్లింలకు చెప్పబడుతోంది.

వివరణ : ఒక వచనాన్ని ప్రత్యక్షంగా పలికి ఒక మనిషి విశ్వాసి అయిపోతాడు. కాని అల్లాహ్ దృష్టిలో, అతడు అల్లాహ్ మార్గంలో తన ప్రాణాల్ని, తన సొమ్మును ఇచ్చి వేసినప్పుడే విశ్వాసికాగలడు. ధన ప్రాణాల త్యాగం చేయకుండా ఎవరి విశ్వాసమూ విశ్వసనీయం కాజాలదు. తాను తన ప్రాపంచిక భవిష్యత్తును భద్రం చేసుకుంటున్నానని అతడు భావిస్తున్న కారణంగానే మనిషి తన సొమ్మును మిగులుస్తాడు. కాని మనిషికి పరలోకంలో ఎదురయ్యే వాస్తవమైన భవిష్యత్తు పరలోక ప్రపంచంలో ఈ విధంగా మిగుల్చుకున్న సొమ్ము మనిషికి కేవలం పీడగా రుజువు అవుతుంది. ఏ సొమ్ము అయితే ప్రపంచంలో అలంకారం, గర్వాలకు అధారంగా కనబడుతున్నదో, ఆ సొమ్మే పరలోకంలో దైవాదేశంతో సర్ప రూపం దాలుస్తుంది. అతడ్ని శాశ్వతంగా కాటువేస్తుంటుంది.

ఖుర్బానీ (త్యాగం) గల ధర్మాన్ని అవలంబించని వారు తమను తాము నిజమయిన వారుగా రుజువు చేసుకోవాలని రకరకాల మాటలు చెబుతారు. ఉదాహరణకు ఈ సొమ్మును దైవం మన అవసరం నిమిత్తం పుట్టించాడు. మరి మనం మన అవసరాల కోసం ఖర్చుచేసి దానిని మన ప్రాపంచిక సుఖాల కోసం వినియోగించవచ్చు కదా అనుకుంటారు. ఒక్కోసారి వారి నిశ్చలత వారిని ఎంతవరకు తీసుకుపోతుందంటే వారు ఏకంగా సందేశదాతనే సందేహాస్పదుడుగా చేయడానికి రకరకాల సాకులు వెదుకుతారు. తద్వారా తమ జీవితం, తమ సొమ్ము త్యాగం చేసి అతడికి తోడ్పడటానికి ఆ వ్యక్తి నిజమయిన సందేశదాత కాడని రుజువుపర్చే ప్రయత్నం చేస్తారు. ఇటువంటి వారు చెప్పేమాటలు పైకి రుజువు రూపంలో ఉంటాయి. కాని, వాస్తవానికి విశ్వాసం కోరే దాని నుండి పరారు కావడం కోసమే ఉంటాయి. అందుకోసం వారు ఎటువంటి ఆధారం వారికి చూపినా వారు దానిని తిరస్కరించడానికి ఏవయినా సాకులు వెదుక్కుంటారు. తమ ఆఖరి పర్యవసానం మరణమేనన్న విషయం మర్చిపోయిన వారు వీరే. మరణ దశ ఎదుటికి రాగానే పరిస్థితి పూర్తిగా మారిపోతుంది. మరణం, అబద్ధపు ఆశ్రయాల్ని పనికి మాలినవిగా చేసివేస్తుంది. ఆ తర్వాత మనిషి తనను తాను వ్యక్తం చేస్తూ ఉన్న స్థానంలో కాక వాస్తవంగా అతడు ఉన్న స్థానంలోనే తనను తాను చూసుకుంటాడు. ప్రస్తుత ప్రపంచంలో ఒకరు అభివృద్ధి సాధించడం, లేక ప్రస్తుత ప్రపంచంలో ఒకరికి పేరు ప్రఖ్యాతులు రావడం రెండూ కూడ వాస్తవపరంగా ఒకేస్థాయి విషయాలు. ఇక్కడి అనుగ్రహాలు అతడు ధర్మంపై ఉన్నాడనడానికి రుజువూ కాదు. మరి ఇక్కడ ఎవరైనా కష్టాలకు లోను కావడం అతడు అధర్మంపై ఉన్నాడనడానికి రుజువు కాదు. ఈ రెండూ పరీక్షా పత్రాలే కాని పర్యవసానానికి చిహ్నాలు కావు. (తజ్‌కీరుల్ ఖుర్ఆన్, మౌలానా వహీదుద్దీన్ ఖాన్)

(190) నిశ్చయంగా భూమీ ఆకాశాల పుట్టుకలో, రాత్రీ పగళ్ళు ఒక దాని తరువాత మరొకటి రావడంలో బుద్ధిగలవారికి ఎన్నో నిదర్శనాలున్నాయి. (191) వారు లేస్తూ, కూర్చుంటూ, పడుకుంటూ అన్ని స్థితులలోనూ అల్లాహ్‌ను స్మరిస్తారు. భూమీ ఆకాశాల పుట్టుక గురించి చింతన చేస్తారు. (ఎలుగెత్తి చెబుతారు) "ఓ మా ప్రభూ! ఇదంతా నీవు వ్యర్థంగా పుట్టించలేదు. నీవు పవిత్రుడవు. మరి మమ్మల్ని నరక బాధ నుండి కాపాడు. (192) ఓ మా ప్రభూ! నీవు నరకంలో వేసినవాడు గొప్ప అవమానంలో పడవేయబడ్డాడు. (అక్కడ) దుర్మార్గులకు సహాయకారి ఎవరూ ఉండరు. (193) ఓ మా ప్రభూ! మేమొక పిలుపునిచ్చే వాని పిలుపు విన్నాము. మీ ప్రభువును విశ్వసించండి అని అతడు విశ్వాసం వైపునకు ఆహ్వానిస్తున్నాడు. కనుక మేము విశ్వసించాము. మా ప్రభూ! మా పాపాలను క్షమించు. మా తప్పులను మా నుండి దూరం చెయ్యి. మాకు సదాచారులతో పాటు మరణాన్ని ఇవ్వు. (194) ఓ ప్రభూ! నీవు నీ ప్రవక్తల ద్వారా మాకు చేసిన వాగ్దానాన్ని మాకు ప్రసాదించు. పరలోక దినం నాడు మమ్మల్ని పరాభవించకు. నిశ్చయంగా నీవు వాగ్దానభంగం చెయ్యవు. (195) కనుక వారి ప్రభువు వారి మొరలను అంగీకరిస్తూ అన్నాడు, "మేము ఆచరించే వారి కర్మలను, పురుషుడయినా, స్త్రీ అయినా, వృధా చేయము. మీరంతా ఒకే కోవకు చెందినవారు. కనుక హిజ్రత్ చేసినవారు, తమ ఇళ్ళ నుండి వెళ్ళగొట్టబడినవారు, నా మార్గంలో కష్టాలు అనుభవించినవారు, జిహాద్ చేసినవారు అమరగతులయిన వారి చెడుగులను వారి నుండి దూరం చేస్తాను. వారిని క్రింద కాలువలు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవేశింపచేస్తాను." అల్లాహ్ వద్ద వారికి ప్రతిఫలం ఇదే. అల్లాహ్ దగ్గర మంచి ప్రతిఫలం ఉంది.

إِنَّ فِي خَلْقِ السَّمٰوٰتِ وَالْأَرْضِ وَاخْتِلَافِ
الَّيْلِ وَالنَّهَارِ لَاٰيٰتٍ لِّأُولِي الْأَلْبَابِ ۚ ﴿190﴾
الَّذِينَ يَذْكُرُونَ اللّٰهَ قِيٰمًا وَّقُعُودًا وَّعَلٰى
جُنُوبِهِمْ وَيَتَفَكَّرُونَ فِي خَلْقِ السَّمٰوٰتِ
وَالْأَرْضِ ۚ رَبَّنَا مَا خَلَقْتَ هٰذَا بَاطِلًا ۚ
سُبْحٰنَكَ فَقِنَا عَذَابَ النَّارِ ﴿191﴾
رَبَّنَآ إِنَّكَ مَنْ تُدْخِلِ النَّارَ فَقَدْ أَخْزَيْتَهٗ ؕ
وَمَا لِلظّٰلِمِينَ مِنْ أَنْصَارٍ ﴿192﴾
رَبَّنَآ إِنَّنَا سَمِعْنَا مُنَادِيًا يُّنَادِي لِلْإِيمَانِ أَنْ
اٰمِنُوا بِرَبِّكُمْ فَاٰمَنَّا ۖ رَبَّنَا فَاغْفِرْ لَنَا
ذُنُوبَنَا وَكَفِّرْ عَنَّا سَيِّاٰتِنَا وَتَوَفَّنَا مَعَ
الْأَبْرَارِ ۚ ﴿193﴾
رَبَّنَا وَاٰتِنَا مَا وَعَدْتَّنَا عَلٰى رُسُلِكَ وَلَا تُخْزِنَا
يَوْمَ الْقِيٰمَةِ ؕ إِنَّكَ لَا تُخْلِفُ الْمِيعَادَ ﴿194﴾
فَاسْتَجَابَ لَهُمْ رَبُّهُمْ أَنِّي لَآ أُضِيعُ عَمَلَ
عَامِلٍ مِّنْكُمْ مِّنْ ذَكَرٍ أَوْ أُنْثٰى ۚ بَعْضُكُمْ
مِّنْ بَعْضٍ ۚ فَالَّذِينَ هَاجَرُوا وَأُخْرِجُوا مِنْ
دِيَارِهِمْ وَأُوذُوا فِي سَبِيلِي وَقٰتَلُوا وَقُتِلُوا
لَأُكَفِّرَنَّ عَنْهُمْ سَيِّاٰتِهِمْ وَلَأُدْخِلَنَّهُمْ
جَنّٰتٍ تَجْرِي مِنْ تَحْتِهَا الْأَنْهٰرُ ۚ ثَوَابًا مِّنْ
عِنْدِ اللّٰهِ ؕ وَاللّٰهُ عِنْدَهٗ حُسْنُ الثَّوَابِ ﴿195﴾

لَا يَغُرَّنَّكَ تَقَلُّبُ الَّذِيْنَ كَفَرُوْا فِي
الْبِلَادِ ؕ﴿196﴾
مَتَاعٌ قَلِيْلٌ ۫ ثُمَّ مَاْوٰىهُمْ جَهَنَّمُ ؕ وَبِئْسَ
الْمِهَادُ ﴿197﴾
لٰكِنِ الَّذِيْنَ اتَّقَوْا رَبَّهُمْ لَهُمْ جَنّٰتٌ تَجْرِيْ
مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَا نُزُلًا مِّنْ عِنْدِ
اللّٰهِ ؕ وَمَا عِنْدَ اللّٰهِ خَيْرٌ لِّلْاَبْرَارِ ﴿198﴾
وَاِنَّ مِنْ اَهْلِ الْكِتٰبِ لَمَنْ يُّؤْمِنُ بِاللّٰهِ وَمَآ
اُنْزِلَ اِلَيْكُمْ وَمَآ اُنْزِلَ اِلَيْهِمْ خٰشِعِيْنَ لِلّٰهِ ۙ
لَا يَشْتَرُوْنَ بِاٰيٰتِ اللّٰهِ ثَمَنًا قَلِيْلًا ؕ اُولٰٓئِكَ
لَهُمْ اَجْرُهُمْ عِنْدَ رَبِّهِمْ ؕ اِنَّ اللّٰهَ سَرِيْعُ
الْحِسَابِ ﴿199﴾
يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا اصْبِرُوْا وَصَابِرُوْا
وَرَابِطُوْا ۫ وَاتَّقُوا اللّٰهَ لَعَلَّكُمْ تُفْلِحُوْنَ ﴿200﴾ ع 20 11 11

(196) (ఓ ప్రవక్తా!) తిరస్కారులు నగరంలో సంచరించడం నిన్ను మోసంలో పడవెయ్యకూడదు. (197) ఇది కొన్నాళ్ళ జీవితపు సంబరం. తర్వాత వారి నివాసం నరకం, అది బహుచెడ్డ నివాసం. (198) కాని తమ ప్రభువుకు భయపడేవారి కోసం కాలువలు ప్రవహించే తోటలు ఉన్నాయి. వాటిల్లో వారు శాశ్వతంగా ఉంటారు. ఇది అల్లాహ్ దగ్గర వారికి ఆతిథ్యం అవుతుంది. అల్లాహ్ దగ్గర ఉన్నదంతా సదాచారులకు ఎంతో ఉత్తమం.

(199) గ్రంథం కలవారిలో కొందరు ఇటువంటి వారు కూడా ఉన్నారు. వారు అల్లాహ్‌ను విశ్వసిస్తారు. మీపై అవతరింపజేయబడిన దానినీ, వారిపై అవతరింపచేయబడిన దానిని కూడా విశ్వసిస్తారు. వారు దైవ సమక్షంలో వినయంగా మెలుగుతారు. స్వల్ప మూల్యానికి బదులుగా అల్లాహ్ ఆయత్‌లను అమ్ముకోరు. ఇటువంటి వారి ప్రతిఫలం వారి ప్రభువు దగ్గర ఉంది. నిశ్చయంగా అల్లాహ్ లెక్క తీర్చడంలో ఆలస్యం చెయ్యడు. (200) విశ్వాసులారా! సహనం వహించండి. స్థయిర్యం చూపండి. అన్ని వేళలలో జిహాద్‌కు సిద్ధంగా ఉండండి. అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి. తద్వారా మీరు సాఫల్యం పొందగలగాలి.

190 – 200 వివరణ :

ఆయత్‌ల మధ్య సంబంధం :

తౌహీద్ (ఏకేశ్వరోపాసన) గురించిన ప్రస్తావనతో ఈ సూరా ఆరంభమయింది. మధ్యలో కూడా దేవుని ఏకత్వానికి నిదర్శనాలు ఇవ్వబడ్డాయి. అల్లాహ్ ఒక్కడు. ఆయననే ఆరాధించాలి. ఆయనే మన ప్రభువు. ఆయనే సృష్టికర్త. ఆయనే యజమాని. మరణించిన తర్వాత మనం ఆయన వద్దకే వెళ్లవలసి ఉంది. ఆయన మన లెక్క తీసుకుంటాడు. కృతజ్ఞులు, ఆరాధనాపరులు అయిన వారి కోసం స్వర్గం ఉంది. అవిధేయులు, తిరస్కారులు అయిన వారికోసం నరకం ఉంది. ఈసా (అలై)ను తమ ఆరాధ్యుడు, కోర్కెలను తీర్చేవాడుగా చెప్పేవారు తప్పిదం చేస్తున్నారు.

ఆయత్ 190 : ఇక్కడి నుండి సూరా చివరి వరకు ఆయత్‌లు చివరి మాటలుగా చెప్పబడ్డాయి.

హదీసులో వచ్చింది – దైవప్రవక్త (స) అర్ధరాత్రి గడిచిన తర్వాత మేల్కొనేవారు. ఆకాశం వైపు చూసి ఈ

ఆయత్‌లు పఠించేవారు. అంటే ధ్యానం, చింతనల కోసం రాత్రి చివరిభాగం ఉత్తమ సమయం. ఈ సమయంలో మనిషికి ఏకాగ్రత లభిస్తుంది గనుక.

భూమీ ఆకాశాల నిర్మాణం, రాత్రింబగళ్ళ ఈ వ్యవస్థ సాక్ష్యమిస్తోంది. ఈ సృష్టి దైవ రహితంగా ఉనికిలో లేదు. దానిని నడిపేవారూ బహుదైవాలు (అనేక దేవుళ్ళూ) కారు. ఇది ఏకైక దేవుని సృష్టి. ఒక గొప్ప వివేకి నిర్మించిన పథకం. ఒక న్యాయశీలుని న్యాయవంతమయిన వ్యవస్థ. కరుణించేవాడూ, కనికరించేవాడూ అయిన వాని కారుణ్యభరిత దృశ్యం. కనుక మనిషి మరియు ఈ లోకపు ఉనికి లక్ష్యరహితం ఎంతమాత్రమూ కాదు. అల్లాహ్ పవిత్రుడు. లక్ష్యరహితమయిన, వ్యర్థమయిన పని ఏదీ ఆయన వల్ల జరుగదు.

ఆయత్ 191 : అల్లాహ్‌ను స్మరించడానికి ఒక ప్రత్యేక సమయం పాటించాలన్న షరతు లేదు. అన్ని వేళలలో, అన్ని పరిస్థితులలో ఆ పని చేయాలి. ఆ మనిషి నిలబడి ఉన్నా, కూర్చొనివున్నా, ఏదయినా పనిలో నిమగ్నమయి ఉన్నా, విశ్రాంతి తీసుకుంటున్నా సరే. శ్వాసించడం మానవ జీవితానికి అవసరం అయినట్లే, అల్లాహ్ స్మరణ, ఆధ్యాత్మిక జీవితానికి అవసరం. తెలివిగలవారి లక్షణం. ఏ సమయంలోనూ అల్లాహ్‌ను స్మరించడం పట్ల ఏమరుపాటు వహించరు. తెలివిగల వారి మరో లక్షణం, వారి హృదయం స్మరణ, చింతనల నుండి ఖాళీగా ఉండదు. ఇస్లాంలో ఈ రెండు విషయాలు వాంఛనీయాలే. అంటే దైవనామ స్మరణతో పాటు పరలోక చింతన కూడ చేయాలి.

ఆయత్ నెం. 198 : సందర్భోచితంగా ఈ ఆయత్‌లో బలహీనులు, జులుంకు గురయిన ముస్లింలను ప్రోత్సహించడం జరిగింది. వారు గనక భయభక్తుల వైఖరిపై నిలకడగా ఉంటే పరలోకంలో ఎంతో ఘనంగా వారికి విందు ఏర్పాట్లు ఉంటాయి.

అల్లాహ్ తన విశ్వాసపాత్రులయిన దాసుల కోసం ఉత్తమమయిన వస్తువులు సిద్ధంగా ఉంచాడు.

ఆయత్ నెం. 200 : ఇది మిగతా వచనం. ఇందులో పరిస్థితుల మినహాయింపుతో ఇస్లాం వ్యతిరేక శక్తులతో తలపడటానికి అవసరమయిన సూచనలు ఇవ్వబడ్డాయి. అంటే ఇస్లాం వ్యతిరేక శత్రువులను ఎదిరించడానికి అన్నివిధాల తయారుగా ఉండండి. రాబితూ అనే పదంలో జిహాద్‌కోసం భౌతికపరమయిన ఏర్పాట్లు చేయడం, బలాన్ని అందించడం, రక్షణ కోసం చర్యలు తీసుకోవడం, కావలి కాయడం, పోరాడటానికి చావడానికి సంసిద్ధులు కావడం ఇవన్నీ చేరి ఉన్నాయి. హదీసులో రుబాత్, జిహాద్ కోసం తయారుగా ఉండటాన్ని కావలి కాయడాన్ని ఉత్తమ సేవగా అభివర్ణించబడింది (సహీహ్ బుఖారీ – హ.నెం. 2678).

అల్లాహ్ మార్గంలో ఒక్క రోజు కావలి కాయడం (రుబాత్) ప్రపంచం మరియు దానిలో ఉన్నదానికంటే ఉత్తమం. (ఇబ్నె కసీర్, బుఖారీ సంపుటి 1, 445వ పేజీ ఆధారంగా)

సూరయె బఖరా ఆరంభంలో చెప్పబడింది, "ఇది దైవభీతిపరులకు హితబోధ." ఇక్కడ ఆలి ఇమ్రాన్ సూరా అంతంలో, "మీరు సాఫల్యం పొందగలిగేందుకు అల్లాహ్ పట్ల భయభక్తుల వైఖరి అవలంబించండి" అని చెప్పబడింది. ఈ రెండు సూరాలలో వివరించబడిన ఆదేశాలు, సూత్రాలు, ఇవ్వబడిన సూచనల పర్యవేక్షణను అల్లాహ్‌కు భయపడేవారు, హృదయాలలో దైవభీతి కలవారు చేస్తారు అని స్పష్టం అవుతోంది. (దావతుల్ ఖుర్ఆన్ 1వ సంపుటి, 247 – 249వ పేజీలు)